epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుక.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
S TV SAMAYAM

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 9948313985/ 8978980131

సంపుటి: 19 | సంచిక: 89 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 18 జనవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

## బీహార్ తర్వాత ఇప్పుడు బెంగాల్ వంతు



- బెంగాల్ అభివృద్ధికి మమత ప్రధాన అడ్డంకి
- తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది
- చొరబాటుదారులకు తృణమూల్ అండ
- అవినీతి కారణంగా ప్రజలకు చేరని పథకాలు
- మాల్డా సభలో ప్రధాని మోడీ

4



## పట్టాలకెక్కిన తొలి వందేభారత్ స్లీపర్

మాల్డాలో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని

## భారీగా ఐపీఎస్‌ల బదిలీ



విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి 2



## పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు

పాలమూరు అన్యాయం చేసిన కేసీఆర్

బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం

పదేళ్లు ప్రాజెక్టులు కట్టకుండా నిర్లక్ష్యం

- రూ.1,284 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పిన సీఎం రేవంత్

**మహబూబ్‌నగర్, జనవరి 17:** దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా.. వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ దాగి ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. వారి చెమట అందులో ఉంటుందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం ఈ జిల్లాలోని గట్టు మండలం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పదేళ్లపాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది. కేసీఆర్ పదేళ్లపాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్ట కూడా తీసుకురాలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ, ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఉద్దండాపూర్ జలాశయం భూ నిర్వాసితులకు నిధులు చెల్లించలేదు. సంగంబండ వద్ద బండ పగుల గొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో ఒక్క

మిగతా 2 లో



## నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సీఎం పర్యటన

- సీపీఐ సభలో పాల్గొననున్న రేవంత్
- జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- మేడారంలో ఆలయం ప్రారంభించనున్న సీఎం
- అక్కడే కేబినెట్ భేటీకి ఏర్పాట్లు పూర్తి



## గణతంత్ర దినోత్సవ వేళ రాష్ట్రాలకు హైఅలర్ట్

- ఉగ్రదాడుల నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం 2


## ఇరాన్‌లో అస్థిర పరిస్థితులు

- భారత్ హెచ్చరికతో స్వదేశానికి పౌరులు 4
- రెండు విమానాల్లో పలువురి రాక





ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో శుక్రవారం రాత్రి రెండు కమర్షియల్ విమానాలు భారతీయులతో ఢిల్లీ చేరుకున్నాయి. అయితే.. అవి రెండూ రెగ్యులర్ విమానాలే. 4



2

## జేఈఈ పరీక్షల అడ్మిట్ కార్డుల విడుదల

## అతివలకే అవకాశం

- 50శాతం పదవులు మహిళలకే..
- మేయర్లు, చైర్‌పర్సన్ల రిజర్వేషన్లు ఖరారు
- రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం







## అర్వపల్లి వద్ద ఘోరం

- కారు పల్టీలు కొట్టడంతో ఇద్దరు టీచర్ల మృతి
- మరో ముగ్గురు టీచర్లకు తీవ్ర గాయాలు 2

## తుగ్లక్ పాలన ఏంటో చూస్తున్నాం

- సికింద్రాబాద్ అస్తిత్వం దెబ్బతీసేలా చర్యలు 3
- సికింద్రాబాద్‌పై పోరాటం ఆపేది లేదు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్



హైదరాబాద్, సికింద్రాబాద్‌కు ఎంతో చరిత్ర ఉందని.. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని తొలగించే విధంగా చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. గతంలో తుగ్లక్ గురించి పుస్తకాల్లో చదువుకున్నాం.. ప్రత్యక్షంగా తుగ్లక్ అంటే ఎలా ఉంటాడో కనిపిస్తుందని విమర్శించారు.



## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

- గ్రీన్ అమ్మోనియా ప్లాంట్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన

**కాకినాడ :** గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాకినాడలో రూ.18వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 'గ్రీన్ అమ్మోనియా.. భవిష్యత్తులో పెను మార్పునకు నాంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నారు. 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది. ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్

మిగతా 5 లో

## ఇక సంగారెడ్డి నుంచి పోటీ చేయి!

రాహుల్ గాంధీని సంగారెడ్డికి పిలిచి అవమానించాలనేమో అని ఫీల్ అయ్యా



3

కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు




# అతివలకే అవకాశం

## 50శాతం పదవులు మహిళలకే..

## మేయర్లు, చైర్‌పర్సన్ల రిజర్వేషన్లు ఖరారు

## రాష్ట్రంలో మున్సిపల్‌ఎన్నికలకు సర్వం సిద్ధం

**హైదరాబాద్, జనవరి 17:** తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. శనివారం సాయంత్రానికి మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కానుంది. రాత్రికి లేదాఆదివారం ఉదయానికి రాష్ట్ర ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల జాబితా అందజేసే అవకాశం ఉంది. ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ఎస్ఈసీ సిద్ధంగా ఉంది. ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. 10 కార్పొరేషన్లలో ఎస్సీ-1, ఎస్టీ-1, బీసీ-3(ఒకటి మహిళ)లకు కేటాయించారు. జనరల్ కేటగిరీలో ఐదు స్థానాలకు గానూ ఏకంగా నాలుగు స్థానాలను మహిళలకు కేటాయించారు. 121 మున్సిపాలిటీల్లో ఎస్సీ-17, ఎస్టీ-5, బీసీ-38, జనరల్-61 కేటాయించడం జరిగింది.కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు... ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ - ఎస్టీ (జనరల్),రామగుండం కార్పొరేషన్- ఎస్సీ (జనరల్),మహబూబ్‌నగర్ కార్పొరేషన్- బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్- బీసీ (జనరల్), కరీంనగర్ కార్పొరేషన్ - బీసీ (జనరల్), ఖమ్మం కార్పొరేషన్- మహిళ (జనరల్), నిజామాబాద్ కార్పొరేషన్- మహిళ (జనరల్), వరంగల్ కార్పొరేషన్- జనరల్, జీహెచ్ఎంసీ - మహిళ (జనరల్) నల్లగొండ కార్పొరేషన్- మహిళ (జనరల్) కు కేటాయించారు.

# భారీగా ఐపీఎస్‌లు బదిలీ

## విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి

**హైదరాబాద్, జనవరి 17:** తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. మున్సిపల్ షెడ్యూల్ విడుదలకు ముందే అధికారుల బదిలీ జరగడం విశేషం. ఈ క్రమంలో 20మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి నియమితులయ్యారు. లాజిస్టిక్స్ ఎఢగా గజారావు భూపాల్, ఇంటెలిజెన్స్ డిఐజిగా ఆర్.భాస్కరన్, ఫ్యూచర్ సిటీ అడిషనల్ సీపీగా చందన దీప్తి, సైబరాబాద్ డిసిపిగా టి.అన్నపూర్ణ, ట్రాఫిక్-3 డిసిపిగా రాహుల్ హెగ్డే బదిలీ అయ్యారు. అలాగే అఎఆ ఎస్పీగా ఆర్.వెంకటేశ్వర్లు, హైదరాబాద్ క్రైమ్ డిసిపిగా ఎస్.చైతన్యకుమార్, ట్రాఫిక్-1 డిసిపిగా అవినాష్ కుమార్, ట్రాఫిక్-2 డిసిపిగా కాజల్, సైబరాబాద్ కమిషనరేట్ డిసిపిగా శేషాద్రిని రెడ్డి, మల్కాజ్‌గిరి కమిషనరేట్ డిసిపిగా రాహుల్ రెడ్డి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డిసిపిగా శివం ఉ పాధ్యాయ, మల్కాజ్‌గిరి ట్రాఫిక్-2 డిసిపిగా వి.శ్రీనివాసులు బదిలీ అయ్యారు.

# గణతంత్ర దినోత్సవ వేళ రాష్ట్రాలకు హైఅలర్ట్

## ఉగ్రదాడుల నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం



**న్యూఢిల్లీ, జనవరి 17:** గణతంత్ర దినోత్సవం-2026 సందర్భంగా అన్ని రాష్ట్రాలకు భద్రతా సంస్థలు హై అలర్ట్ ప్రకటించాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీని లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరిగే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేసే ఉగ్ర గ్రూపులు ఢిల్లీ, హరియాణా, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ముంబై, హైదరాబాద్ సహా పలు ప్రధాన నగరాల్లో దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ బ్యూరో(ఎః) హెచ్చరించింది. ఆయా నగరాల్లోని రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఉగ్రమూకలు గగనతలం నుంచి డ్రోన్ల ద్వారా దాడులు జరిపే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని ముఖ్య ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహిస్తూ నిఘా పెంచారు అధికారులు. ఇప్పటికే సుమారు 50,000 మందికి పైగా పోలీసులు, 65 కంపెనీల పారామిలిటరీ దళాలు ఢిల్లీలో మోహరించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల భద్రతా బలగాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో పేర్కొంది.

# జేఈఈ మెయిన్ అడ్మిట్ కార్డుల విడుదల



**న్యూఢిల్లీ, జనవరి 17 :** జేఈఈ మెయిన్ సెషన్-1 పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శనివారం విడుదల చేసింది. జనవరి 21, 22, 23, 24 తేదీల్లో జరగనున్న పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డుల్ని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. దేశవ్యాప్తంగా జనవరి 21, 22, 23, 24, 28 తేదీల్లో జేఈఈ మెయిన్ పేపర్-1 పరీక్ష, 29న పేపర్ -2 పరీక్ష జరగనున్నాయి. ప్రస్తుతానికి తొలి నాలుగు రోజుల అడ్మిట్ కార్డులను విడుదల చేయగా.. 28, 29 తేదీల్లో జరిగే పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డులను తర్వాత విడుదల చేయనున్నారు. మొత్తం రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. తొలి షిఫ్టు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు; రెండో షిఫ్టు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు.

# పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు

మొదటి పేజీ తరువాయి

రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. గతంలో పాలమూరు జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. భాజపా ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే.. పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? పదేళ్లలో రూ.1.80లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారు.. అది మూడేళ్లకే కుప్పకూలింది. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత నాది. ఇవాళ రాష్ట్రంలో 3.50 కోట్ల మంది పేదలకు రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తున్నాం. గతంలో పదేళ్ల పాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈ సారి ప్రజలు తరిమి కొడతారని సీఎం అన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని, తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లిలో



ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే ఇప్పటికీ జీవనాధారం అయ్యాయన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉ ఒడేదదని, భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పేదలకు పంచేందుకు ప్రభుత్వం వద్ద భూమి లేదని, ఇప్పుడు చేయగలిగింది మంచి విద్య అందించటమేనన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని సూచించారు. 25 ఏళ్లు కష్టపడి చదివితే.. 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సీఎం పర్యటన

- సీపీఐ శతవార్షికోత్సవ సభలో పాల్గొననున్న రేవంత్
- జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- మేడారంలో ఆలయం ప్రారంభించనున్న సీఎం
- అక్కడే కేబినేట్ భేటీకి ఏర్పాట్లు పూర్తి

**వరంగల్, జనవరి 17:** ఖమ్మం వరంగల్ జిల్లాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేడు పర్యటించనున్నారు. ఖమ్మంలో సీపీఐ వందో వార్షికోత్సవంలో పాల్గొననున్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతారు. మద్దులపల్లిలో జెఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపనతో పాటు, నర్సింగ్ కాలేజీని ప్రారంభిస్తారు. వ్యవసాయ మార్కెట్ ప్రారంభంతో పాటు మున్నేరు లింక్ కెనాల్ ప్రారంభిస్తారు. కూసుమంచిలో వందపడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తారు. ఇకపోతే వరంగల్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. మేడారంలో అమ్మవారి గద్దెలను ప్రారంభిస్తారు. అనంతరం మేడారంలో కేబినేట్ భేటీ ఉంటుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రులంతా అక్కడికి చేరుకుంటారు. మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇప్పటికే పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేబినేట్‌లో పలు కీలక అంశాలు చర్చించనున్నారు. అలాగే మున్సిపల్ ఎన్నికలపైనా చర్చిస్తారని సమాచారం. ఇకపోతే మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్



యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సీతక్క వివరించారు.

# అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరు టీచర్ల మృతి

## ముగ్గురు టీచర్లకు తీవ్ర గాయాలు

**సూర్యాపేట, జనవరి 17:** అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు టీచర్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడ్డారు. మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులున్న కారు.. స్కూల్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సంక్రాంతి సెలవుల అనంతరం.. శనివారం స్కూళ్లు తెరుచుకోవడంతో రోజువారీ విధుల్లో భాగంగా నల్గొండ నుంచి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలోని ప్రభుత్వ పాఠశాలకు కారులో బయలుదేరారు. అయితే.. అర్వపల్లి వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి పల్టీలు కొట్టి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు ఉపాధ్యాయుల్లో కస్తూర్బా గాంధీ ఏఎస్‌వో కల్పన అక్కడికక్కడే మృతి చెందారు. హెడ్‌మాస్టర్ గీత పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే ఆమె ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన మిగిలిన ముగ్గురు ఉ పాధ్యాయులు ప్రస్తుతం.. సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే.. డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంక్రాంతి సెలవుల అనంతరం శనివారం నుంచి పాఠశాలలు ప్రారంభం కావడంతో తుంగతుర్తిలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ఓ కారులో తుంగతుర్తికి వెళ్తున్నారు. ఈ క్రమంలో అరవపల్లి వద్ద కారు అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తుంగతుర్తి కస్తూర్బా విద్యాలయంలో ఎస్వోగా పనిచేస్తున్న కల్పన (40) అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న గీతకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో తుదిశ్వాస విడిచారు. డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరు ఉపాధ్యాయులకు గాయాలు కావడంతో 108లో సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు.



# జనవరి 28 నుండి మహా జాతర

**ములుగు, జనవరి 17:** రెండేళ్లకోమారు జరిగే మేడారం జాతర ఈ యేడు జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు జరుగుతుంది. జాతర మొదటి రోజైన 28న కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకు వస్తారు. అదే రోజు కొండాయి నుండి గోవిందరాజులును, పూనుగుండ్ల నుండి పడిగిద్దరాజులను గద్దెలపై ప్రతిష్ఠింప చేస్తారు. రెండవ రోజున 29నసమ్మక్కను చిలుకల గుట్ట నుండి పూజార్లు తీసుకోని వచ్చి గ్దదెపై ప్రతిష్టింప చేస్తారు. మూడో రోజున శుక్రవారం పూర్తి మొక్కుల చెల్లింపు, నాలుగవ రోజు సాయంత్రం దేవ దేవతలను తిరిగి వన ప్రవేశం చేస్తారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆదివాసులే పూజార్లు కావడం ఈ జాతర పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం నిర్వహించడం ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చుమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లము) నైవేద్యంగా సమర్పించు కుంటారు. తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో జరిగే అతిపెద్ద, విశిష్ట ఆదివాసిల జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండు సంవత్సరాలకొకసారి జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల నుంచి



సుమారు కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఇది ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరొందిందింది. ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క - సారలమ్మ జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. గిరిజనుల ఆచారం మేరకు ఈ సంప్రదాయ జాతరకు ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. గద్దెలను కొత్తగా నిర్మించింది. ఈ పనులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం ప్రారంభిస్తారు.

# తుగ్లక్ పాలన ఏంటో చూస్తున్నాం

- సికింద్రాబాద్ అస్తిత్వం దెబ్బతీసేలా చర్యలు
- సికింద్రాబాద్‌పై పోరాటం ఆపేది లేదు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 17 :** హైదరాబాద్, సికింద్రాబాద్ కు ఎంతో చరిత్ర ఉందని.. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని తొలగించే విధంగా చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తుగ్లక్ గురించి పుస్తకాల్లో చదువుకున్నాం.. ప్రత్యక్షంగా తుగ్లక్ అంటే ఎలా ఉంటాడో కనిపిస్తుందని విమర్శించారు. మొదటి పని టీఎస్‌ను టీజీగా చేశారు.. దీనివల్ల ఏ పేదవాడికి న్యాయం జరిగిందో తెలియదు.. తెలంగాణ తల్లిని తీసేసి కాంగ్రెస్ తల్లిని తీసుకొచ్చి పెట్టారన్నారు. ప్రజల దగ్గరికి పాలన పోవాలని అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాలని వికేంద్రీకరణను ఒక విశాల దృక్పథంతోనే కేసీఆర్ ప్రారంభించారని.. కొత్త గ్రామాలు మండలాలు రెవెన్యూ డివిజన్లు జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు. 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చారని.. హైదరాబాదులోనూ వార్డులను జోన్లను పెంచడం జరిగిందన్నారు. వాటికి అభివృద్ధి నిధులను కూడా అధికంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ సికింద్రాబాద్ అనేది తెలంగాణ ప్రజల గొప్ప అస్తిత్వం చిహ్నాలు.. కానీ రేవంత్ రెడ్డి తీసుకున్న తుగ్లకు నిర్ణయం వలన సికింద్రాబాద్‌కి చారిత్రక గుర్తింపు పూర్తిగా పోయేటట్లు ఉన్నదని అభిప్రాయపడ్డారు. సికింద్రాబాద్లోని అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజలంతా సంఘటితమై.. మా పార్టీని ఆహ్వానించడం జరిగిందని.. అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు మొత్తం మా పార్టీకి చెందిన వార అన్నారు. సికింద్రాబాద్లో పుట్టిన బిడ్డలుగా సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్నారు.. అధికారం ఇచ్చింది పట్టణాల అస్తిత్వాలను ప్రజల అస్తిత్వాలను గుర్తు లేకుండా చేరుపడం కోసం కాదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.. 'అధికారం ఇచ్చింది గ్యారెంటీలను అమలు చేయడానికి అధికారం ఇచ్చింది ప్రజలు వారికి మంచి చేయాలని.. కానీ ఇలాంటి ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేయడం లేదు.. హైదరాబాద్ నగరంలో రెండు సంవత్సరాలుగా ఒక్క ఇటుక కూడా పెట్టలేదు.. ఒక్క రోడ్డు కూడా వేయలేదు ఒక ఇల్లు కూడా కట్టలేదు.. కానీ నగరం మొత్తం తన విధ్వంసం ప్రణాళికలతోని ముందుకు పోతున్నారు.. ఈరోజు శాంతి ర్యాలీ పేరుతో సికింద్రాబాద్ ప్రజలు ప్రజాప్రతినిధులు ఒక కార్యక్రమాన్ని శాంతియుతంగా చేపట్టారు.. ప్రజల కోరిక మేరకు ప్రజాప్రతినిధులని కోరిక మేరకు తెలంగాణ భవన్ నుంచి బయలుదేరి వెళ్తామని సిద్ధంగా ఉన్నాం.. కానీ నిన్న రాత్రి వరకు అనుమతి ఉందని చెప్పి, ఇప్పుడు అనుమతి లేదని చెప్పి వేలాది మందిని కార్పొరేటర్లను, మాజీ కార్పొరేటర్ లను పార్టీ సీనియర్ నాయకులను సాధారణ ప్రజలను ఎక్కడికి అక్కడ అరెస్టు చేశారు.. ఇంత అరాచకంగా అక్రమంగా పనిచేస్తున్న ప్రభుత్వం అధికారం శాస్వతంగా కాదని గుర్తుపెట్టుకోవాలి.. ఇప్పుడున్న పదవిలో ఎల్లకాలం కొనసాగరని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాసయాదవ్, కాలె యాదయ్య, కెపి వివేకానంద, ఎమ్మెల్సీలు దేశపతి, వాణి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు బీజేపీ సన్నద్ధం

- సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాం
- మున్సిపల్ పోరులోనూ బీజేపీ హవా చాటుతాం
- రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



**హైదరాబాద్, జనవరి 17:** రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు 5 వేల సర్పంచ్ స్థానాలకు పోటీ చేశామని.. గతంలో కంటే బీజేపీ సర్పంచ్‌ల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతమైందని.. ఇందుకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలో ముక్కలవు తుందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ బీజేపీ చీఫ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లడం, సభలు నిర్వహించడం తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం కమిషన్‌గా మారిపోయిందని, పారిశ్రామికవేత్తలను బెదిరిస్తుందని ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పెద్దఎత్తున నిధులు అందిస్తోందని.. వాటితోనే అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాజెక్టులకు, విద్యాలయాలకు భూమి కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ తెలంగాణకు ఏమీ చేయలేదని రాంచందర్‌రావు విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేంద్ర నిధులతోనే చేయవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర పథకాలపై అబద్దాలు ప్రచారం చేస్తోందని.. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల త్రివేంద్రం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేశామని.. కేరళలో కార్యకర్తలపై దాడులు జరిగినా పట్టువదలకుండా పనిచేశామని, ముంబై కార్పొరేషన్‌లోనూ గెలిచామని గుర్తుచేశారు. బీఎంసీ ఎన్నికల్లో 29 మున్సిపాలిటీల్లో 25 స్థానాల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలన్నారు రాంచందర్ రావు. ప్రజల సేవకు కమిట్మెంట్‌తో పనిచేస్తామని, ప్రజలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలకు కేటాయించిన ప్రాంతాల్లో నాయకులు అక్కడే ఉండాలని, బీజేపీ జెండాను ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపునిచ్చారు.



# ఒక్క చాన్స్ ప్లీజ్..

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు..

**హైదరాబాద్, జనవరి 17:** కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. అదే విధంగా బీఆర్ఎస్ కు ఓటేస్తే... గెలిచిన వాళ్లంతా మళ్లీ కాంగ్రెస్ గూటికే వెళతారని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో జరిగిన 'బీజేపీ మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమ్మేళనం'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన కామెంట్స్ సంచలనంగా మారాయి. రాబోయే మున్సిపాలిటీ బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రజలను అభ్యర్థించారు. అదే విధంగా మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్లలో మార్క్ ఏంటో చూపిస్తామన్నారు. అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు గెలిపిస్తే కేంద్రం నుండి అధిక నిధులు తెస్తామన్నారు. అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి బీజేపీ పాలిత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను డెవలప్ మెంట్ చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కు ఓటేస్తే... గెలిచిన వాళ్లంతా మళ్లీ కాంగ్రెస్ గూటికే వెళతారన్నారు. కరీంనగర్, నిజామాబాద్, బైంసా, నిర్మల్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో మజ్లిస్ దోస్తీ చేస్తుందని అన్నారు. బీజేపీ గెలిచే చోట ఓట్లను తారుమారు చేసి మజ్లిస్ కు అధిక సీట్లు వచ్చేలా డీలిమిటేషన్ పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేసిందన్నారు. తమకు ఒక్క చాన్స్ ఇస్తే.. కాంగ్రెస్, మజ్లిస్, బీఆర్ఎస్ కుట్రలను చిత్తు చేస్తామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పైసలను నమ్ముకుని గెలవాలనుకుంటున్నాయని కానీ బీజేపీ ప్రజలను నమ్ముకుని ఎన్నికల్లోకి వెళుతోందన్నారు. అభివృద్ధి, ప్రజా సమస్యలు, హిందుత్వం.... ఈ 3 అంశాలే బీజేపీ ఎన్నికల ఎజెండాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇక నుండి పోలింగ్ జరిగే వరకు ఒక్కో ఇంటికి 6 సార్లు వెళ్లాలని, ముఖ్యంగా వార్డుల వారీగా సమస్యలున్న చోటకే వెళ్లి భరోసా ఇవ్వాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ క్యాడర్ కు , నాయకులకు పిలుపునిచ్చారు.

# ఇండిగోపై ప్రభుత్వం కఠిన చర్యలు

## ₹22.20 కోట్ల జరిమానా, సీఈవోకు కాషన్





**న్యూ ఢిల్లీ, జనవరి 17 :** డిసెంబర్ 3 నుంచి 5, 2025 మధ్య ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో చోటుచేసుకున్న భారీ విమాన ఆలస్యాలు, రద్దుల ఘటనపై కేంద్ర పౌర విమానయాన శాఖ ఆదేశాలతో డీజీసీఏ సమగ్ర విచారణ చేపట్టింది. ఈ ఘటనల వల్ల లక్షలాది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు వెల్లడైంది. విచారణ కాలంలో మొత్తం 2,507 విమానాలు రద్దు, 1,852 విమానాలు ఆలస్యం కాగా, మూడు లక్షలకుపైగా ప్రయాణికులు ప్రభావితమయ్యారని డీజీసీఏ పేర్కొంది. కార్యకలాపాల్లో అతిగా ఆప్టిమైజేషన్, ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నిబంధనల అమలులో వైఫల్యం, రోస్టరింగ్‌లో తగిన బఫర్ లేకపోవడం, నిర్వహణ పర్యవేక్షణ లోపాలు ప్రధాన కారణాలుగా గుర్తించబడ్డాయి. ఈ ఉల్లంఘనల నేపథ్యంలో ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై డీజీసీఏ కఠిన చర్యలు తీసుకుంది. సంస్థ సీఈఓకు కాషన్, సీఓఓకు వార్నింగ్ జారీ చేయగా, ఎస్వీపీ(ఓసీసీ)ను బాధ్యతల నుంచి తొలగించింది. అదేవిధంగా, ఇతర సీనియర్ అధికారులకు కూడా హెచ్చరికలు జారీ చేసింది. వివిధ సీఏఆర్ నిబంధనల ఉల్లంఘనలకు గాను ఇండిగోపై ₹22.20 కోట్ల జరిమానా విధించిన డీజీసీఏ, భవిష్యత్తులో సంస్కరణల అమలుకు భరోసాగా ₹50 కోట్ల బ్యాంక్ గ్యారంటీ సమర్పించాలని ఆదేశించింది. ప్రభావిత ప్రయాణికులకు సంబంధించి, రీఫండ్‌లతో పాటు సీఏఆర్ ప్రకారం పరిహారం చెల్లించడమే కాకుండా, అదనంగా ₹10,000 విలువైన 'జెష్చర్ ఆఫ్ కేర్ణ వౌచర్ అందజేయాలని ఇండిగోకు సూచించింది. భద్రత, నియంత్రణ నిబంధనల అనుసరణే అత్యున్నత ప్రాధాన్యమని డీజీసీఏ స్పష్టం చేసింది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యవస్థాత్మక సంస్కరణలు తప్పనిసరిగా అమలు చేస్తామని హెచ్చరించింది.



# ఇక సంగారెడ్డి నుంచి పోటీ చేయ!

## కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**సంగారెడ్డి, జనవరి 17:** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. తాను జీవితంలో సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ' ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీని.. నేను సంగారెడ్డికి పిలిచి అవమానించానేమో అని ఫీల్ అయ్యాను. నాకోసం ఆయన సంగారెడ్డికి వచ్చారు. నన్ను గెలిపించాలని గట్టిగా ప్రచారం చేశారు. అంతగా ఆయన ప్రచారం చేసినప్పటికీ ఇక్కడి ప్రజలు నన్ను ఓడించారు. నేను చాలా ఆవేదన చెందాను. అందుకే సంగారెడ్డిలో నేను ఎమ్మెల్యేగా జీవితంలో పోటీ చేయను' అని అన్నారు. రాహుల్ గాంధీ నా భుజంపై చేయివేసి జగ్గారెడ్డిని గెలిపించాలని అడిగితే.. నన్ను ఇక్కడి వారు ఓడించారు. నా జీవితంలో ఈ ఓటమి మరిచిపోలేనిది. నా ఓటమికి కారణం పేద ప్రజలు కాదు. సంగారెడ్డిలోని మేధావులు, కొందరు పెద్దలు మాత్రమే. రేపటి రోజు సంగారెడ్డిలో నా భార్య నిర్మలా పోటీచేసినా నేను ప్రచారానికి రాను. భవిష్యత్తులో రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లి ప్రచారం చేస్తాను. కానీ.. సంగారెడ్డిలో మాత్రం చేయను' అంటూ జగ్గారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు.

# చౌమహల్లాలో సంగీత కార్యక్రమం

## సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్‌హాజరు



**హైదరాబాద్, జనవరి 17:** తెలంగాణ సంగీత నాటక అకాడమీ, తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని చారిత్రక చౌమహల్లా ప్యాలెస్‌లో ఘజల్–సూఫీ సంగీత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో పాటు పలువురు ప్రము-ఖులు హాజరై సంగీత సాయంత్రాన్ని ఆస్వాదించారు. డెక్కన్ ప్రాంతపు సమ్మిళిత సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఘజల్, సూఫీ గాయని అనితా సింగ్వి భావగర్భితమైన గానంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సాంస్కృతిక సాయంత్రానికి కళాభిమానుల నుంచి విశేష స్పందన లభించగా, చౌమహల్లా ప్యాలెస్ ఆధ్యాత్మిక సంగీత శ్రావ్యతతో పరవశించింది. ఈ కార్యక్రమానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, టెమ్రిస్‌అధ్యక్షుడు ఫహీం ఖురేషీ, రాజ్యసభ సభ్యులు అభిషేక్ సింగ్వి, రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మేయర్ విజయలక్ష్మి, తదితరులు హాజరయ్యారు.

# తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థపై కమిటీ

## కొత్తగా 'సికింద్రాబాద్ జిల్లా' ఏర్పాటుకు సంకేతాలు




**హైదరాబాద్, జనవరి 17:** తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పరిధుల్లో మార్పులు, చేర్పులపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ ఆరు నెలల్లో సమగ్ర నివేదిక సమర్పించాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఈ కమిటీ నివేదికకు ముందే ముఖ్యమంత్రి నుంచి ప్రధాన మీడియాకు లీకుల ద్వారా కొంత కీలక సమాచారం చేరినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అందులో భాగంగా, రాష్ట్ర రాజధానిలో భాగమైన చారిత్రక సికింద్రాబాద్‌ను కొత్తగా జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి ముఖ్యమంత్రి వచ్చినట్లు సమాచారం. ప్రతిపాదిత ప్రణాళిక ప్రకారం, సికింద్రాబాద్‌తో పాటు సనత్‌నగర్, మల్కాజిగిరి ప్రాంతాలను కలుపుతూ 'సికింద్రాబాద్ జిల్లా'ను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. జనాభా, పరిపాలనా సౌలభ్యం, పట్టణ విస్తరణను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు సూచిస్తున్నాయి. ఇప్పటికే హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిపాలనా భారమంతా పెరిగిన నేపథ్యంలో, కొత్త జిల్లా ఏర్పాటుతో సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని అధికార పార్టీ నేతలు భావిస్తున్నారు. మరోవైపు, జిల్లాల సంఖ్య పెంపుపై రాజకీయ, పరిపాలనా వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కమిటీ నివేదిక వచ్చిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుపై మాత్రం ప్రభుత్వ స్థాయిలో స్పష్టమైన సంకల్పం ఉన్నట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## సంపాదకీయం

# అనేక దేశాల్లో అస్థిరతకు కుట్రలు

ప్రపంచంపై పెత్తనం సాగించాలన్న ట్రంప్ రాజ్యకాంక్ష కారణంగా అనేక దేశాల్లో అస్థిరత నెలకొంటోంది. అయితే సుంకాలు లేదంటే బెదరింపులు..మరీ అయితే దాడులు అన్న మంత్రాన్ని ఎంచుకున్న ట్రంప్ రంపం కోతలు పెడుతున్నారు. అనేక దేశాలు ఇప్పుడు ట్రంప్ గుప్పిట్లో ఇరుక్కున్నాయి. పైకి తీయగా మాట్లాడుతూ..తన ధృతరాష్ట్ర కౌగిలిని బిగిస్తున్నారు. వెనిజులా తరవాత ఇరాన్‌లో అదే తరహా సన్నాహాలకు దిగినా ఎందుకనో వెనకడుగు వేశారు. అమెరికా సిఐఎ ఇప్పుడు ప్రపంచంలో చిచ్చు పెట్టే పనిలో ఉంది. శ్రీలంక,బంగ్లాదేశ్,నేపాల్, ఇరాన్, ఇరాక్, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక దేశాల్లో అంతర్గత కలహాలకు ఆజ్యం పోస్తోంది. భారత్‌ను దెబ్బతీసేందుకు నానారకాల గడ్డీ కరిచింది. సిఐఎ గుప్పిట తెలియ కుండానే పడ్డ ఎందరో తమ దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. అందులో భారత్‌లోని కొందరు నేతలు కూడా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. ఎందుకంటే కొంతకాలంగా భారత్‌లో అస్థిరతకు అనేక రకాల ప్రయత్నాలు సాగాయి. మణిపూర్ అల్లర్లు, రైతుల ఆందోళనలు, సర్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు, సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, బంగ్లాను ఎగదోయడం, పాక్‌కు పాలుపోసి పెంచడం వంటివన్నీ భారత్‌లో అస్థిరతకు కారణాలుగా చూడాలి. తాజాగా ఇరాన్‌లో సాగుతున్న ఆందోళనలను అమెరికా ఎగదోస్తోంది. అక్కడి ప్రజల్లో విషం నిండానికి ప్రయత్నం చేస్తోంది. అయితే ఇరాన్‌పై సైనిక చర్య తప్పదంటూ ఇటీవల వరుస హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి వెనక్కి తగ్గినట్టే కనిపిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చేపట్టిన నిరసనకారుల అణచివేత విషయంలో టెహ్రాన్ మొత్తబడినట్లు కనిపిస్తోందని పేర్కొన్న ఆయన.. సమీప భవిష్యత్తులో ఆ దేశంపై దాడి చేయబోమన్న సంకేతాలిచ్చారు. దనీఇకి కూడా కారణం లేకపోలేదు. ఇరాన్‌పై దాడులకు దిగితే ఆ దేశంలో అనిశ్చితి మరింత పెరిగే ముప్పుండటంతో పాటు అది దీర్ఘకాలిక యుద్ధంగా పరిణమించే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వచ్చాయి. అలాగే ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలు ఉండటం క ఊడా అమెరికా గమనించి ఉంటుంది. పరిమిత స్థాయి సైనిక చర్యతో ఆగిపోకుండా దీర్ఘకాలం పాటు దాడులు కొనసాగించక తప్పని పరిస్థితులు నెలకొంటే కొత్త తలనొప్పులు రావచ్చని ట్రంప్‌కు సలహాలు అందాయని అంటున్నారు. అందుకే సైనిక చర్యపై ట్రంప్ నిర్ణయం మార్పునకు కారణమైనట్లు తెలుస్తోంది. నిరసనకారులపై ఉక్కుపాదం మోపితే ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ పదేపదే హెచ్చరించాక కొంత తగ్గారని గమనించాలి. 24 గంటల్లోనే టెహ్రాన్‌పై వాషింగ్టన్ సైనిక చర్యకు దిగడం ఖాయమనీ అంతా అనుకున్నారు. పశ్చిమాసియాలోని పలు వైమానిక స్థావరాల నుంచి అమెరికా హడావుడిగా తన బలగాలను కొంతమేర ఉపసంహరించుకోవడంతో సైనిక చర్య తప్పదన్న వార్తలకు బలాన్నిచ్చాయి. అయితే ట్రంప్ కొంత తెలివిని ప్రదర్శించారనే అనుకోవాలి. అందుకే ప్రస్తుతానికి సైనిక చర్య ప్రయత్నాలు నిలిచిపోయినట్టే కనిపిస్తున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో చురుగ్గా పాల్గొన్న ఎర్ఫాన్ సొల్తానీ అనే 26 ఏళ్ల యువకుడికి ఈ నెల 14న మరణశిక్ష అమలు చేయాలని ఇరాన్ తొలుత భావించింది. కానీ చివరి నిమిషాల్లో ఆ శిక్ష అమలును నిలిపివేసింది. సైనిక చర్యపై ట్రంప్ వెనక్కి తగ్గడానికి ఇది బాగా ఉపయోగపడిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్‌పై దాడుల విషయంలో ట్రంప్ వెనక్కు తగ్గడానికి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు కూడా ఓ ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇరాన్ అంత తేలికగా తలొగ్గబోదని ట్రంప్‌నకు నెతన్యాహు హితబోధ చ ఏసి ఉంటారని కూడా అంటున్నారు. గతంలో టెహ్రాన్‌పై సైనిక చర్యను కోరిన నెతన్యాహుయే ఇప్పుడు దాడులు వద్దని స్వయంగా చెప్పడం ట్రంప్‌ను పునరాలోచనలో పడేసి ఉంటుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. గల్ఫ్‌లో అమెరికా మిత్రదేశాలైన సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ వంటి దేశాలతో పాటు ఈజిప్ట కూడా సైనిక చర్య నివారణకు ట్రంప్‌తో ముమ్మరంగా దౌత్య ప్రయత్నాలు చేశాయి. ఇరాన్‌పై దాడులు ప్రాంతీయంగా యుద్ధమేఘాలకు కారణమవుతాయని, దానివల్ల అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కుదుపులకు లోనవుతుందని సూచించాయి. అయితే ఇరాన్‌లో నిరసనకారులపై హత్యాకాండను ఆపడమే తన ప్రాథమిక లక్ష్యమని ఆయా దేశాల అధికారులతో ట్రంప్ తెలిపారు. టెహ్రాన్ ఆ దిశగా సంకేతాలిస్తే సైనిక చర్యకు దిగబోనని స్పష్టం చేశారు. ఆపై కొన్ని గంటలకే ఎర్ఫాన్ సొల్తానీ మరణశిక్షను టెహ్రాన్ నిలిపివేయడం, 'ఇది శుభవార్త.. ఇదే కొనసాగుతుందని ఆశిస్తున్నా' అంటూ అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యలు చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిరసనకారుల మరణశిక్షలను నిలిపివేసినందుకు ఇరాన్‌కు ట్రంప్ కృతజ్ఞతలు తెలపడం గమనార్హం. ఇదిలావుంటే ఇరాన్ అత్యంత తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆర్థిక కష్టాలపై ప్రారంభమైన నిరసనలు దేశవ్యాప్తంగా విస్తరించి, సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖామెనీ అధికారానికి నిరంతర సవాలుగా మారింది. హింస పెరుగుతున్న వేళ, ఉరిశిక్షల బెదిరింపులు, దాదాపు సంపూర్ణ ఇంటర్నెట్ నిలిపివేత, అలాగే ముఖ్యంగా అమెరికా వంటి విదేశీ శక్తుల జోక్యం...ఇరాన్ అంతర్గత కలకలిని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. మానవ హక్కుల సంస్థలు పరిస్థితులు వేగంగా క్షీణిస్తున్నాయని హెచ్చరిస్తున్నాయి. సంపూర్ణ ఇంటర్నెట్ బ్లాక్‌ఔట్ కారణంగా హత్యలు, అరెస్టులపై ఖచ్చితమైన సమాచారం అందడం లేదని తెలుస్తోంది. ఇప్పటికే ఇరాన్‌లోని 31 ప్రావిన్సులన్నింటిలోనూ నిరసనలు చెలరేగాయి. 180కు పైగా నగరాల్లో వందలాది ప్రదర్శనలు నమోదయ్యాయి. ఇటీవలి వారాల్లో కనీసం 850 మంది మరణించారని, 2,300 మందికి పైగా అరెస్టయ్యారని హక్కుల సంఘాలు అంచనా వేస్తున్నాయి. బ్లాక్‌ఔట్ వల్ల కుటుంబాలు పరస్పరం సంబంధాలు కోల్పోయాయి. ఇదంతా జరుగుతుండగానే భద్రతా బలగాలు తమ దమన చర్యలను మరింత కఠినతరం చేశాయి. తాజా నిరసనలకు కారణం ఆర్థిక పతనం ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. ఇరానియన్ రియాల్ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి పడిపోయింది. ద్రవ్యోల్బణం సుమారు 40 శాతానికి చేరింది. ఆహారం, ఇంధన ధరలు ఆకాశాన్నంటాయి. పెట్రోల్ ధరల పెంపు, చాలా వస్తువులపై సబ్సిడీ మారకపు రేట్ల రద్దు ఇవన్నీ అనేక కుటుంబాలను అంచుల దాకా నెట్టాయి. అయితే నిరసనలు త్వరలోనే ఆర్థిక అంశాలను దాటి, రాజకీయ దమనంపై ఉన్న కోపాన్ని ప్రతిబింబించాయి. నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘర్షణాత్మక ధోరణి అవలంబించారు. నిరసనలు కొనసాగించాలని ఇరానీయులను ప్రోత్సహిస్తూ వచ్చారు. మొత్తంగా ట్రంప్ వెనక్కి తగ్గినా ఇరాన్ తాజా పరిస్తితులు దారికి వస్తాయా అన్నది అనుమానమే. ఛాందసవాద పాలన కారణంగా ప్రజలు నలగి పోతున్నారు. దీనినుంచి బయటపడే మార్గాలను ఇరాన్ ఆలోచించాల్సి ఉంది.

# బీహార్ తర్వాత ఇప్పుడు బెంగాల్ వంతు

- బెంగాల్ అభివృద్ధికి మమత ప్రధాన అడ్డంకి
- తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది
- చొరబాటుదారులకు తృణమూల్ అండ
- అవినీతి కారణంగా ప్రజలకు చేరని పథకాలు
- మాల్దా సభలో తృణమూల్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ



**కోల్‌కతా, జనవరి 17:** బెంగాల్ ప్రజల పట్ల ఏమాత్రం కనికరం లేని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి చొరబాట్లకు తృణమూల్ అండగా నిలవడం పెద్ద సమస్యగా మారిందన్నారు. బీజేపీ అభివృద్ధి మోడల్‌ను జెన్‌జీ తరం విశ్వసిస్తోందని.. ఈసారి బెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ బీజేపీకి పట్టం కడతారనే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. బృహన్ ముంబై ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం అనంతరం తొలిసారి పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. ఈ ఏడాది ప్రథమార్ధంలో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. రాష్ట్రంలో అవినీతి కారణంగా కేంద్ర పథకాల ప్రయోజనాలు.. పేద ప్రజలకు చేరడం లేదని ప్రధాని ఆరోపించారు. బెంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళ్లు, ఉచిత రేషన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలన్నదే తన కోరిక అని అన్నారు. పేద ప్రజల కోసం పంపిన సొమ్ములను టీఎంసీ నేతలు లూటీ చేస్తున్నారన్నారు. 'టీఎంసీ ప్రభుత్వం నాకు, బెంగాల్ ప్రజలకు శత్రువుగా మారుతోంది' అని తీవ్రంగా ఆక్షేపించారు మోదీ. బెంగాల్ విజన్‌తోనే 2047 నాటికి అభివృద్ధి భారత్ విజన్ సాకారమవుతుందని ప్రధాని అన్నారు. ఒడిశా, త్రిపుర, అస్సాం, బిహార్‌లో బీజేపీ వరుస విజయాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు బెంగాల్‌లో సుపరిపాలనకు సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ఇటీవల చారిత్రక విజయం సాధించిందని, ముఖ్యంగా ముంబై పురపోరు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిందని గుర్తుచేశారు. 'ఈసారి బెంగాల్లో మార్పు అవసరముందని నేను చెబుతాను.. బీజేపీ సర్కార్ కావాలి' అని మీరు చెప్పండి.. అంటూ సభికులను మోదీ ఉత్సాహపరిచారు. కేంద్ర పథకాలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడంపై విమర్శలు గుప్పిస్తూ.. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అడ్డుకున్న ఏకైక రాష్ట్రం బెంగాల్ అని, పేద ప్రజలకు ఎలాంటి పథకాలు అందనీయడం లేదని మోదీ చెప్పారు. ఇలాంటి క్రూర ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పే సమయం వచ్చిందన్నారు. మాల్దాలో ఫ్యాక్టరీలు లేకపోవడంతో మాల్దా, ముర్షిదాబాద్ ప్రజలు ఉద్యోగాల కోసం వలసలు వెళ్తున్నారని, మామిడి రైతులు ప్రభుత్వ విధానాలు, వరదల సమయంలో చూపిస్తున్న నిర్లక్ష్యంతో ఎంతో నష్టపోతున్నారని అన్నారు. గంగా, ఫులాహార్ నదీ తీర కోత కారణంగా వేలాది మంది ఇళ్లు కోల్పోయారని, రక్షణ గోడ కోరుతూ ప్రజలు చేస్తున్న ఆర్తనాదాలను టీఎంసీ సర్కార్ ఖాతారు చేయడం లేదని విమర్శించారు. కేంద్రం పంపిన వరద సహాయక నిధులు లబ్ధిదారులకు చేరలేదని కాగ్ నివేదకలు కూడా చెబుతున్నాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ అనుచిత విధానాలకు స్వస్తి చెప్పి, వరదల నివారణకు సమగ్ర పరిష్కారం కల్పిస్తామని, మామిడి సాగు చేసే మాల్దా రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పించి ఆర్థికంగా బలపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం విఫలమైందని, బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చే భాజపా ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. బిహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక బెంగాల్‌కు సమయం ఆసన్నమైందన్నారు. ఈ సందర్భంగా బెంగాల్‌కు అసలైన సవాల్ చొరబాట్లేనని, వీటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బెంగాల్‌కు అతిపెద్ద సవాల్ చొరబాట్లేనని.. వీటి కారణంగానే మాల్దా, ముర్షిదాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చొరబాట్ల ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల జనాభా వర్గీకరణలోనూ మార్పు వచ్చిందని, వీటిని అరికట్టడానికి తృణమూల్ కాంగ్రెస్ ఎటువంటి చర్యలు చేపట్టలేదని దుయ్యబట్టారు. రాష్ట్రానికి వరద సహాయ నిధులను 40సార్లు అందించామని, అయినా అవి అసలైన లబ్ధిదారులకు చేరలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేంద్రం నిధులను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం కొల్లగొడుతోందని.. ఆ పార్టీ అవినీతి, హింస, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే పార్టీ అని అన్నారు. టీఎంసీ అధికారం కోల్పోయి.. భాజపా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తూర్పు భారత్ దశాబ్దాలుగా వెనకబడి ఉందన్నారు.

# పట్టాలకెక్కిన తొలి వందేభారత్ స్లీపర్

## మాల్దాలో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని




**కోల్‌కతా, జనవరి 17:** భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హౌవ్‌డా- నుంచి అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది. వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్‌ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలు నిర్వహించగా రైలు ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్‌లో ఉంచినా.. రైలు గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం నీళ్లు తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఈ రైల్లో 16 కోచ్‌లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగించేలా ఇందులో సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఇందులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్‌ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు.

# ఇరాన్ అల్లర్ల కుట్రదారు ట్రంప్

## తీవ్ర విమర్శలు చేసిన ఇరాన్ సుప్రీం ఖమేని



**టెహ్రాన్, జనవరి 17:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిరసనలకు మద్దతిచ్చిన ట్రంప్‌ను నేరస్థుడిగా పరిగణిస్తున్నామన్న ఆయన.. ఇరాన్‌లో ఆందోళనలకు, ప్రాణ నష్టానికి ఆయనే కారణమని ఆరోపించారు. ఇటీవల చోటు చేసుకున్న ఆందోళనల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఖమేనీ తొలిసారి ప్రస్తావించారు. ఇటీవల ఆందోళనల వెనుక అమెరికా కుట్ర దాగుంది. ఇరాన్‌ను అణచివేయడం, ఆధిపత్యం చలాయించడం వారి లక్ష్యం. ఆందోళనల వేళ అమెరికా అధ్యక్షుడు స్వయంగా వ్యాఖ్యలు చేస్తూ నిరసనకారులకు మద్దతు ప్రకటించారు. అందుకే ఆయన్ను నేరస్థుడిగా పరిగణిస్తున్నాం. నిరసనల్లో పాల్గొన్నవారు అమెరికా కోసం పనిచేసిన వారే. విద్యా సంస్థలు, ప్రార్థనా మందిరాలను ధ్వంసం చేశారు. ఎంతో మందిని గాయపరిచారు' అని సుప్రీం లీడర్ ఖమేనీ పేర్కొన్నారు. ఆందోళనకారులు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న మందుగుండు సామగ్రిని వినియోగించారని ఖమేనీ ఆరోపించారు. యుద్ధం వైపు దేశాన్ని తీసుకెళ్లాలని అనుకోవడం లేదన్నారు. నేరస్థుల్లో విదేశీయులూ ఉన్నారన్నారు. నేరస్థులెవరినీ విడిచిపెట్టబోమని, కేసులను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఆందోళనల్లో పాల్గొన్న వారిలో దాదాపు 800 మందికి ఇరాన్ మరణశిక్ష అమలు చేస్తుందనే వార్తలు వచ్చాయి. అమెరికా హెచ్చరికల నేపథ్యంలో గల్ఫ్ దేశాలు జోక్యం చేసుకోవడం తదితర పరిణామాల తర్వాత ఇరు దేశాలు వెనక్కి తగ్గినట్లు కనిపించింది. ఈ నేపథ్యంలో ఖమేనీ స్పందిస్తూ అమెరికాపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు ఇరాన్ హింసాత్మక ఘటనల్లో ఇప్పటి వరకు 3వేలకు పైగా మరణించినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడించాయి.

# బంగ్లాలో ఆగని హింస

## మరో హిందూ యువకుడి దారుణ హత్య

**ఢాకా, జనవరి 17:** బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా మరో హిందువును కారుతో తొక్కించి మరీ దారుణంగా హత్య చేశారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. మీడియా కథనాల ప్రకారం రాజ్‌బరిలోని కరీం ఫిల్లింగ్ స్టేషన్‌లో రిపోన్ సాహ (30) పనిచేస్తున్నాడు. శుక్రవారం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బీఎన్‌పీ) రాజ్‌బరి జిల్లా యూనిట్ మాజీ కోశాధికారి అబుల్ హాషేమ్ పెట్రోల్ కోసం వచ్చాడు. పెట్రోల్ కొట్టించుకున్నాక డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించాడు. రిపోన్ డబ్బు ఇవ్వాల్సిందిగా హాషేమ్‌ను అడగ్గా అతడిపైకి కారుతో దూసుకెళ్లాడు. కారు తనపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాల పాలైన రిపోన్ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబుల్ హాషేమ్‌ను, అతడి కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఇరాన్‌లో అస్థిర పరిస్థితులు

## భారత్ హెచ్చరికతో స్వదేశానికి పౌరులు

### రెండు విమానాల్లో పలువురి రాక

**న్యూఢిల్లీ, జనవరి17:** ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నిరసనల కారణంగా ఇప్పటివరకు సుమారు రెండు వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత త్వరగా ఇండియాకు వచ్చేయాలని సూచించింది. శుక్రవారం రాత్రి రెండు కమర్షియల్ విమానాలు భారతీయులతో ఢిల్లీ చేరుకున్నాయి. అయితే.. అవి రెండూ రెగ్యులర్ విమానాలే. భారతీయులను ఇరాన్ నుంచి ఇండియాకు తరలించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విమానాలు కాదు. ఇక.. భారత ప్రభుత్వం అక్కడి పరిస్థితులను బట్టి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసరమైతే తప్ప ఇరాన్‌కు ప్రయాణించవద్దని భారతీయులను హెచ్చరించింది. ఇరాన్ ఎయిర్‌స్పేస్ తాత్కాలికంగా మూసివేయడంతో జనవరి 15 నుంచి రెండు దేశాల మధ్య పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇప్పుడిప్పుడే ఎయిర్‌స్పేస్ పరిస్థితులు సాధారణ స్థితిలోకి వస్తున్నాయి. దీంతో భారతీయులు అక్కడి నుంచి ఇండియాకు వచ్చేస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం తమకు ఎంతో సాయం చేసిందంటున్నారు. శుక్రవారం రాత్రి ఇండియాకు చేరుకున్న ఓ ఎంబీబీఎస్ విద్యార్థిని మీడియాతో మాట్లాడుతూ.. 'నేను నిరసనల గురించి విన్నాను. కానీ, నేరుగా చూడలేదు. అక్కడ ఇంటర్‌నెట్ లేదు' అని చెప్పుకొచ్చారు. మరో వ్యక్తి స్పందిస్తూ.. 'మేము బయటకు వెళ్లినపుడు నిరసనకారులు కారుకు అడ్డంగా వచ్చారు. కొంచెం ఇబ్బంది పెట్టారు. అక్కడ ఇంటర్‌నెట్ కూడా లేదు. ఆ కారణంతో ఇండియాలోని మా కుటుంబాలకు విషయం చెప్పలేకపోయాం. ఆఖరికి ఇండియన్ ఎంబసీని కూడా సంప్రదించలేకపోయాం' అని వాపోయారు. ఓ ఇంజనీర్ మాట్లాడుతూ.. 'ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్నాయి. నెట్‌వర్క్ సమస్యలు ఉన్నాయి' అని అన్నారు.



# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

మొదటి పేజీ తరువాయి

అమ్మోనియాకు నాంది పలికాం అని అన్నారు. కాకినాడలో ఏర్పాటయ్యేది ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ. 2027 జూన్ నాటికి మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ మన రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుందని చంద్రబాబు అనన్నారు. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెను మార్పులు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 20 పోర్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రపంచంలో ఎండ పుష్కలంగా ఉండేది మనదేశంలోనే. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ .. మన రాష్ట్రానికి వరం అని అన్నారు. మన సంస్కృతిని కాపాడుకుంటూనే టెక్నాలజీని వాడుకోవాలి. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని మర్చిపోకూడదు. ఆలోచనలు ఆచరణలో పెట్టేవారు చాలా కొద్ది మందే ఉంటారు. వారిలో చలమలశెట్టి అనిల్ ఒకరు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉంది. ఆనాడు ఎన్టీఆర్ చొరవతో కాకినాడకు నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ వచ్చింది. కాకినాడ గురించి భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటారు. ఇలాంటి పరిశ్రమలకు అనుకూలమైన పరిస్థితులన్నీ ఇక్కడ ఉన్నాయి. ప్రజలకు మేలు జరిగే ఆలోచనలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేస్తోంది. 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారవుతుందని అన్నారు. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రకృతి సేద్యం పెరగడమే అందరి ఆరోగ్యాలకు శ్రీరామ రక్ష. ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలి. గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే అవకాశం ఉందని సీఎం అన్నారు. బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తాను పుట్టి పెరిగిన కాకినాడకి అనిల్ ఎంతో చేస్తున్నారని అభినందించారు. అనేక కష్టాలను తట్టుకుని ఏఎమ్ గ్రీన్ కంపెనీ పెట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ముందుకెళ్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ దిశగా మనం వేసే అడుగులు చాలా కీలకం. క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం అన వివరించారు. కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో ఇదో మైలురాయి. రాష్ట్ర సుస్థిరాభివృద్ధిలో ఇది గేమ్ ఛేంజర్ కానుంది. ఈ ప్రాజెక్టు వల్ల వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతారని అన్నారు. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తల ఇబ్బందులు తెలుసు. పార్టీలు మారవచ్చు.. కానీ, ప్రభుత్వ వ్యవస్థ శాశ్వతం అని పవన్ అన్నారు.




# పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు సీఎం చంద్రబాబు

## నేడు బయలుదేరనున్న ప్రత్యేక బృందం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా.. ఇప్పటికే పలు మార్లు విదేశీ పర్యటనలకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఆదివారం దావోస్ పర్యటనకు బయల్దేరనున్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పర్యటనలో ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో తొలి రెండు రోజుల పాటు సీఎం చంద్రబాబు 20కు పైగా దేశాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలతో భేటీ అయి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి అవకాశాలపై చర్చించనున్నారు. ఇక, 4 రోజుల పర్యటనలో మొత్తం 36 కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. ఐబీఎం , గూగుల్ క్లౌడ్, ఏపీ మోలర్ మెర్స్క్ వంటి ప్రముఖ సంస్థల సీఈవోలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. అలాగే స్విట్జర్లాండ్, యూఏఈతో పాటు పలు దేశాల ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో ఐటీ, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం చంద్రబాబు అంతర్జాతీయ వేదికపై వివరించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ఈ పర్యటన జరగనుందని అధికారులు తెలిపారు. దావోస్ పర్యటన పూర్తయ్యాక ఈ నెల 23న సీఎం చంద్రబాబు అమరావతికి తిరిగి రానున్నారని వెల్లడించారు.

# బస్టాండ్‌లలో ఆటోమెటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్

మొదటి పేజీ తరువాయి

లభించింది. అవార్డుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందిస్తూ.. ఏపీఎస్‌ఆర్టీసీకి ప్రతిష్టాత్మక గవర్నెన్స్ నౌ – 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అవార్డు రావడం గర్వకారణమని అన్నారు. ఈ విజయం ఆర్టీసీ అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది అందరూ ప్రజలకు అంకితభావంతో అందిస్తున్న సేవలకు నిదర్శనమని అభివర్ణించారు. ప్రధాన బస్టాప్‌లలో అమలు చేసిన ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ ద్వారా ప్రయాణికులకు రియల్- టైమ్, స్పష్టమైన సమాచారం అందుతోందని తెలిపారు. ముందస్తు సమాచారం అందించడం వల్ల సేవల నాణ్యత గణనీయంగా పెరిగిందని మంత్రి తెలిపారు. అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన ఏపీఎస్‌ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో పాటు సిబ్బందిని మంత్రి అభినందించారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుని ఆర్టీసీ ముందడుగులు వేస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులకు మరింత ఆధునిక, సౌకర్యవంతమైన సేవలు అందిస్తామన్నారు. ప్రజా రవాణా రంగంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పండుగల సమయంలో సాధారణ ఛార్జీలు కొనసాగిస్తూ ఏపీఎస్‌ఆర్టీసీని దేశానికి ఆదర్శంగా నిలబెడతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులకు మరింత ఆధునిక, సౌకర్యవంతమైన సేవలు అందిస్తామన్నారు. ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు దిల్లీలో అవార్డు అందుకున్నారు.

# గ్రామస్థాయిలో ఉద్యోగుల అటెండెన్స్

మొదటి పేజీ తరువాయి

చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కార్యాలయ సమయాలను ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆలస్యం, గైర్హాజరు లాంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకునే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. ఇక, ప్రస్తుతం రీ-సర్వే కార్యక్రమాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు మాత్రం ఈ అటెండెన్స్ యాప్ నుంచి తాత్కాలిక మినహాయింపు ఇవ్వనున్నట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఫీల్డ్‌లో పని చేస్తున్న వారి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కాగా, ఇటీవల కొంతమంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఆఫీసుల్లో అందుబాటులో ఉండటం లేదన్న ఫిర్యాదులు అధికారుల దృష్టికి వచ్చాయి. ప్రజలకు సక్రమంగా సేవలు అందడం లేదని, కార్యాలయాల్లో ఉద్యోగులు కనిపించకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి అని సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. కాగా, ప్రజలకు నేరుగా సేవలు అందించే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఉద్యోగుల పని తీరును మెరుగుపరచడం, జవాబుదారీతనం పెంచడం లక్ష్యంగా ఈ ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ యాప్‌ను తీసుకొస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇక, ఈ కొత్త విధానం అమలుతో గ్రామ, వార్డు సచివాలయాల్లో సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందనున్నాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# కర్నాటక మాజీమంత్రి ఖండ్రే మృతి

## సంతాపం తెలియ చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**అమరావతి :** కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధులు డాక్టర్ భీమన్న ఖండ్రే మృతి పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. 'కర్ణాటక రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, మిత్రులు ఈశ్వర్ ఖండ్రే తండ్రి, ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధులు డా.భీమన్న ఖండ్రే మృతికి చింతిస్తున్నాను. వృద్ధాప్య సంబంధిత వ్యాధుల కారణంగా ఆయన తుదిశ్వాస విడిచారని తెలిసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. స్వాతంత్య్ర సమరంలో, హైదరాబాద్ కర్ణాటక విముక్తి, కర్ణాటక సమైక్యత ఉద్యమాల్లో డా.భీమన్న ఖండ్రే కీలక పాత్ర పోషించారు. ఈశ్వర్ ఖండ్రేకు, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ ట్వీట్ చేశారు. కాగా.. కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు భీమన్న ఖండ్రే(102) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత వ్యాధుల కారణంగా గత అర్ధరాత్రి బీదర్ జిల్లా భాల్కి పట్టణంలోని తన నివాసంలో ఖండ్రే తుది శ్వాస విడిచారు. గత కొద్దిరోజులుగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడటంతో పాటు రక్తపోటు సమస్యలతో ఆయన కొన్ని రోజులుగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా.. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రవాణా మంత్రిగా ఖండ్రే పనిచేశారు.

# నంద్యాలలో దారుణ ఘటన

## పిల్లలకు విషమిచ్చి తల్లి ఉరేసుకుని ఆత్మహత్య

**నంద్యాల :** నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎన్ జి ఓ కాలనీ లలిత నగర్ లో శనివారం దారుణం జరిగింది. తన పిల్లలకు విషాన్ని ఇచ్చి తల్లి ఉరేసుకొని మరణించింది. టూ టౌన్ సిఐ తెలిపిన వివరాల ప్రకారం సుధా మల్లికా (26), ఉదయ్ లకు ఐదు ఏళ్ల కిందట వివాహం అయింది. వీరు గత కొంత కాలంగా లలిత నగర్ లో నివాసముంటున్నారు. వీరికి 5 ఏళ్ల బాబు, 6 నెలల పాప ఉన్నారు. ఇద్దరు పిల్లలకు విషమిచ్చి తల్లి ఉరేసుకొని మరణించింది. మల్లికా మృతికి కుటుంబ కలహాలే కారణంగా ప్రాథమిక విచారణలో తేలినట్లు సిఐ తెలిపారు. ఆమెది హత్యనా.. లేక ఆత్మహత్యనా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ సిఐ చెప్పారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని సమగ్ర విచారణ చేస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా ? తమ అమ్మాయిని అత్తా ఆడపడుచులు, భర్త కలిసి కొట్టి చంపారని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్ళు

## పలువురు వ్యాపారులకు క్లోజర్ నోటీసులు

**కర్నూలు :** నగరపాలక సంస్థకు రావాల్సిన ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లను నగరపాలక సిబ్బంది వేగవంతం చేశారు. బకాయిలు చెల్లించని వ్యాపారులపై సిబ్బంది కఠిన చర్యలు చేపడుతున్నారు. పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించని దుకాణదారులపై నిబంధనల ప్రకారం చర్యలు కొనసాగుతున్నట్లు సిబ్బంది తెలిపారు. ఈ క్రమంలో శనివారం షరాఫ్ బజార్ పరిధిలో సుమారు రూ.15 లక్షల ట్రేడ్ లైసెన్స్ బకాయిలు చెల్లించని 196 దుకాణాలకు క్లోజర్ నోటీసులు జారీ చేశారు. అలాగే క్లోజర్ నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయిలు చెల్లించకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్న మూడు షాపులను సీజ్ చేశారు. మున్సిపల్ నిబంధనలను అతిక్రమిస్తూ వ్యాపారాలు నిర్వహించడం చట్ట విరుద్ధమని, బకాయిలు చెల్లించని పక్షంలో మరింత కఠిన చర్యలు తప్పవని ప్రజారోగ్య సిబ్బంది హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ బకాయిలు చెల్లించడం ప్రతి వ్యాపారి బాధ్యత అని పేర్కొంటూ, వెంటనే బకాయిలు చెల్లించి సహకరించాలని నగరపాలక సిబ్బంది వ్యాపారులను కోరారు. నగర అభివఅద్ధి, పారిశుధ్య నిర్వహణతో పాటు ప్రజా సౌకర్యాల నిర్వహణకు ఈ వసూళ్లు ఎంతో కీలకమని వివరించారు. ఈ తనిఖీల్లో శానిటేషన్ ఇంస్పెక్టర్ రమేష్ బాబు, ఆర్.రాజు, మునిస్వామి, అనిల్ కుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చర్యలతో అమరావతికి ఐదేళ్ల కష్టం

మొదటి పేజీ తరువాయి




ఆరోపించారు. సీఎం చంద్రబాబు పిలుపునకు 29వేల మంది రైతులు ముందుకు వచ్చి 33వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది ప్రపంచంలోనే అరుదైన సంఘటన అని మంత్రి అన్నారు. అమరావతిని ఎడారిగా, శ్మశానంతో పోల్చి, కమ్మరావతి – బ్రహ్మరావతి వంటి నీచమైన మాటలతో ప్రాంతీయ, కుల విద్వేషాలు రెచ్చగొట్టడంతో వైసీపీ రాజకీయాల స్థాయిని బయటపెట్టిందని పేర్కొన్నారు. న్యాయం కోసం శాంతియుతంగా ఉద్యమించిన రైతులు, మహిళలపై పోలీసులతో దౌర్జన్యం చేయించి ఉద్యమాన్ని అణచివేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించిందని మంత్రి ఆరోపణలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజల కోపానికి గురైన వైసీపీకి అమరావతి పాపమే శాపమైందని.. కేవలం 11 సీట్లకే పరిమితమైందన్నారు. నదీ ఒడ్డున రాజధాని ఎందుకు అని ప్రశ్నించే జగన్‌కు.. లండన్, వాషింగ్టన్, కైరో వంటి ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే అభివృద్ధి చెందిన విషయం తెలియకపోవడం ఆశ్చర్యకరమని మంత్రి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు.. సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన చంద్రబాబు.. ఇప్పుడు అమరావతిని క్వాంటం వ్యాలీగా మార్చి రాష్ట్ర భవిష్యత్తుకు దారి చూపిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, నాబార్డ్ నుంచి వేల కోట్ల నిధులు సమీకరించి అమరావతిలో పనులను వేగంగా ప్రారంభించిందని మంత్రి తెలిపారు. అమరావతిలో భూముల విలువ పెరగడం ద్వారా వచ్చే ఆదాయంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న స్పష్టమైన ఆర్థిక దృష్టితో ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు. 30 శాతం గ్రీన్ కవర్, 10 శాతం వాటర్ బాడీస్‌తో.. పర్యావరణానికి హానిలేకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు. పీపీపీ విధానంలో పెట్టుబడులు పెడితే అరెస్ట్ చేస్తామని బెదిరించడం ద్వారా జగన్ పెట్టుబడిదారులను భయపెట్టి, గతంలో సోలార్ ఒప్పందాల రద్దుతో రాష్ట్రాని వేల కోట్ల నష్టం తెచ్చారని పార్థసారథి ఆరోపించారు. జగన్‌కు నిజంగా ప్రజలపై ప్రేమే ఉంటే.. రాజధానిపై ఉన్న సందేహాలను అసెంబ్లీకి వచ్చి చర్చించాలి తప్ప, బయట ఉండి విష ప్రచారం చేయడం సరైన రాజకీయ ధోరణి కాదన్నారు. 2027–28 నాటికి అంతర్జాతీయ స్థాయి అమరావతిని, అలాగే పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

# ఆర్టీసీ బస్సులను వినియోగించుకోండి

## కొత్త బస్సులకు మంత్రి అచ్చన్న ప్రారంభం

**శ్రీకాకుళం :** ప్రజలు బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివఅద్ధి మత్స్యశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శనివారం టెక్కలిలో పోలీస్ స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులను పూజలు నిర్వహించిన అనంతరం జెండా ఊపి 7 బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ బస్సులు శ్రీకాకుళం–1, 2 టెక్కలి డిపోలకు చెందిన వివిధ రూట్లకు సర్వీసు అందిస్తాయన్నారు. టెక్కలి – శ్రీకాకుళం –అమలాపురం మార్గంలో ఒక కొత్త సూపర్ లగ్జరీ బస్సు, టెక్కలి – విశాఖపట్నం – ఇచ్ఛాపురం మార్గంలో ఒక కొత్త ఎక్స్ ప్రెస్, టెక్కలి, విశాఖపట్నం, ఇచ్ఛాపురం మార్గంలో ఒక కొత్త బస్సు, శ్రీకాకుళం, విజయవాడ మార్గంలో ఒక కొత్త సూపర్ లగ్జరీ బస్సు, శ్రీకాకుళం –విజయనగరం మార్గంలో ఒక ఎక్స్ ప్రెస్, శ్రీకాకుళం – బత్తిలి మార్గంలో ఒక అ÷–దదె ప్లలె వెలుగు, శ్రీకాకుళం ? విశాఖపట్టణం మార్గంలో ఒక అ÷–దదె అల్ట్రా డీలక్స్ బస్సులు ఆయా రూట్లలో ప్రజలకు సర్వీసులు అందిస్తాయన్నారు. ఇందులో మూడు బస్సులు అద్దెవని, నాలుగు బస్సులు ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలు బస్సుల సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని సర్వీసులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వర ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బాగాది శేషగిరిరావు,పిసకాన అజరు కుమార్, కోల లవకుమార్, లాడి శ్రీనివాసరావు, హనుమంతు రామకఅష్ణ, కెల్లి శ్రీరాములు, ఆర్ఎం, శ్రీకాకుళం 1,2 టెక్కలి డిపోల మేనేజర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ కోటా సేవల విడుదలకు రంగం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ–టికెట్లు పొందిన వారు జనవరి 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే.. టికెట్లు మంజూరవుతాయి. 22న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా, సాలకట్ల తెప్పోత్సవాలు, సాలకట్ల వసంతోత్సవాల టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు. ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 24న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు.. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అ÷–దదె గదుల బుకింగ్ కోటాను విడుదల చేస్తారు. మార్చి నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను ఈనెల 27న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. భక్తులు వెబ్‌సైట్‌లో మాత్రమే టికెట్లు బుక్ చేసుకోవాలని తితిదే అధికారులు సూచించారు.

# నచ్చజెప్పేందుకు వెళ్లిన పాపానికి...దాడి

**కాకినాడ :** తొండంగి మండలం ఏ.కొత్తపల్లి తూర్పు వీధిలో వైసీపీ శ్రేణులు రెచ్చిపోయారు. గుండాట డబ్బుల పంపకాల్లో వైసీపీలో రెండు వర్గాల మధ్య వివాదం చెలరేగింది. ఘర్షణ తీవ్రస్థాయి చేరడంతో వారికి నచ్చజెప్పేందుకు వెళ్లిన టీడీపీ నేతలపైనే వైసీపీ కార్యకర్తలు తిరిగి దాడి చేశారు. వీరిని ఒక వర్గంగా భావించి బీరు బాటిళ్లు, కర్రలు, రాళ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో టీడీపీకి చెందిన కొంజర్ల గోవిందు, నామాల గోపికి గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఐరాస జల సదస్సుకు పృథ్వీ రామ్‌కు ఆహ్వానం



**హైదరాబాద్ జనవరి17( సమయం న్యూస్)** అంతర్జాతీయస్థాయి జలసదస్సుకు హైదరాబాద్‌కు చెందిన లి"వ్యవసాయ-జల నిపుణుడు" బొమ్మర బోయిన పృథ్వీ రామ్ కు అరుదైన గౌరవం దక్కింది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో పశ్చిమ ఆఫ్రికా దేశమైన సెనగల్ రాజధాని డకార్‌లో ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహించనున్న 'ఐరాస అంతర్జాతీయ జలసదస్సు' లో పాల్గొనాలని ఆయనకు ప్రత్యేక ఆహ్వానం అందింది. నీటి భద్రత, వాతావరణ మార్పులు, వ్యవసాయ రంగ అభివృద్ధిపై పృథ్వీ రామ్ చేస్తున్న విశేష పరిశోధనలను గుర్తించిన ఐక్యరాజ్యసమితి ఈ ఆహ్వానాన్ని పంపింది. ఈ సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న జల వనరుల పరిశోధకులు, ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొని శుభ్రమైన నీరు, పారిశుద్ధ్య సాధనపై చర్చించనున్నారు. ఈ ఏడాది(2026)డిసెంబర్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరగబోయే మరో అంతర్జాతీయ సదస్సుకు ముందస్తు సన్నాహక కార్యక్రమంగా దీనిని నిర్వహిస్తున్నట్లు పృథ్వీ రామ్ తెలిపారు. ఈ ఆహ్వానం దక్కడంపై తెలంగాణ ప్రభుత్వ పెద్దలు ,పలువురు మేధావులు, జలవనరుల నిపుణులు పృథ్వీ రామ్ ను అభినందిస్తున్నారు.

## బీజాపూర్ లో ఎన్‌కౌంటర్

**బీజాపూర్ జనవరి17( సమయం న్యూస్)** ఉత్తర--పశ్చిమ అడవి--పర్వత ప్రాంతాల్లో మావోయిస్టుల ఉనికి సమాచారం మేరకు డీఆర్‌జీ / కోబ్రా / ఎస్‌టీఎఫ్ బలగాలు సర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో 17-01-2026 ఉదయం నుంచి భద్రతా బలగాలు--మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ముఠా స్థలం నుంచి ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలు మరియు ాఖ-47 వంటి ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమికంగా మృతుల్లో ఒకరు ఐఎజ వీ దిలీప్ బెడ్జా అయి ఉండవచ్చని పోలీసులు తెలిపారు. ఆపరేషన్ కొనసాగుతుండగా, పూర్తి వివరాలు అనంతరం వెల్లడిస్తారు.

## పి ఎం విశ్మ కర్మ హాట్ ప్రద్రర్శన

**న్యూ డిల్లీ జనవరి 17( సమయం న్యూస్).** :మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ హాట్--2026 ప్రదర్శనను జనవరి 18 నుంచి 31 వరకు న్యూఢిల్లీలోని డిల్లీ హాట్ (ఐఎన్ఏ) లో నిర్వహించనున్నారు. ఈ ప్రదర్శనను ఎంఎస్ఎంఈ కేంద్ర మంత్రి శ్రీ జితన్ రామ్ మాంఝీ రేపు ప్రారంభించనుండగా, రాష్ట్ర మంత్రి శ్రీమతి శోభా కరంద్లాజే హాజరుకానున్నారు. ఉదయం 10:30 నుంచి రాత్రి 10:00 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 117కిపైగా కళాకారులు పాల్గొని సంప్రదాయ హస్తకళలను ప్రదర్శిస్తారు. "విశ్వకర్మ కా అభియాన్ -- వికసిత్ భారత్ కా నిర్మాణు భావనతో నిర్వహించబడుతోంది. కళాకారులకు మార్కెట్ అవకాశాలు పెంపొందించడం, సంప్రదాయ నైపుణ్యాలను కాపాడడం లక్ష్యంగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ తెలిపింది.

## సంగారెడ్డి లో ఎన్నికలలో పోటీ ప్రచారం కూడా చెయ్యను.

● కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన నిర్ణయం.

**సంగారెడ్డి జనవరి17( సమయం న్యూస్).:** సంగారెడ్డిలో ఇకపై తాను ఎన్నికల్లో పోటీ చేయడమే కాకుండా ప్రచారానికి కూడా దూరంగా ఉంటానని ప్రకటించారు. రాహుల్ గాంధీ సంగారెడ్డికి వచ్చి ప్రచారం చేసినప్పటికీ ఓడించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీని సంగారెడ్డికి పిలిచి అవమానించిన భావన కలిగిందన్నారు. జీవితంలో ఇక సంగారెడ్డిలో ఎమ్మెల్యేగా పోటీ చేయనని స్పష్టం చేశారు. రేపు సం గారెడ్డిలో తన భార్య నిర్మల పోటీ చేసినా తాను ప్రచారానికి రానని తెలిపారు. రాష్ట్రం లోని ఇతర ప్రాంతాల్లో ప్రచారం చేస్తానని, కానీ సంగారెడ్డిలో మాత్రం చేయనని తేల్చి చెప్పారు.

## లాటరీ పద్ధతి ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

● జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం , జనవరి 17: ( సమయం న్యూస్ ) :** లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇంచార్జి కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీకి సంబం ధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సత్తుపల్లి, మధిర, ఏదులాపురం, వైరా, కల్లూరు మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డుల ను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సెక్షన్ డిటి అన్సారీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గోన్నారు.

## ఈనెల 19న ప్రజావాణి రద్దు.

● జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి, జనవరి 17( సమయం న్యూస్).:** ఈ నెల 19వ తేదీ (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య నేడొక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక పనుల్లో జిల్లా అధికారులు నిమగ్నమై ఉన్న నేపథ్యంలో, ఈ నెల 19న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారూ.



జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 32 పార్కును పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు. పార్కులో అక్రమ కట్టడాలను తొలగించాలంటూ ఆదేశాలు.

## కుల్కచర్ల పోలీస్ స్టేషన్ లో పోలీసులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

● వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ ఆదేశాల మేరకు
● ఎస్పీ,మరియు వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన
● ఎస్సై రమేష్ కుమార్,సిబ్బంది



**కుల్కచర్ల మండలం, జనవరి,17(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణను ప్రధాన లక్ష్యంగా చేసుకొని, జిల్లా ఎస్పీ దూరదృష్టి గల ఆలోచన మేరకు ఉచిత ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బంది శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని సంప్రదించగా, సానుకూలంగా స్పందించి అవసరమైన వైద్య సహకారానికి ఆమోదం తెలిపారు. డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు( పి హెచ్ సి)కుల్కచర్ల కు చెందిన వైద్య అధికారి డా. కిరణ్ కుమార్ మరియు ఆయన వైద్య బృందం ఈరోజు ఉదయం కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల నుండి రక్త నమూనాలు సేకరించి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత ఆరోగ్య పరీక్షల కార్యక్రమంలో ఎస్సై రమేష్ కుమార్, వైద్య అధికారి డా. కిరణ్ కుమార్, హెచ్‌సీ అంజిలయ్య, కానిస్టేబుళ్లు రమేష్, ఆంజనేయులు, వెంకటయ్య, భూపాల్ రెడ్డి, మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు మహాదేవి, శ్రీలత, మనిషా, హెూంగార్డులు మొగులయ్య, చంద్రశేఖర్, ప్రవీణ్, అలాగే కుల్కచర్ల పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ నవీన్, స్టాఫ్ నర్స్ ఫాతిమా ప్రత్యేకంగా సేవలందించారు. ఈ కార్యక్రమం వల్ల పోలీసు సిబ్బంది ఎంతో ఆనందం మరియు సంతృప్తి వ్యక్తం చేస్తూ, తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిన జిల్లా ఎస్పీ కి, సహకారం అందించిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు, అలాగే కుల్కచర్ల పీహెచ్‌సీ వైద్యులు మరియు సిబ్బందికి ఎస్సై రమేష్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి ఆరోగ్య సం రక్షణ కార్యక్రమాలు పోలీసు సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు.

## సికింద్రాబాద్ అస్థిత్వాన్ని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది

● సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆగ్రహం.



**సికింద్రాబాద్ జనవరి 17( సమయం న్యూస్) :.** సికింద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు కోసం శనివారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి శాంతి ర్యాలీ కి మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. కాగా ఉదయం నుండే పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి అక్రమ అరెస్టులు చేశారు. దీంతో యువనేత తలసాని సాయి కిరణ్ యాదవ్ నల్ల దుస్తులు ధరించి నల్ల బెలూన్ లతో సికింద్రాబాద్ బచావ్ నినాదాలతో నిరసన తెలుపుతూ వీ+ రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు వెళుతుండగా పోలీసులు అరెస్ట్ చేసి గోషామహల్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తామన్నా అక్రమంగా అరెస్ట్ లు చేసి,144 సెక్షన్, కర్ఫ్యూ అమలులో ఉందా అన్నట్లు వేలాదిమంది పోలీసులు వచ్చి ర్యాలీని అడ్డుకోవడాన్నితీవ్రంగా ఖండి ంచారు. జంటనగరాలు అంటేనే హైదరాబాద్, సికింద్రా బాద్ లు గుర్తింపు ఉందని, అలాంటి సికింద్రాబాద్ చరిత్ర, అస్తిత్వం లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. తమ అస్తిత్వం కోసం పోరాడుతుంటే అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయం అన్నారు. ఈ నెల 5 వ తేదీన ర్యాలీ కి అనుమతి కోరితే ఉద్దేశ పూర్వకంగా శుక్రవారం రాత్రి అనుమతిని రిజెక్ట్ చేశారని చెప్పారు. ర్యాలీకి అనుమతి లేకుంటే ర్యాలీకి ముందురోజు పోలీసు అధికారులు తాము చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించరు కదా అని ప్రశ్నించారు. అరెస్ట్ లతో తమ ఉద్యమం ఆగదని చెప్పారు. ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారని, రెట్టింపు ఉత్సాహంతో ఫిబ్రవరి మొదటి వారంలో పెద్ద ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు,

**వికారాబాద్, జనవరి,17(సమయం న్యూస్) :** తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన Arrive Alive (సురక్షిత ప్రయాణం – క్షేమంగా గమ్యానికి) అవగాహన కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ మార్గదర్శకత్వంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి,వారిలో ట్రాఫిక్ నిబంధనల పట్ల చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను నిర్లక్ష్యం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి పొరపాట్లు ప్రాణంతకమవుతున్నాయని గుర్తుచేశారు. "ాతీతీఐజవ ాశ్రీఐజవ" కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం రోడ్డుపై ప్రయాణించే ప్రతి వ్యక్తి క్షేమంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థులు రేపటి పౌరులని, వారు రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నిబంధనల అమలు కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ఇది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టాలని కోరారు. జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ప్రమాదాల నివారణకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## కోర్టు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుంది

● ప్రజలు సుఖ సంతోషంగా ఉండేందుకు కృషి చేస్తుందని
● హైకోర్టు న్యాయమూర్తి, నారాయణపేట అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అనిల్ కుమార్ జూకంటి

**మక్తల్ జనవరి17( సమయం న్యూస్). :.** శనివారం మక్తల్ లో జూనియర్ సివిల్ జడ్జికం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మరో హైకోర్టు న్యాయమూర్తి మాధవి లత తోపాటు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మక్తల్ యజ్ఞస్థలమని గుడ్ గవర్నెన్స్ ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. నారాయణపేట, మక్తల్ మోడల్ కోడ్ కావాలన్నారు. న్యాయమూర్తి మాధవి లతో మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఉన్నారని కోర్టు అందరికీ న్యాయం చేస్తుందని తెలిపారు. నారాయణపేట జిల్లా శాంతియుతంగా ఉంటుందని కోర్టుకు యువ న్యాయవాదులు రావాలన్నారు. మంచి ప్రాక్టీస్ నేర్చుకోవాలని సాంకేతికంగా ఉపయోగించుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. 2019 ముందు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైన గత రెండు సంవత్సరాలుగా మంత్రి సహాయ సహకారాలతో మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో మెడికల్, కళాశాల ఆసుపత్రి, రూ. 200 కోట్లతో సమీకృత పాఠశాల మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో టాప్ టెన్ లో ఉన్నామని కలెక్టర్ అన్నారు. ఎస్ ఎస్ జి గ్రూపుల సహకారంతో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడంతో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మక్తల్ లో కోర్టు ఏర్పాటు చేయడం పట్ల కోస్గి నారాయణపేట్ మక్తల్ ప్రజలకు మరింత చేరువైందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ సేషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు, నారాయణపేట ఇంచార్జీ ఎస్పీ టి. శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, న్యాయవాదులు దత్తాత్రేయ మక్తల్ ,ఐవయిఖ ప్రకాశ్ రెడ్డి ,న్యాయవాదులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# పరకాల మున్సిపల్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో
- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ల డ్రా తీసిన
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ: 17 జనవరి( సమయం న్యూస్) :** పరకాల మున్సిపల్ కు సంబంధించిన 22 వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో పరకాల మున్సిపల్ పరిధిలోని 22 వార్డు స్థానాలకు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ పద్ధతిన రిజర్వేషన్లకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ డ్రా తీశారు. డ్రా తీసిన వార్డుల రిజర్వేషన్ల జాబితాను కలెక్టర్ ప్రకటించారు. 1వ వార్డు అన్ రిజర్వ్డ్, 2వ వార్డు జనరల్ మహిళ, 3వ వార్డు బీసీ మహిళ, 4వ వార్డు ఎస్సీ మహిళ, 5వ వార్డు బీసీ మహిళ, 6వ వార్డు జనరల్ మహిళ, 7వ వార్డు అన్ రిజర్వుడ్, వార్డు అన్ రిజర్వుడ్, 9వ వార్డు అన్ రిజర్వుడ్, 10వ వార్డు జనరల్ మహిళ, 11 వ వార్డు ఎస్సీ జనరల్, 12వ వార్డు జనరల్ మహిళ, 13వ వార్డు జనరల్ మహిళ, 14వ జనరల్ మహిళ, 15వ వార్డు బీసీ జనరల్, 16వ వార్డు బీసీ జనరల్, 17వ వార్డు ఎస్సీ మహిళా, 18వ వార్డు జనరల్ మహిళ, 19వ వార్డు ఎస్సీ జనరల్, 20వ వార్డు ఎస్టీ జనరల్, 21వ వార్డు ఎస్సీ జనరల్, 22వ వార్డు బీసీ మహిళ కు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య గత రిజర్వేషన్లు, ప్రస్తుత రిజర్వేషన్ల కేటాయింపు గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నెమురుగొమ్ముల రవి, పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ.వి. శ్రీనివాసరావు, ఆర్బి జయంత్ లాల్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రజనీకాంత్, ప్రవీణ్ కుమార్, సయ్యద్ ఫైజుల్లా, రాజు, వెంకట్, నేహాల్, శ్రీనివాస్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా పూర్తి .

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జనవరి 17( సమయం న్యూస్).:** జిల్లా సమీకృత కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సూర్యాపేట, కోదాడ,హుజూర్నగర్,నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీల పరిధిలోని 141 వార్డులకు ఆయన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వార్డుల వారీగా రిజర్వేషన్లు కేటాయించామని గత ఎన్నికల రిజర్వేషన్ , ఎస్ టి, ఎస్ సి, బి సి జనాభా లెక్కలు, రొటేషన్ విధానం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు అష్కారం లేకుండా రాజకీయ పార్టీ ప్రతినిధుల మధ్య రిజర్వేషన్లను పారదర్శకంగా ప్రకటించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే సీతారామారావు,మున్సిపల్ కమిషనర్లు హన్మంతరెడ్డి, రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, ఆశోక్ రెడ్డి, మున్వర్ పాషా, రాజకీయ పార్టీ ప్రతినిధులు,అధికారులు, సిబ్బంది, హాజరయ్యారు.

# సిద్దిపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి



**సిద్దిపేట జనవరి 17( సమయం న్యూస్). :** రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, హుస్నాబాద్, గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మరియు చెర్యాల మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఉదయం ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐడీఓసీ), సిద్దిపేటలోని మినీ కాన్ఫరెన్స్ హాల్జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి అధ్యక్షతన జిల్లాలోని ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి మున్సిపాలిటీలో 50 శాతం స్థానాలను మహిళలకు రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. మహిళా రిజర్వేషన్‌లను డ్రా పద్ధతిలో ఆయా పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మున్సిపల్ రిజర్వేషన్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరిగింది.

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



**వికారాబాద్, జనవరి,17(సమయం న్యూస్) :** శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జిల్లాలోని 4 మునిసిపాలిటీలో గల 100 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...2011 జనాభా ప్రాతిపదికన ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల మేరకు మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లను కేటాయించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో గల 12 వార్డులకు, పరిగి 18, తాండూర్ 36, వికారాబాద్ 34 వార్డులకు సంబంధించి రిజర్వేషన్లను ఎస్సీ,ఎస్టీ, మహిళ రిజర్వేషన్లను లాటరీ ద్వారా కేటాయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, బలరాం నాయక్, వెంకటయ్య, యాదగిరి, స్థానిక సంస్థల ఎన్నికల సూపరింటెండెంట్ లు ఆనందరావు, నందకుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## టాగటోజ్ -- మధుమేహులకు శాస్త్రవేత్తల శుభవార్త

మధుమేహం, ఊబకాయం వంటి సమస్యలతో బాధపడుతున్న కోట్లాది మందికి శాస్త్రవేత్తలు శుభవార్త అందించారు. రక్తంలో గ్లూకోజ్, ఇన్సులిన్ స్థాయిలను పెంచని 'టాగటోజ్ణ అనే సహజ చక్కెరను తక్కువ ఖర్చుతో తయారుచేసే నూతన విధానాన్ని వారు అభివృద్ధి చేశారు.టాగటోజ్ అనేది పండ్లు, పాల ఉత్పత్తుల్లో స్వల్పంగా లభించే సహజ చక్కెర. ఇది సాధారణ పంచదారతో పోలిస్తే సుమారు 90 శాతం వరకు సమానమైన రుచిని కలిగి ఉంటుంది. అయితే కేలరీలు మాత్రం కేవలం 40 శాతం మాత్రమే ఉంటాయి. ముఖ్యంగా, దీన్ని తీసుకున్నా రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగవు. దంత క్షయానికి కూడా ఇది కారణం కాదని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.ఇంతవరకు టాగటోజ్ తయారీ ఖరీదైన ప్రక్రియగా ఉండేది. తాజా పరిశోధనలో శాస్త్రవేత్తలు పాలలో ఉండే 'గెలాక్టోజ్ణను ప్రత్యేక ఎంజైమ్‌ల సహాయంతో తక్కువ ఖర్చుతో టాగటోజ్‌గా మార్చే పద్ధతిని కనుగొన్నారు.

ఈ ఆవిష్కరణతో భవిష్యత్తులో స్వీట్లు, శీతల పానీయాలు, డైట్ ఫుడ్స్‌లో టాగటోజ్ విస్తృతంగా వినియోగించే అవకాశం ఏర్పడింది. చక్కెర వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను తగ్గిస్తూ, రుచిలో రాజీ లేకుండా తీపి పదార్థాలను ఆస్వాదించే దారిని ఈ ఆవిష్కరణ తెరు-స్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## "Arrive Alive" కార్యక్రమం ద్వారా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

- రూరల్ ఎస్సై రాముడు



**నారాయణపేట మండలం, జనవరి,17(సమయం న్యూస్) :** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జజాపూర్ ప్రభుత్వ పాఠశాలలో రూరల్ ఎస్సై రాముడు, AMVI సాయి తేజ రెడ్డి ల ఆధ్వర్యంలో "Arrive Alive" కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై రాముడు మాట్లాడుతూ... రోడ్డు భద్రతపై చిన్నప్పటి నుంచే అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని, మైనర్ విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ చేస్తే చట్టప్రకారం విద్యార్థుల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు కూడా రోడ్డు భద్రత నియమాలు గుర్తు చేయాలని సూచించారు. ఇంట్లో తండ్రి, అన్న లేదా ఇతర పెద్దలు ద్విచక్ర వాహనాలపై బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలి అనే విషయాలను మీరే చెప్పి అమలు చేయించే విధంగా బాధ్యత తీసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలు, భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రాణాలను ఎలా కాపాడుకోవచ్చో వివరించారు. విద్యార్థులు కూడా ఆసక్తిగా పాల్గొని ప్రశ్నలు అడిగి అవగాహన పెంపొందించుకున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా రాబోయే తరంలో రోడ్డు భద్రతపై బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, రూరల్ పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ గా అవకాశం ఇస్తే ప్రజలకు అందుబాటులో ఉంటా



**సమయం న్యూస్ గజ్వేల్ జనవరి 17 :** బీఆర్ఎస్ పార్టీ నాకు బి--ఫారం ఇస్తే, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్‌గా వడియారం అనిలా స్వామి బరిలోకి దిగి ప్రజల తరఫున పోరాడటానికి సిద్ధంగా ఉన్నాను. మాటలకే పరిమితం కాకుండా, పని ద్వారా మార్పు తీసుకురావడమే నా లక్ష్యం. వార్డు ప్రజల సమస్యలే నా అజెండా, అభివృద్ధే నా ధ్యేయం ప్రజల నమ్మకాన్ని బలంగా మార్చి, అవినీతి లేని పాలన, సమాన న్యాయం, వేగవంతమైన వార్డ్ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తాను. పార్టీ ఆదేశాలకు కట్టుబడి, ప్రజల గొంతుగా నిలబడి 1వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాను అని తెలియజేశారు

## కరీంనగర్ ఆరేపల్లిలో భార్యాభర్తల బ్లాక్‌మెయిల్ దందా ఛేదించిన పోలీసులు

**కరీంనగర్ జనవరి 17( సమయం న్యూస్).:** కరీంనగర్ జిల్లా ఆరేపల్లిలో భార్యాభర్తలు కలిసి నిర్వహిస్తున్న అక్రమ బ్లాక్‌మెయిల్ దందాను పోలీసులు ఛేదించారు. అప్పుల నుంచి బయటపడేందుకు సోషల్ మీడియా ద్వారా పురుషులను వలలో పడేసి డబ్బులు దండుకున్నట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం, నిందితురాలు అనేక మందితో పరిచయాలు పెంచుకుని, వారిని గదికి పిలిపించి వ్యక్తిగత వీడియోలు రికార్డు చేసింది. అనంతరం వాటిని ఆధారంగా చేసుకుని బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసులో సుమారు 1500 మంది వరకు బాధితులు ఉండే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ అక్రమ దందా ద్వారా వచ్చిన డబ్బులతో దంపతులు ఆరేపల్లిలో సుమారు రూ.65 లక్షల విలువైన ప్లాట్, ఖరీదైన ఫర్నిచర్, రూ.10 లక్షల విలువైన కారు కొనుగోలు చేసినట్లు గుర్తించారు.

కరీంనగర్‌కు చెందిన ఓ లారీ వ్యాపారిని బ్లాక్‌మెయిల్ చేసి ఇప్పటికే రూ.13 లక్షలు తీసుకున్న నిందితులు, మరో రూ.5 లక్షలు డిమాండ్ చేయడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. డబ్బులు ఇవ్వకుంటే హత్య చేస్తామని, వ్యక్తిగత వీడియోలను కుటుంబ సభ్యులకు పంపుతామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దంపతులను అరెస్ట్ చేసి, వీడియోలు ఉన్న మొబైల్ ఫోన్లు, నగదు, చెక్కులు తదితర ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంకు పుస్తకాల విత్తరణ



**కొత్తగూడెం జనవరి17( సమయం న్యూస్).:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సెంట్రల్ ఆటో వర్క్ షాప్ సూపర్ డెండెంట్ ఇంజనీర్ డిపార్ట్మెంట్లో పనిచేయుచున్న ఆర్ రామ శేషయ్య జిల్లా గ్రంథాలయమునకు ఇంజనీరింగ్ బుక్స్, నీట్ ,ఐఐటి, జేఈఈ సంబంధించిన పుస్తకాలను వితరణగా ఇచ్చారు వారికి గ్రంథాలయం తరఫున గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అభినందించారు ఇలాంటి దాతలు ముందుకు వస్తానే గ్రంథాలయాల పోటీ పరీక్షలవిద్యార్థులకు లాభం చేకూరుతుందని దాతలు ముందుకు రావాలని తెలియజేశారు గ్రంథ పాలకురాలు జి.మణి మృ దుల కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమాల విద్యార్థిని విద్యార్థులు పాఠకులో పాల్గొన్నారు

## ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు


- ఎస్సై వెంకటేశ్వర్లు.
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు



**నారాయణపేట,జనవరి,17(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం నారాయణపేట బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలలో నారాయణపేట పోలీసులు అశోక్, జైపాల్ లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు.పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వ్యవసాయ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ.

- ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట జనవరి17( సమయ్దం న్యూస్).:** తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం (Telangana Agriculture Officers Association) నారాయణపేట జిల్లా మరియు తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్, నారాయణపేట జిల్లా సంఘాల డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నారాయణపేట జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణపేట జిల్లా గౌరవనీయ కలెక్టర్ శ్రీమతి శిక్తా పట్నాయక్ గారు హాజరై డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు మరింత ఉత్తమమైన సేవలు అందించాలని సూచించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని, ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ జాన్ సుధాకర్ గారు, తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం చైర్మన్ శ్రీ నగేశ్ కుమార్ గారు, అధ్యక్షులు శ్రీ రామకృష్ణ గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ సుదర్శన్ గౌడ్ గారు, కోశాధికారి శ్రీమతి హరిత గారు, మరియు తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ మిథున్ చక్రవర్తి గారు, జనరల్ సెక్రటరీ శ్రీ రమేష్ గారు, కోశాధికారి శ్రీ నవీన్ గారు, ఇరు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ...మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు

● జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం జనవరి 17( సమయం న్యూస్).:** శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో...రిజర్వేషన్ ఖరారు ప్రక్రియ ని పారదర్శకం గా కలెక్టర్ నిర్వహించారు జిల్లా లోని జనగాం మున్సిపాలిటీ లోని 30 వార్డు లు,స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ లోని 18 వార్డు ల రిజర్వేషన్ ఖరారు లో భాగం గా....మున్సిపాలిటీ లకు సంబంధించి వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీ ల డెడికేషన్ కమిషన్ ప్రకారం, ఎస్సీ, ఎస్టీ లది 2011 జనాభ లెక్కల ప్రకారం, మహిళ రిజర్వేషన్ ను...జీవో 9 ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారురాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్పష్టం చేసారు ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవో లు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

## భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి.

● శనివారం ఐడీఓసి కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల

● సమక్షంలో నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

**భూపాల పల్లి జనవరి17( సమయం న్యూస్).**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 30 వార్డులకు గాను ఎస్టీ -- 2, ఎస్సీ -- 6, బిసి -- 7, అన్ రిజర్వ్ -- 15 స్థానాలు కేటాయించినట్లు తెలిపారు.అలాగే ఎస్టీ వార్డుల్లో 1 మహిళకు,ఎస్సి వార్డుల్లో 3 మహిళలకు,బిసి కేటాయించిన 7 స్థానాల్లో 3 మహిళలకు,అన్ రిజర్వ్ 15 స్థానాల్లో 8 మహిళలకు రిజర్వేషన్లు కేటాయించినట్లు వివరించారు. రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వీడియో గ్రఫీ మధ్య లాటరీ పద్ధతిలో నిర్వహించామని, ఈ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా మరియు పారదర్శకంగా సాగిందని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాల సదన్ బాలికలను దత్తత ఇచ్చిన కలెక్టర్



**కరీంనగర్ జనవరి17( సమయం న్యూస్).**కరీంనగర్ బాల సదనం నుండి ఇద్దరి పిల్లలను (9సం.లు ఉ 12సం.లు) హైదరాబాద్ కు చెందిన దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గారి చేతుల మీదుగా శనివారం దత్తత ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. అనాథ శిశువుల దత్తత, రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.ఓ దుర్గాన పర్వీన్, సి.డబ్ల్యు.సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, శిశు గృహ మేనేజర్(ఇంచార్జీ) తేజస్విని, రాజ్ కుమార్, బాలసదనం-సూపరింటెండెంట్ సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం ఉద్యమ ఫలితమే

● తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు

● బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్



**తాండూర్ మున్సిపల్, జనవరి, 17(సమయం న్యూస్) :** తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించబడడం పూర్తిగా బీసీ సంఘం చేసిన నిరంతర ఉద్యమాలు, పోరాటాల ఫలితమేనని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, తాండూర్ బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా నేడు వెలువడిన మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ఖరారు ప్రక్రియలో భాగంగా, తాండూర్ మున్సిపల్ చైర్మన్ పదవిని బీసీ (జనరల్)కు కేటాయించడమే కాకుండా, మొత్తం 36 వార్డులకు గాను ఏకంగా 15 వార్డులను బీసీలకు రిజర్వ్ చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఇది బీసీ సంఘం గత కొన్ని సంవత్సరాలుగా సాగించిన ఉద్యమాలు, ప్రభుత్వంపై చేసిన ఒత్తిడి ఫలితమేనని స్పష్టం చేశారు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు కేవలం 18 శాతం రిజర్వేషన్ మాత్రమే ఉన్నప్పటికీ, బీసీ బిడ్డలు సత్తా చాటి 69 సర్పంచ్ స్థానాలు గెలుచుకోవడం బీసీల రాజకీయ శక్తిని నిరూపించిందని రాజ్ కుమార్ గుర్తుచేశారు. అదే క్రమంలో ఇప్పుడు తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ దక్కడం బీసీలకు మరింత ఉత్సాహాన్నిస్తోందన్నారు.వికారాబాద్ జిల్లా నాలుగు నియోజకవర్గాల్లో ఎక్కడా లేనివిధంగా తాండూర్ మున్సిపల్కు అత్యధికంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ కేటాయించారని తెలిపారు. వికారాబాద్ మున్సిపల్లో 34 వార్డులకు గాను కేవలం 8 వార్డులు (23%), కొడంగల్ మున్సిపల్లో 12 వార్డులకు గాను 3 వార్డులు (30%), పరిగి మున్సిపల్లో 18 వార్డులకు గాను 6 వార్డులు (32 శాతం) మాత్రమే బీసీలకు కేటాయించగా, తాండూర్లో మాత్రం బీసీ సంఘం పోరాట ఫలితంగా 42 శాతం రిజర్వేషన్ సాధ్యమైందన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన

--"రోడ్డు భద్రత మన అందరి బాధ్యత"

-- అదనపు డీసీపీ సి. వేణుగోపాల్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 17 :**"Arrive Alive" ప్రచారం మరియు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం--2026లో భాగంగా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేదుకు ట్రాఫిక్ పోలీస్ శాఖ విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా "రోడ్డు భద్రత మన అందరి బాధ్యత" అనే సందేశంతో అదనపు డీసీపీ ట్రాఫిక్--1 సి. వేణుగోపాల్ రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈరోజు టిటిఐ బేగంపేట ఆధ్వర్యంలో రసూల్‌పుర జంక్షన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ హాట్‌స్పాట్‌గా గుర్తించిన ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు డీసీపీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, చట్టపరమైన శిక్షలు, జరిమానాల గురించి వివరించారు.కారు సీట్‌బెల్టుల వినియోగం తప్పనిసరిగా పాటించాలని, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. అలాగే రాంగ్ రూట్ డ్రైవింగ్, రెడ్ సిగ్నల్ జంపింగ్, మైనర్ డ్రైవింగ్, అతివేగం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను మానుకొని సురక్షిత డ్రైవింగ్ విధానాలను అవలంబించాలని ప్రజలను కోరారు.కార్యక్రమానికి హాజరైన ట్రాఫిక్ అడ్మిన్ ఏసీపీ లక్ష్మణ్ మాట్లాడుతూ, బాధ్యతాయుతమైన వాహన నడపడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలకు వివరించారు.ఇన్‌స్పెక్టర్ శ్రీ నాగుల అశోక్ ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు విధించే చట్టపరమైన శిక్షలపై విస్తృత అవగాహన కల్పించారు. విలువైన మానవ ప్రాణాలను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యువత, స్థానిక పెద్దలు, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే TTI బేగంపేట ఎస్‌ఐ రమేష్ బాబు, సిబ్బంది సాయికుమార్, కృష్ణ, ఒక ఎలివేటర్ కంపెనీ సేఫ్టీ మేనేజర్ మహమ్మద్ అబ్దుల్ తబరేజ్ తదితరులు పాల్గొని ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంలో చురుకుగా పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు బకాయి పడిన జీతాలు వెంటనే ఇవ్వాలి

● సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

● కలెక్టర్కు వినతిపత్రం అందజేత



**సమయం న్యూస్ గజ్వేల్ జనవరి 17:** గజ్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్మికులకు, ముంపు గ్రామాల పరిధిలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి పడిన ఆరు నెల జీతాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి లు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. సిఐటియు సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ లో, ముంపు గ్రామాల పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరూ దళిత, బహుజన వర్గాలకు చెందిన వారిని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ పట్టణానికి సేవ చేస్తున్నారని అన్నారు ప్రభుత్వం వివక్ష పాటించకుండా కార్మికులందరికీ న్యాయం జరిగేలా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు పనిచేస్తున్న కార్మికులందరూ గత పది సంవత్సరాలుగా పనిచేస్తున్న రోజువారి కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని అన్నారు. కార్మికులందరూ మున్సిపల్ ని ఆధారం చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారని, ప్రత్యామ్నాయంగా ఆర్థిక వెసులుబాటు లేదని అన్నారు. 10 సంవత్సరాల దాటిన కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం లేదని మున్సిపల్ అవసరం కోసం వారిని వినియోగించుకుంటున్నారు కానీ సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని అన్నారు పది లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.మల్లన్న సాగర్ ముంపు గ్రామాల పరిధి లో పనిచేస్తున్న 33 మంది గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని అన్నారు. గతంలో సిఐటియూ ఒత్తిడి ఫలితంగా వేతనాలు వచ్చిన మరల ఆరు నెలలు బకాయి పెట్టారని అన్నారు. మున్సిపల్ జీఓ ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు అమలు చేయాలని సర్వస్వం కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీ కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తక్షణమే కలెక్టర్ గారు జోక్యం చేసుకొని ముంపు గ్రామాల కార్మికులకు జీతాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో విధులు బహిష్కరించి ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు

# ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యం ఏర్పర్చుకోవాలి

- అడిషనల్ రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జ్ బ్రంగి శ్రీనివాసులు



**చేవెళ్ల, జనవరి 17(సమయం న్యూస్):** ప్రతీ విద్యార్థి జీవితంలో లక్ష్యం ఏర్పర్చుకోవాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ సెషన్ జడ్జ్ బ్రంగి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కేజీఆర్ ఫంక్షన్ హాల్లో శ్రీ చైతన్య జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి నృత్యాలు, ప్రదర్శనలు చేసి అలరించారు. అనంతరం బ్రంగి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యతోనే ఏదైనా సాధించగలమని, నేటి తరంలో చదువు లేనిది ఏమీ చేయలేము ప్రతి విద్యార్థి సమాజంలో ప్రతి దానిపై అవగాహన కలిగి ఉండాలి సూచించారు. విద్యార్థులు నిర్లక్ష్యం, చెడు సహవాసం, బద్ధకం మొదలైనవి విద్యార్థి జీవితాన్ని దెబ్బతీస్తాయి అని అన్నారు. అనంతరం చేవెళ్ల డిటెక్టివ్ సిఐ ఉపేందర్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు తన బిడ్డలు ఒక డాక్టర్ లేదా ఒక పోలీస్ అవ్వాలని ఎంతగానో ఎదురు చూస్తారని ఏదైనా ఒక గవర్నమెంట్ జాబు కొట్టి ఇంటికి వెళితే ఆ ఇల్లు భవిష్యత్తు మార్గానికి వెలిగే శక్తి నీలో ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమానికి..ఎస్సైలు డి.శిరీష , బి శిరీష, ప్రిన్సిపాల్ శేఖర్, కరస్పాండెంట్ శ్రీకాంత్, డైరెక్టర్, మనోహర్ రెడ్డి, శ్రీ రామ రఘుపతి రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సూచనల మేరకు రోడ్డు భద్రతపై వ్యాస రచన పోటీని నిర్వహించిన ఎస్సై పి.శంకర్



**పెద్దముల్ మండలం, జనవరి,17(సమయం న్యూస్):** అధికారుల సూచనల మేరకు పెద్దముల్ పోలీస్ స్టేషన్ ఎస్సై పి.శంకర్ మరియు సిబ్బందితో కలిసి పెద్దేముల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రతపై వ్యాస రచన పోటీని నిర్వయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎయిర్ ఇండియా పైలెట్ గా ఎంపికైన షాబాద్ మండల వాసి

● మరియపురం గ్రామానికి చెందిన కొమ్మారెడ్డి సిరిల్ రెడ్డి



**షాబాద్ ,జనవరి 17:(సమయం న్యూస్ :** షాబాద్ మండలం మరియపురం గ్రామానికి చెందిన కొమ్మారెడ్డి బాలశౌరి రెడ్డి, ఆరోగ్య మేరి ల కుమారుడు సిరిల్ రెడ్డి ఎయిర్ ఇండియా పైలెట్ గా సెలక్ట్ అయ్యారు. షాబాద్ మండలం నుంచి మొదటి పైలెట్ గా ఎంపిక అవ్వడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తన కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని సిరిల్ తల్లిదండ్రులు తెలిపారు. ఎయిర్ ఇండియా పైలెట్ గా సెలెక్ట్ అవ్వడం చాలా సంతోషంగా ఉందని, చేసే ప్రతి పని అంకితభావంతో చేస్తానని పైలెట్ గా ఎంపికైన సిరిల్ రెడ్డి తెలిపారు.

# యాస ప్రకాష్ రెడ్డి స్మారక క్రికెట్ ట్రోఫీ విజేత నవీన్ వారియర్స్

- క్రీడలతో శారీరక...మానసీక వికాసం
- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : మల్లారెడ్డి



**బషీరాబాద్ మండలం, జనవరి,17(సమయం న్యూస్) :** క్రీడలతో శారీరక...మానసీక వికాసం చెందుతాయని దీంతో జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొనేందుకు లక్షాలను ఎంచుకుని విజయాలు సాధించేందుకు దోహదం చేస్తాయనిమహాత్మ జ్యోతిరావు పూలే- అంబేద్కర్ జాతీయ ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత డాక్టర్ యాస మల్లారెడ్డి, సర్పంచ్ ఎడ్ల శ్రీకాంత్ అన్నారు.బషీరాబాద్ మండలం నావాంద్గీ గ్రామంలో యాస ప్రకాష్ రెడ్డి స్మారక,నావాంద్గి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఐక్యతకు, సమైక్యతకు ఎంతో తోడ్పడతాయని చెప్పారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. క్రీడలలో యువతకు ఎంతో భవిత అవకాశాలు ఉంటాయని తెలిపారు. దివంగత ఇండియన్ రైల్వే లోకో పైలట్ యాస ప్రకాష్ రెడ్డి స్మారకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.గ్రామ అభివృద్ధికి రాజకీయాల కతీతంగా కృషి చేస్తామని సర్పంచ్ శ్రీకాంత్ వెల్లడించారు. యాస ప్రకాష్ రెడ్డి పెద్ద మేధావిని ఆయన మార్గంలో నడవాలని సూచించారు. ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సర్పంచ్ శ్రీకాంత్ అన్నారు.

రసవత్తరంగా ఫైనల్ ...ఫైనల్ పోటీ కోసం సర్పంచ్ శ్రీకాంత్ సతీష్ వారియర్స్,నవీన్ వారియర్స్ జట్లకు టాస్ వేసి ప్రారంభించారు.నవీన్ వారియర్స్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన నవీన్ వారియర్స్ నిర్దిష్ట సూపర్ 6 ఓవర్లకు పరుగులు 60 చేయగా తరువాత బ్యాటింగ్ చేసిన సతీష్ వారియర్స్ జట్టు 48 పరుగులు చేసింది.ఇలా యాస ప్రకాష్ రెడ్డి స్మారక,నావాంద్గి ప్రీమియర్ లీగ్ సీజన్ 2 టైటిల్ నవీన్ వారియర్స్ గెలుచుకుంది. క్రీడాకారులు ప్రత్యేక బహుమతులను అందించారు.

కరుణం మల్హరి రావు,గాండ్ల వీరణ్ణ, ప్రతాప్ రెడ్డి ,కొండారెడ్డి ,పీ.రాజేందర్ రెడ్డి,హెచ్ ,రాజేందర్ రెడ్డి,, ఎస్ రవిందర్ రెడ్డి,హెచ్.శ్రీనివాస్ రెడ్డి,హేచ్.మల్లారెడ్డి,యాస చెన్నారెడ్డి, ఎస్. రవిచందర్ రెడ్డి మహంతయ్య,వార్డు సభ్యులు రామకృష్ణ గౌడ్,నరేష్, మొగులప్ప, అన్వర్, నర్సింహా,రాజు,అలాగేహన్మంతు,రమేష్,కిష్టప్ప,బాలప్ప,నిరాహకులు రామకృష్ణ, మహేష్,యాస బిచ్చిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,భార్గవ్ రెడ్డి, అమీర్, గోవర్ధన్ రెడ్డి, రాఘవేంద్ర, రవిందర్,మైమూద్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ నగర అభివృద్ధి పనులు పూర్తి

- మంత్రి తుమ్మల



**ఖమ్మం, జనవరి 17: ( సమయం న్యూస్ )** :పెండింగ్ నగర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి తుమ్మల శనివారం ఖమ్మం 9వ డివిజన్ రోటరీనగర్ లో 35 లక్షలతో 400 మీటర్ల మేరకు నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని కొత్తగా చూసిన వారు చాలా మార్పు వచ్చినట్లు గమనిస్తున్నారని, పారిశుద్ధ్యం చాలా ఇంప్రూవ్ అయిందని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులు మిగిలి ఉన్న 4 నెలల సమయంలో కార్పొరేటర్లు పూర్తి చేయించుకోవాలని మంత్రి సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులను చేస్తున్నామని, మనం చేపట్టే పనులు నాలుగు కాలాల పాటు ఉపయోగపడే విధంగా నాణ్యతతో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో ప్రారంభించిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు స్థానిక కార్పొరేటర్లు బాధ్యత తీసుకోవాలని, నష్టపోతున్న పేదలకు ప్రత్యామ్నాయంగా ఇండ్లు, స్థలాలు ఇస్తామని మంత్రి తెలిపారు. టీ.డీ.ఆర్. విధానం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా అమలు చేసేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. రోడ్డు విస్తరణ వల్ల వ్యాపారాలు పెరుగుతాయని, మన ఆస్తులకు విలువ వస్తుందని అన్నారు. సైడ్ డ్రైయిన్స్ మీద ఫుట్ పాత్ పనులు పూర్తి చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు చేయాలని అన్నారు. నగరంలో చేపట్టిన రోప్ వే, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అన్నారు. లకారం నిర్వహణలో లోపాలు ఉన్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని వీటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 35 లక్షల రూపాయల వ్యయంతో సిసి డ్రైయిన్ నిర్మాణ పనులు చేపట్టామని, వీటితో పాటు అవసరమైన పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. 9వ డివిజన్ లో విద్యుత్ స్తంభాల తరలింపు కోసం ఎన్.పి.డి.సి.ఎల్. కు చెల్లింపులు పూర్తి చేసామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మునిసిపల్ ఇంజనీర్లు, ఎన్పిడిసిఎల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## కోస్గి మున్సిపల్ చైర్మన్ స్థానం జనరల్ కు కేటాయింపు

- ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు...అయోమయంలో ఆశావహులు..
- వార్డుల రిజర్వేషన్ల ప్రకటనతో కొందరిలో నిరుత్సాహం..

**కోస్గి మున్సిపల్, జనవరి,17(సమయం న్యూస్) :** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు కోస్గి మున్సిపల్ లో వివిధ వార్డుల రిజర్వేషన్ల ప్రకటనపై పోటీ చేయాలనుకునే ఆశావహుల కు నిరాశ కలిగించింది. కోస్గి పురపాలక సంఘం లో మొత్తం 16 వార్డులు ఉన్నాయి.వాటిలో మహిళలకు 8 స్థానాలు కేటాయించగా మిగతా వాటిలో జనరల్ స్థానాలుగా ఎన్నికల సంఘం ప్రకటించింది.16 వార్డులలో 2స్థానాలు ఎస్సి లకు,1స్థానంలో ఎస్టీలకు,బీసీలకు 5 స్థానాలు,8స్థానాలను జనరల్ స్థానాలుగా కేటాయించారు. మున్సిపల్ పరిధిలోని వార్డుల వారిగా రిజర్వేషన్లు ఈవిధంగా ఉన్నాయి. 1వ వార్డు( ఎస్సి మహిళ ) 2వ వార్డు (జనరల్ మహిళ )3వ వార్డు(ఎస్సి మహిళ )4వ వార్డు(ఎస్టీ జనరల్) 5వ వార్డు( జనరల్ ) 6వ వార్డు(బీసీ మహిళ) 7వ వార్డు (బీసీ జనరల్) 8వ వార్డు (జనరల్) 9వ వార్డు(బీసీ జనరల్) 10వ వార్డు (జనరల్ మహిళ)11 వ వార్డు (జనరల్ మహిళ) 12 వ వార్డు(బీసీ మహిళ) 13 వ వార్డు(బీసీ మహిళ) 14 వ వార్డు (జనరల్ మహిళ ) 15 వ వార్డు (జనరల్) 16 వ వార్డు (జనరల్ మహిళ) గా రిజర్వేషన్ ప్రక్రియ వెలువడింది.పోటీ చేయాలనుకునే వివిధ పార్టీలకు చెందిన ఆశావహులలో కొంత నిస్తేజం కలిగిస్తే,కొందరిలో ఉత్సాహన్నీ నింపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినిత్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో కీలకమైన కోస్గి మున్సిపల్ స్థానంలో చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే దృష్టి సారించింది.16 వార్డులలో బలమైన అభ్యర్థులను నిలబెట్టి చైర్మన్ పీఠాన్ని సొంతం చేసుకోవాలని ప్రయత్నాలు మొదలుపెట్టారు. గతంలో కోస్గి మున్సిపల్ చైర్మన్ గా బీఆర్ఎస్ పార్టీ నుండి ప్రతినిత్యం ఉండేది.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో చైర్మన్ స్థానాన్ని అధిష్టించాలనే లక్ష్యంతో ఉంది.మరో వైపు బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు కూడా తమ అభ్యర్థులను అన్ని వార్డులలో పోటీలో దింపి అధికార పార్టీకి గట్టి సవాలు విసిరేందుకు సిద్ధమవుతున్నాయి. వార్డుల రిజర్వేషన్ ప్రకటనతో కొందరి నాయకులలో నిరుత్సాహం నెలకొంది. ఏది ఏమైనా కోస్గి మున్సిపాలిటీలో ఎన్నికలు రసవత్తరంగా మరనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.



## జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం

- కోర్టు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుంది-హైకోర్టు న్యాయమూర్తి,
- నారాయణపేట అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అనిల్ కుమార్ జూకంటి

**మక్తల్ మున్సిపల్(మం)జనవరి,17(సమయం న్యూస్) :** కోర్టు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుందని ప్రజలు సుఖ సంతోషంగా ఉండేందుకు కృషి చేస్తుందని హైకోర్టు న్యాయమూర్తి,నారాయణపేట అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అనిల్ కుమార్ జూకంటి అన్నారు. శనివారం మక్తల్ పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మరో హైకోర్టు న్యాయమూర్తి మాధవి లత తోపాటు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ పేట జిల్లా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మక్తల్ యజ్ఞస్థలమని గుడ్ గవర్నెన్స్ ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. నారాయణపేట, మక్తల్ మోడల్ కోడ్ కావాలన్నారు. న్యాయమూర్తి మాధవి లతో మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఉన్నారని కోర్టు అందరికీ న్యాయం చేస్తుందని తెలిపారు.నారాయణపేట జిల్లా శాంతియుతంగా ఉంటుందని కోర్టుకు యువ న్యాయవాదులు రావాలన్నారు. మంచి ప్రాక్టీస్ నేర్చుకోవాలని సాంకేతికంగా ఉపయోగించుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. 2019 ముందు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైన గత రెండు సంవత్సరాలుగా మంత్రి సహాయ సహకారాలతో మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో మెడికల్, కళాశాల ఆసుపత్రి, రూ. 200 కోట్లతో సమీకృత పాఠశాల మంజూరు అయ్యాయని తెలిపారు.అలాగే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో టాప్ టెన్ లో ఉన్నామని కలెక్టర్ అన్నారు. ఎస్ ఎస్ జి గ్రూపుల సహకారంతో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడంతో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.మక్తల్ లో కోర్టు ఏర్పాటు చేయడం పట్ల కోస్గి నారాయణపేట్ మక్తల్ ప్రజలకు మరింత చేరువైందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ సేషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు, నారాయణపేట ఇంచార్జీ ఎస్పీ టి. శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, న్యాయవాదులు దత్తాత్రేయ మక్తల్ దేసాయి ప్రకాశ్ రెడ్డి ,న్యాయవాదులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత




**కొత్తపల్లి మండలం, జనవరి,17(సమయం న్యూస్) :** భూనీడ్ ఓపెన్ టు ఆల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ 2026 మొదటి బహుమతి దాతలు కొత్తపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కావలి సాయిలు, మొదటి వార్డు మెంబెర్స్ నడ్డి రాజు, చిలుక కార్తీక్, రెండవ బహుమతి దాతలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోట్ల మహేందర్ రెడ్డి మరియు భూనీడ్ గ్రామ సర్పంచ్ సవారీ పుష్ప శ్రీనివాస్ ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకటరెడ్డి, వార్డ్ మెంబర్స్, కిషన్ నగర్ సర్పంచ్ ఆర్. ఆంజనేయులు, గ్రామ ప్రజలు యువకులు, పెద్దలు భూనీడ్ గత పది రోజుల నుండి క్రికెట్ క్రికెట్ జాతర కొనసాగింది అందులో భాగంగా ఈరోజు ఫైనల్ మ్యాచ్ భూనీడ్ వర్సెస్ వత్తు గుండ్ల గ్రామాల మధ్య పోటీ నెలకొంది ఈ పోటీలో భూనీడ్ ఘనవిజయం సాధించింది. గెలిచిన జట్టు భూనేడు కు ప్రథమ బహుమతి( విన్నర్) కెప్టెన్ రామకృష్ణ, ఓడిన జట్టు వత్తు గుండ్లకు రన్నర్ బహుమతులు ఇవ్వడం జరిగింది, ఆర్గనైజర్ నాగరాజ్

## సీఎం హామీ మేరకు దర్గా, ఆశుర్ ఖానా ఏర్పాటు, స్మశాన వాటికలలకు ప్రహరీ నిర్మాణం చేపట్టాలి



- ఎస్ ఎం.గౌసన్,కొడంగల్ మైనారిటీ నాయకులు

**కొడంగల్ మున్సిపల్, జనవరి,17(సమయం న్యూస్) :** కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణలో తొలగించిన మహిబూబ్ సుభాని దర్గా, ఆశుర్ ఖానా, స్మశాన వాటికల ప్రహరీ నిర్మాణాలను వెంటనే చేపట్టాలి. ఈ విషయం పై సీఎం రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ లో ముస్లిం, మైనారిటీ లు కలిసిన సందర్భంలో దర్గా యథా స్థానంలో ఏర్పాటుతో పాటు ఆశుర్ ఖానా, స్మశాన వాటికలకు ప్రహరీ నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించినా... పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ నాలుగు నెలలు గడుస్తున్నా.. స్థానిక అధికారుల నిర్లక్ష్యం సరైంది కాదన్నారు. అదే విధంగా ఈ విషయాన్ని స్థానిక నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికీ తీసుకు వెళ్లకుండా కాలయాపన చేస్తున్నారు. ఇప్పటికైనా దర్గా ఏర్పాటు, స్మశాన వాటికలకు ప్రహరీ నిర్మాణాలు చేపట్టని పక్షంలో కొడంగల్ మున్సిపల్ ఎన్నికల్లో ముస్లిం, మైనారిటీ ల సత్తా ఏంటో చూపిస్తామన్నారు.

## మోడల్ టెస్ట్ పేపర్ల పంపిణీ



**ఊట్కూరు మండలం, జనవరి,17(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో టెస్ట్ పేపర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్, ఉట్కూర్ టౌన్ అధ్యక్షుడు ఇస్మాయిల్ పాల్గొని విద్యార్థులకు టెస్ట్ పేపర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఒక ముఖ్యమైన తొలిమెట్టు అని, ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు.జుల్ఫల్ రహ్మత్ మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి సాక్షి స్టడీ మెటీరియల్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

- ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు



**నారాయణపేట, జనవరి,17(సమయం న్యూస్) :** "Arrive Alive' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అని నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ...ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణ నష్టం తీవ్రతను తగ్గించవచ్చని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాలకు ముప్పుగా మారుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.అదేవిధంగా అతివేగం, తప్పు దిశలో వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవిస్తూ, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు పాల్గొని "Arrive Alive" లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు.

# బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ బీసీ మహిళకు అవకాశం

**బాన్సువాడ జనవరి17(సమయం న్యూస్):** బాన్సువాడ మున్సిపాలిటీకి చైర్‌పర్సన్ పదవి బీసీ మహిళకు రిజర్వ్ కావడం ఖరారైంది. ఈ నేపథ్యంలో బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని 19 వార్డుల రిజర్వేషన్లు ప్రకటించబడ్డాయి. ఇందులో 1, 5, 6, 9 వార్డులు జనరల్ మహిళలకు, 2, 15, 19 వార్డులు బీసీ జనరల్‌కు,7,14,17,18 వార్డులు బీసీ మహిళలకు, 4వ వార్డు ఎస్సీ జనరల్‌కు, 8వ వార్డు ఎస్సీ మహిళకు, 10వ వార్డు ఎస్టీకి కేటాయించగా, 3, 11, 12, 13, 16 వార్డులు జనరల్ కేటగిరీగా ప్రకటించారు. రిజర్వేషన్లతో బాన్సువాడలో రాజకీయ సమీకరణాలు మారే అవకాశముండగా, అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా ఈ కేటాయింపులు ఉన్నాయని అధికారులు తెలిపారు.

## కొడంగల్ మున్సిపాలిటీ వార్డు రిజర్వేషన్లు ఖరారు

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**కొడంగల్ మున్సిపల్,జనవరి,17(సమయం న్యూస్) :** కొడంగల్ మున్సిపాలిటీ లో వార్డులకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి.శనివారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ రిజర్వేషన్లను వెల్లడించారు. ఒకటో వార్డు బీసీ(జనరల్),రెండో వార్డు జనరల్ (మహిళ),మూడో వార్డు జనరల్ (మహిళ), నాలుగో వార్డ్ జనరల్, ఐదవ వార్డు ఎస్సీ (మహిళ), ఆరో వార్డు (జనరల్) ,ఏడో వార్డు ఎస్సీ (జనరల్), ఎనిమిదో వార్డు ఎస్టీ (జనరల్), తొమ్మిదవ వార్డు బీసీ (మహిళ), పదో వార్డు బీసీ (జనరల్), 11వ వార్డు జనరల్ (మహిళ) 12వ వార్డు జనరల్( మహిళ)గా కేటాయించరు.

## TDR FTL, బఫర్ జోన్ ఆధారంగా 200 నుంచి 400 శాతం వరకు హక్కులు

**హైదరాబాద్, జనవరి 17 ( సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో చెరువులు, నాలాల అభివృద్ధి పనులలో భాగంగా భూమి కోల్పోతున్న భూ యజమానులకు ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (ɪణ=) ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. చెరువులు, నాలాల నా (ఫుల్ ట్యాంక్ లెవల్) మరియు బఫర్ జోన్ పరిధిలో భూమి ఉండి, సరైన రెవెన్యూ పత్రాలు కలిగిన వారికి ఈ విధానం వర్తించనుంది.HMDA, GHMC, HYDRA, MRDCL సంస్థలు చేపట్టే అభివృద్ధి పనుల కోసం భూమిని ప్రభుత్వానికి అప్పగించిన వారికి ɪణ= అందజేయనున్నారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఖీూ పరిధిలో భూమి కోల్పోతే 200 శాతం, బఫర్ జోన్‌లో భూమి కోల్పోతే 300 శాతం, బఫర్ జోన్ వెలుపల భూమి కోల్పోతే 400 శాతం ɪణ= ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.

కోల్పోయిన భూమికి ప్రత్యామ్నాయంగా ఇచ్చే ఈ ɪణ=లను ఇతర అనుమతించబడిన ప్రాంతాల్లో నిర్మాణ హక్కులుగా వినియోగించుకోవచ్చు లేదా మార్కెట్‌లో విక్రయించుకునే వీలుంటుంది. చెరువులు, నాలాల అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని, భూమి కోల్పోయిన వారికి న్యాయమైన పరిహారం లభిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## నా వంతు సహకారం అందిస్తా

- టీఎన్జీవో కేంద్ర సంఘం డైరీ ఆవిష్కరణ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ రావు



**హైదరాబాద్ జనవరి 17( సమయం న్యూస్).:** ఉద్యోగుల సమస్యల సాధనలో టీఎన్జీవో సంఘం గత ఎనిమిది దశాబ్దాలు ఎనలేని కృషి చేస్తున్నదని తెలంగాణ ఎన్జీవో ల కేంద్ర సంఘం ది 2026 డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ తేదీ: 17.01.2026న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ రావు గారు ప్రకటించారు...టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, ఎస్.ఏం హుస్సేనీ ముజీబ్ ల ఆధ్వర్యంలో టీఎన్జీవో డైరీ క్యాలెండర్ 2026 సమావేశం జరుగగా ముఖ్య అతిథిగా గౌరవ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కే. రామకృష్ణ రావు, , గారి చేతుల మీదగా డైరీ క్యాలెండర్ ఆవిష్కరించబడిన సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ రావు గారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను గ్రౌండ్ లోకి తీసుకెళ్లే బాధ్యత ఉద్యోగులదేదే, ఉద్యోగులు ప్రభుత్వం వేరు వేరు కాదని, సమస్యలు ఉన్నంత వరకు సంఘాలు ఉంటాయని, చిన్న స్థాయిలో పనిచేసే ఉద్యోగి హక్కులకోసం పోరాడే స్వభావం టీఎన్జీవో సంఘానికి ఉన్నదని, మా నాన్న గారు కూడా రైల్వే ఉద్యోగిగా ఎప్పుడూ రైల్వే కార్డు ను జేబులో పెట్టుకుని తిరిగే వారు కనుక సమస్యలను పరిష్కరించుకోవడానికి మీ వెంట ఉంటానని అంశాలవారిగా ఒక్కక్క సమస్యను పరిష్కరించుకుందామని భవిష్యత్ లో అన్ని విధాలుగా మంచి జరగాలని కోరుకుంటూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల క్రమశిక్షణ తో కూడిన భాగస్వామ్యంతోనే జరుగుతుందని మీకు అభినందనలు తెలుపుతున్నాము...అంతకు ముందు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, ఎస్.ఏం హుస్సనీ ముజీభ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన సమస్యలైన పీఆర్సి, పెండింగ్ డీఏ ల విడుదల, పెండింగ్ బిల్లుల మంజూరు, పాత పెన్షన్ విధానం అమలు, హెల్త్ కార్డ్స్ మంజూరు తదితర డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద గౌరవ ముఖ్యమంత్రి, సీ.ఎస్ గారి మీద ఉందని క్రింది స్థాయిలో పని చేస్తున్న ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, పోరాటాలకు పిలుపు ఇవ్వాలని మా మీద తీవ్ర వత్తిడి ఉందని కానీ ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని ప్రతి సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు వివరిస్తున్నారు కనుక దాదాపుగా రెండు ఏండ్లకు పైగా సమస్యలు పరిష్కారం కావడం లేదు కేవలం 3 పెండింగ్ డీఏ లు విడతల వారిగా ఇచ్చినప్పటికీ మళ్ళీ 5 పెండింగ్ డీఏ లు అయ్యాయి కనుక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యత తీసుకుని పరిష్కరించాలని కోరుతున్నాము. టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి ముత్యాల సత్యనారాయణ, నాల్గో తరగతి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి 33 జిల్లా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు కేంద్ర సంఘం నాయకులు పాల్గొన్నారు

## హాట్ ఎయిర్ బెలూన్ ల్యాండింగ్‌పై తప్పుడు ప్రచారం వద్దు

- తెలంగాణ అంతర్జాతీయ హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నిర్వాహకుల వివరణ

**హైదరాబాద్, జనవరి 17( సమయం న్యూస్).** తెలంగాణ అంతర్జాతీయ హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌లో భాగంగా శనివారం ఉదయం జరిగిన బెలూన్ ల్యాండింగ్‌పై మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నిర్వాహకులు ఖండించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.శనివారం ఉదయం మొత్తం 18 హాట్ ఎయిర్ బెలూన్‌లు డీజీసీఏ నిబంధనలకు అనుగుణంగా గాలిలోకి ఎగిరాయి. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారమే ఇవన్నీ సురక్షితంగా ప్రయాణించి నిర్ణీత ప్రాంతాల్లో ల్యాండ్ అయ్యాయి. అయితే, ఒక బెలూన్ చెరువులో దిగిందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని వారు స్పష్టం చేశారు.ఓ బెలూన్ ఉదయం 8 గంటలకు సురక్షితంగా ల్యాండ్ అయిందని.. ప్రయాణికులు ఇద్దరూ క్షేమంగా ఉన్నారని తెలిపారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నట్లుగా బెలూన్ చెరువులో దిగలేదని, అది సాధారణ ల్యాండింగ్ మాత్రమేనని వివరించారు. బెలూన్‌లో ఎలాంటి సాంకేతిక లోపం తలెత్తలేదని, భద్రతాపరమైన ఇబ్బందులు ఎదురుకాలేదని స్పష్టం చేశారు.హాట్ ఎయిర్ బెలూన్‌లకు విమానాల మాదిరిగా రన్‌వేలు, ముందుగా నిర్ణయించిన ల్యాండింగ్ పాయింట్లు ఉండవని, ఇవి గాలి వీచే దిశను బట్టి ప్రయాణిస్తాయని, పైలట్లు తమ అనుభవంతో సురక్షితమైన ఖాళీ ప్రదేశాలను చూసుకుని ల్యాండ్ చేస్తారని వివఅరించారు. ఇది అంతర్జాతీయంగా అమల్లో ఉన్న విధానమే" అని నిర్వాహకులు పేర్కొన్నారు. అనుభవం ఉన్న పైలట్లు, రిజిస్టర్డ్ బెలూన్లతోనే ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని, ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దని వారు కోరారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తొలి అడుగు వేద్దాం

-- పోచారం



**బాన్సువాడ, జనవరి 17(సమయం న్యూస్) :** బాన్సువాడ పట్టణంలోని పాత వీక్లీ మార్కెట్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం శుక్రవారం మహిళా సాధికారతకు ప్రయోగశాలగా మారింది. డ్వాక్రా--మెప్మా మహిళల కోసం నిర్వహించిన స్వయం ఉపాధి అవగాహన సదస్సు ఈసారి ఉపన్యాసాలకే పరిమితం కాకుండా, వంటింటి అవసరాల ఉత్పత్తులను యంత్రాల ద్వారా తయారు చేసి, వాటిని ఎలా మార్కెటింగ్ చేయాలో ప్రత్యక్షంగా చూపించే కార్యాచరణాత్మక ప్రదర్శనగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు లు ఈ నమూనాను గ్రామీణ మహిళల ఆర్థిక భవిష్యత్తుకు కీలక మార్గంగా అభివర్ణించారు.కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది వంటింట్లో రోజూ ఉపయోగించే ఉత్పత్తుల తయారీ. హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన ఆధునిక ఫుడ్ ప్రాసెసింగ్ యంత్రాల ద్వారా పిండి, మసాలా పొడులు, కారం, ధనియాల పొడి, పసుపు పొడి, గరం మసాలా, చట్నీ పొడులు, ఇడ్లీ పిండి, దోసె పిండి, ప్యాకేజ్డ్ వంట పదార్థాలు ఎలా తయారవుతాయో నిపుణులు చేసి చూపించారు. మహిళలు స్వయంగా యంత్రాలను పరిశీలించి, ఉత్పత్తి నాణ్యత, ప్యాకేజింగ్ విధానం, నిల్వ కాలం గురించి సందేహాలు అడిగి తెలుసుకున్నారు. ఇది కేవలం సాంకేతిక ప్రదర్శన కాదని, మహిళల రోజువారీ జీవితంతో నేరుగా అనుసంధానమైన ఉపాధి నమూనా అని పోచారం తెలిపారు.తన ప్రసంగంలో పోచారం ఉత్పత్తి తయారీతో పాటు మార్కెటింగ్‌నే అసలైన గేమ్ ఛేంజర్ అని స్పష్టంగా సూచించారు. మహిళలు కేవలం తయారీదారులుగానే మిగలకుండా, తమ ఉత్పత్తులకు ప్రత్యేక బ్రాండ్ పేరుతో మార్కెట్‌లోకి వెళ్లాలని అన్నారు. స్థానికంగా "బాన్సువాడ బ్రాండు పేరుతో వంట ఉత్పత్తులను తయారు చేస్తే విశ్వసనీయత పెరుగుతుందని వివరించారు. నాణ్యత, పరిశుభ్రత, రుచిని స్థిరంగా కొనసాగిస్తే వినియోగదారుల నమ్మకం దక్కుతుందని తెలిపారు.మార్కెటింగ్ విషయంలో పోచారం స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మొదట గ్రామ స్థాయిలో వారపు సంతలు, రేషన్ షాపులు, అంగన్‌వాడీలు, స్కూళ్లు, స్థానిక కిరాణా దుకాణాల ద్వారా అమ్మకాలు ప్రారంభించాలని సూచించారు. ఆ తరువాత మండల, జిల్లా స్థాయికి విస్తరించి, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లతో అనుసంధానం చేయాలని తెలిపారు. ఞ= కోడ్ ఉన్న ప్యాకేజింగ్, తయారీ తేదీ, గడువు తేదీ, మహిళా సంఘం పేరు స్పష్టంగా ఉండాలని అన్నారు. ఆకర్షణీయమైన ప్యాకేజింగ్ అమ్మకాలను పెంచుతుందని వివరించారు.

పోచారం ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, వంటింటి ఉత్పత్తులను కేవలం అమ్మకానికి కాకుండా విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చాలని సూచించారు. ఉదాహరణకు, సాధారణ కారం పొడికి బదులుగా "ఆర్గానిక్ కారం", "హోమ్‌మేడ్ స్పైస్ మిక్స్", "మిల్లెట్ ఆధారిత పిండి" లాంటి ఉత్పత్తులు తయారు చేస్తే మంచి ధర లభిస్తుందని తెలిపారు. మిల్లెట్ పిండులు, జొన్న రవ్వ, సజ్జ రవ్వ, రాగి పిండి వంటి ఆరోగ్య ఉత్పత్తులకు మార్కెట్ డిమాండ్ పెరుగుతోందని అన్నారు.మార్కెట్ అనుసంధానం లేకుండా ఉత్పత్తికి విలువ ఉండదని పోచారం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహిళా సంఘాలకు బల్క్ ఆర్డర్లు, ప్రభుత్వ క్యాంటీన్లు, పాఠశాల మధ్యాహ్న భోజనం సరఫరా, హాస్టళ్ల సరఫరా వంటి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ క్యాంటీన్లకు అవసరమైన మసాలా పొడులు, పిండులు, చట్నీలు స్థానిక డ్వాక్రా సంఘాల నుంచే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బ్యాంకు రుణాలు, మార్కెటింగ్ సహాయం, బ్రాండింగ్, లేబెలింగ్,అనుమతులు పొందడంలో ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని పోచారం తెలిపారు. చిన్న యూనిట్లను క్లస్టర్లుగా ఏర్పాటుచేసి, ఉమ్మడి బ్రాండ్‌తో పెద్ద మార్కెట్‌ను చేరుకోవాలని సూచించారు. ఉత్పత్తి నాణ్యతను కాపాడితేనే దీర్ఘకాల విజయం సాధ్యమని అన్నారు.సమావేశం ముగింపులో పోచారం ఆశాభావం వ్యక్తం చేస్తూ, వంటింటి ఉత్పత్తుల తయారీ--మార్కెటింగ్ నమూనా బాన్సువాడ మహిళలను స్వయం సంపాదకులుగా మార్చుతుందని అన్నారు. మహిళలు సంపాదిస్తే కుటుంబం బలపడుతుందని, కుటుంబం బలపడితే గ్రామం బలపడుతుందని, గ్రామం బలపడితే రాష్ట్రం బలపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం బాన్సువాడకే పరిమితం కాకుండా తెలంగాణ అంతటా అమలవ్వాలని పాల్గొన్నవారు అభిప్రాయం వ్యక్తం చేశారు. వంటింటి ఉత్పత్తుల ఆధారంగా నిర్మించిన ఈ ఉపాధి నమూనా గ్రామీణ మహిళల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకువస్తుందని విశ్లేషకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రీల్స్‌లో హడావుడి.. రియాలిటీలో గారడీ!

- లక్కీడ్రాల ఇన్‌ఫ్లుయెన్సర్లకు సజ్జనర్ వార్నింగ్
- సెలబ్రిటీలైనా, సోషల్ మీడియా స్టార్లైనా ఉపేక్షించేది లేదు
- ప్రైజ్ చిట్స్ చట్టం కింద కఠిన చర్యలు తప్పవు

**హైదరాబాద్ జనవరి 17( సమయం న్యూస్). :** సోషల్ మీడియా క్రేజ్‌ను పెట్టుబడిగా మార్చుకుని, 'లక్కీ డ్రాల' పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ఇన్‌ఫ్లుయెన్సర్లపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజల నుంచి డబ్బు దండుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు శనివారం 'ఎక్స్' (ట్విటర్) వేదికగా ఆయన స్పందించారు.గతంలో బెట్టింగ్ యాప్‌లను ప్రచారం చేసిన కొందరు, ఆ అక్రమ దందాకు అడ్డుకట్ట పడటంతో ఇప్పుడు 'లక్కీ డ్రాల' అవతారమెత్తారని సీపీ ధ్వజమెత్తారు. కార్లు, ఖరీదైన బైకులు, ఇళ్లు, డీజే సెట్లు బహుమతులుగా ఇస్తామంటూ ప్రజలకు ఎర వేసి, నిలువునా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రీల్స్‌లో ఆర్భాటపు ప్రచారాలు చేస్తూ, వాస్తవంలో మోసాలకు పాల్పడుతున్న పలువురు ఇన్‌ఫ్లుయెన్సర్ల వీడియోలను సజ్జనర్ 'ఎక్స్'లో షేర్ చేశారు.

ఇలాంటి మోసాలకు పాల్పడే వారిపై 'ద ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ బ్యానింగ్ యాక్ట్ – 1978' (The Prize Chits and Money Circulation Schemes Banning Act-1978) కింద కేసులు నమోదు చేస్తామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో వారు సినిమా సెలబ్రిటీలైనా, సోషల్ మీడియా స్టార్లైనా సరే.. చట్టపరమైన చర్యల నుంచి ఎవరూ తప్పించుకోలేరని తేల్చి చెప్పారు.లక్కీ డ్రాల పేరుతో ఎవరైనా మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని ప్రజలను సీపీ కోరారు. ఇందుకోసం డయల్ 100కు గానీ, హైదరాబాద్ సిటీ పోలీస్ వాట్సాప్ నెంబర్ 94906 16555 కు గానీ వివరాలు పంపించాలని సూచించారు. లేదా స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రలోభాలకు గురిచేసే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పోరాటాన్ని ఆపేది లేదు.

- లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ స్పష్టం



**సికింద్రాబాద్ జనవరి17( సమయం న్యూస్) :** సికింద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నల్ల జెండాలు చేతబూని, మెడలో నల్ల కండువాలు వేసుకొని మోండా మార్కెట్ నుండి బాటా, జనరల్ బజార్ మీదుగా వీ+ రోడ్ లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు చేరుకొని అక్కడ కొద్దిసేపు బైఠాయించారు. అక్కడ కు చేరుకున్న పోలీసులు మీ ర్యాలీకి అనుమతి లేదంటూ అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ తో పాటు మిగిలిన వారిని అరెస్ట్ చేసి రాంగోపాల్ పేట పోలీసు స్టేషన్ కు తరలించారు. అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ పోలీసు స్టేషన్ లో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ లష్కర్ జిల్లా ఏర్పాటు చేయాలని రెండు సంవత్సరాల నుండి పోరాడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఒకటి, 4 నియోజకవర్గాలకు కూడా జిల్లాలు ఉన్నాయని, ఈ విషయాన్ని ఇటీవల అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించారని గుర్తు చేశారు. అలాంటిది 14 నియోజకవర్గాలకు హైదరాబాద్ ఒక్కటే జిల్లా ఉన్నందున సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలతో లష్కర్ జిల్లా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఈ ప్రాంతం నుండి వీూ గా ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఈ ప్రాంతానికే చెందిన ప్రస్తుత హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయలకు విజ్ఞాపనలను అందజేసినట్లు వివరించారు. కాగా ఇటీవల +ఎవీజ ని డీ లిమిటేషన్ లో భాగంగా ప్రభుత్వం వరకు విస్తరించి 300 డివిజన్ కు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే 300 డివిజన్ లను మూడు కార్పోరేషన్ లుగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. మూడు కార్పోరేషన్ లలో 220 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సికింద్రాబాద్ పేరు, ఈ ప్రాంత అస్థిత్వాన్ని దెబ్బ తీసే విధంగా ప్రభుత్వం కుట్రలు చేస్తుందని చెప్పారు. +ఎవీజ ఏర్పాటుకు ముందు సికింద్రాబాద్ ప్రత్యేక మున్సిపాలిటీ గా ఉన్నదని ఆయన గుర్తు చేశారు. సికింద్రాబాద్ పేరుతోనే మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ కు ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని వివరించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు అందరికీ తమ ఉద్యమానికి మద్దతు తెలపాలని ఇటీవల లేఖలు కూడా పంపినట్లు వివరించారు. ఈ ఉద్యమం రోజు రోజుకు మరింత ఉధృతం అవుతుందని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ ను తాము ఏమి చేయలేదని చెప్పారని, ముఖ్యమంత్రి చెప్పింది పూర్తిగా అసత్యం అని అన్నారు. సికింద్రాబాద్ పరిధిలోని పోలీసు సర్కిల్స్, +ఎవీజ లోని కొన్ని డివిజన్ లను మల్కాజిగిరి పరిధిలోని జోన్ లలో చేర్చారని, ఇప్పటికే కార్యకలాపాలు కూడా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంత చరిత్ర, అస్తిత్వం రక్షించబడాలంటే సికింద్రాబాద్ కార్పోరేషన్ ఏర్పాటు తోనే సాధ్యం అన్నారు. దీనికోసం ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందుకు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి శాంతి ర్యాలీకి పిలుపునిచ్చారని చెప్పారు. ర్యాలీకి పోలీసు శాఖ అనుమతి కోసం ఈ నెల 5 వ తేదీన హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ లో దరఖాస్తు చేస్తే మా పరిధిలో కాదంటూ మల్కాజిగిరి కమిషనరేట్ కు తమ దరఖాస్తు పంపారని, అక్కడ మా పరిధి కాదంటూ సికింద్రాబాద్ ఐజూ కి ఇలా అధికారులే కన్ఫ్యూజన్ కి గురై నారని వివరించారు. శుక్రవారం రోజు కూడా తాము ర్యాలీ నిర్వహించే ప్రాంతాలను పోలీసు అధికారులు పరిశీలించారని చెప్పారు. కాగా శుక్రవారం రాత్రి తమ ర్యాలీకి అనుమతి నిరాకరిస్తూ వాట్సాఫ్ ద్వారా సమాచారం ఇచ్చారని తెలిపారు. అక్రమ అరెస్ట్ లతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని, అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించి అనుమతులు తెచ్చుకొని భారీ ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. అక్రమ అరెస్ట్ లతో పోరాటం ఆగదని చెప్పారు. చేపట్టిన ర్యాలీకి హాజరై మద్దతు తెలిపిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట మోండా డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, శ్రీహరి, నాగులు, కె.కిషోర్ కుమార్, కొండాపురం మహేష్ యాదవ్, ఆరీఫ్, నాగలక్ష్మి, అమర్, జగదీష్, సత్యనారాయణ, మహేశ్వర్ రెడ్డి, పాండు యాదవ్, లోకనాథం ఉన్నారు.



## భక్తి పారవశ్యంలో మునిగిపోయిన స్టార్ క్రికెటర్లు

భారత్, న్యూజిలాండ్ మధ్య జరగనున్న నిర్ణయాత్మకమైన మూడో వన్డే కోసం టీమిండియా ఇప్పటికే ఇండోర్ చేరుకుంది. సిరీస్ 1-1 తో సమానంగా ఉండటంతో, గెలుపు గుర్రం ఎక్కాలనే కసితో ఆటగాళ్లు ఉన్నారు. అయితే మైదానంలో చెమటోడ్చడమే కాకుండా, దైవబలం కోసం టీమిండియా స్టార్ ప్లేయర్లు ఇప్పుడు ఆధ్యాత్మిక బాట పట్టారు. ఇండోర్‌కు అతి సమీపంలో ఉన్న ఉజ్జయినిలోని మహాకాళేశ్వర జ్యోతిర్లింగాన్ని విరాట్ కోహ్లీ, కుల్దీప్ యాదవ్ శనివారం తెల్లవారుజామున సందర్శించుకున్నారు. భారత క్రికెట్ జట్టులో ఇప్పుడు ఆధ్యాత్మిక ధోరణి బాగా కనిపిస్తోంది. కీలకమైన మ్యాచ్‌లకు ముందు ఆటగాళ్లు ఉజ్జయిని మహాకాళుడిని దర్శించుకోవడం ఒక ఆనవాయితీగా మారింది. శనివారం తెల్లవారుజామున 4 గంటలకు జరిగే అత్యంత పవిత్రమైన భస్మ హారతిలో విరాట్ కోహ్లీ, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ పాల్గొన్నారు. సుమారు రెండు గంటల పాటు ఆలయ ప్రాంగణంలోనే గడిపిన వీరు, నంది హాల్‌లో కూర్చుని పరమశివుని నామస్మరణలో మునిగిపోయారు. గర్భాలయ చౌకట్ నుంచి స్వామివారిని దర్శించుకుని జలాభిషేకం చేశారు. ఆలయ కమిటీ వారికి స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని బహుకరించింది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఉజ్జయిని మహాకాళేశ్వరాలయం అత్యంత విశిష్టమైనది. ఇది దక్షిణాభిముఖ జ్యోతిర్లింగం కావడం దీని ప్రత్యేకత. ఇక్కడ జరిగే భస్మ హారతి ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలో పూజలు చేస్తే అకాల మృత్యు భయం తొలగిపోతుందని, తలపెట్టిన కార్యాల్లో విజయం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. అందుకే కేవలం క్రికెటర్లే కాదు, బాలీవుడ్ సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు తమ కెరీర్‌లో కష్టకాలం ఎదురైనప్పుడు లేదా పెద్ద విజయాలు సాధించినప్పుడు ఇక్కడికి వస్తుంటారు. కెఎల్ రాహుల్, గౌతమ్ గంభీర్ కూడా నిన్ననే ఈ ఆలయాన్ని సందర్శించడం విశేషం

## బంగ్లాదేశ్ సారథికి ఆయుశ్ మాత్రే నో షేక్‌హ్యాండ్

అండర్ 19 వరల్డ్‌కప్‌లో భాగంగా బులవాయో వేదికగా భారత్ - బంగ్లాదేశ్ యువ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన టీమ్ఇండియా తొలుత బ్యాటింగ్‌కు దిగింది. అయితే అంతకుముందు మైదానంలో అసక్తికర సంఘటన జరిగింది. టాస్ సమయంలో భారత్ కెప్టెన్ ఆయుశ్ మాత్రే, బంగ్లాదేశ్ సారథికి షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు! ప్రస్తుతం క్రీడావర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.ప్రస్తుతం భారత్- బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బంగ్లాలో హిందువులపై దాడుల నేపథ్యంలో ఆ దేశంలో దౌత్య సంబంధాలు దెబ్బ తిన్నాయి. ఈ కాంట్రవర్సీ క్రికెట్‌దాకా వచ్చింది. దీంతో ఇరుదేశాల మధ్య వివాదం రోజురోజుకూ ముదురుతోంది. ఈ క్రమంలో తాజా మ్యాచ్‌లో టాస్ సమయంలో బంగ్లా కెప్టెన్ జవేద్ అబ్రార్‌తో టీమ్ఇండియా కెప్టెన్ ఆయుశ్ మాత్రే షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు. దీంతో ఇది క్రీడావర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. అయితే దీనిపై అటు బంగ్లాగానీ, భారత్‌గానీ అధికారికంగా స్పందించలేదు. బంగ్లాలో హిందువులపై దాడుల నేపథ్యంలో ఆ దేశ పేస్ బౌలర్ ముస్తాఫిజుర్‌ను బీసీసీఐ ఐపీఎల్ నుంచి తప్పించింది. బోర్డు ఆదేశాల మేరకు వేలంలో ముస్తాఫిజుర్‌ను కొనుగోలు చేసిన కోల్‌కతా ఫ్రాంచైజీ అతడిని జట్టులోంచి రిలీజ్ చేసింది. దీంతో ప్రతి చర్యగా వచ్చే నెలలో భారత్ వేదికగా జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌లో ఆడేందుకు బంగ్లాదేశ్ జట్టును ఇక్కడికి పంపేందుకు బీసీబీ నిరాకరిస్తోంది. భారత్‌లో కాకుండా శ్రీలంకలో తమ మ్యాచ్‌లు ఆడేలా రీ షెడ్యూల్ చేయాలని ఇటీవల ఐసీసీకి విజ్ఞప్తి చేసింది. దీనిపై సస్పెన్స్ ఇంకా కొనసాగుతోంది. అయితే ఈ వ్యవహారంపై ఐసీసీ ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.గతేడాది పహల్గామ్? ఉగ్రగాడికి నిరసనగా ఆసియా కప్?లో భారత సీనియర్ క్రికెటర్లు పాకిస్థాన్?తో కరచాలనం చేయలేదు. ఆ టోర్నీలో పాక్?తో మూడుసార్లు భారత్ తలపడగా, మూడుసార్లు కూడా మన ప్లేయర్లు దాయాది జట్టు ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. ఫైనల్‌లో నెగ్గిన తర్వాత కూడా పాకిస్థాన్?కు చెందిన మోసిన్ నఖ్వీ చేతిలమీదుగా ట్రోఫీని అందుకునేందుకు టీమ్ఇండియా నిరాకరించింది. దీంతో నఖ్వీ ఈ ట్రోఫీని తనతోపాటు తీసుకెళ్లాడు. ఆ ట్రోఫీ ఇంకా భారత్?కు అందలేదు. ప్రస్తుతం దీనిపై కూడా కాంట్రవర్సీ నడుస్తోంది. 2025 మహిళల వన్డే వరల్డ్?కప్?లో భారత్- పాకిస్థాన్ మధ్య మ్యాచ్?లోనూ ఇదే పునరావృతం అయ్యింది. పురుషుల క్రికెట్?లోలాగే మహిళలు కూడా పాకిస్థాన్ క్రికెటర్లకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. టాస్ సమయంలోగానీ, మ్యాచ్? ముగిసిన తర్వాతగానీ టీమ్ఇండియా ప్లేయర్లు పాకిస్థాన్ క్రీడాకారిణులతో కరచాలనం చేయలేదు. ఇదే పాలసీని ఇప్పుడు యువ భారత జట్టు కూడా కొనసాగించింది.తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 48.4 ఓవర్లలో 238 పరుగులకు ఆలౌటైంది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 49 ఓవర్లకు కుదించారు. అభిజ్ఞాన్ కుందు (80; 112 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), వైభవ్ సూర్యవంశీ (72; 67 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించారు. కనిష్క్ చౌహాన్ (28) ఫర్వాలేదనిపించాడు. ఆయుష్ మాత్రే (6), వేదాంత్ త్రివేది (0) నిరాశపర్చడంతో ఆరంభంలోనే భారత్ 12 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. బంగ్లాదేశ్ బౌలర్లలో ఫహద్ 5, ఇక్బాల్ 2, హకీమ్ తమీమ్ 2, పావెజ్ జిబోన్ ఒక వికెట్ పడగొట్టారు.

# చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లకు గ్రీన్ సిగ్నల్

## కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం కీలక ప్రకటన



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్?కు కిక్కిచ్చే న్యూస్. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఇంటర్నేషనల్, ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ బోర్డుకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ మేరకు అనుమతి లభించినట్లు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం శనివారం ప్రకటించింది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు సూచించిన నిర్దిష్ట నిబంధనలు, షరతులకు అనుగుణంగానే చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణ ఉంటుందని తెలిపింది. 'ఇంటర్నేషనల్, ఐపీఎల్ మ్యాచ్‌లను నిర్వహించడానికి కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌కు హోం శాఖ, కర్ణాటక ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని ప్రకటించడానికి మేం సంతోషిస్తున్నాం' అని కర్ణాటక రాష్ట్ర క్రికెట్ బోర్డు ఓ ప్రకటనలో పేర్కొంది. దీంతో 2026 ఐపీఎల్?లో ఆర్సీబీ హోం గ్రౌండ్ మ్యాచ్?లు చిన్నస్వామిలోనే నిర్వహించనున్నారు. ఈ వార్తతో ఆర్సీబీ ఫ్యాన్స్?లో జోష్ నిండినట్లైంది.కాగా, 2025 ఐపీఎల్?లో ఆర్సీబీ ఛాంపియన్‌గా నిలవడంతో జూన్ 04న చిన్నస్వామి స్టేడియంలో సక్సెస్ సంబరాలు నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు ఊహించిన దానికంటే అధికంగా అభిమానులు రావడంతో స్టేడియం బయట తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో ఘటనలో 11 మంది మృతి చెందారు. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. దీంతో ఈ ఘటనపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జాన్ మైకెల్ డి.కున్హా నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం జ్యుడిషియల్ కమిషన్ వేసింది.చిన్నస్వామి స్టేడియం మ్యాచ్‌ల నిర్వహణకు సురక్షితం కాదని ఈ కమిషన్ తేల్చింది. దీంతో ఆ తర్వాత ఈ స్టేడియంలో నిర్వహించేందుకు షెడ్యూల్ చేసిన అన్ని మ్యాచ్?లను షిఫ్ట్ చేశారు. తర్వాత కర్ణాటక డొమెస్టిక్ మహారాజా ట్రోఫీని కూడా ఆగస్టులో మైసూరుకు తరలించారు. ఆ తర్వాత మహిళల వన్డే వరల్డ్?కప్?లోనూ చిన్నస్వామిలో కొన్ని మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా, వాటిని వేరే వేదికలకు మార్చారు. విజయ్ హజారే ట్రోఫీలోని మ్యాచ్?లు కూడా ఇక్కడ జరగాల్సి ఉండగా, అనుమతి లేకపోవడంతో ఆ మ్యాచ్?లను బీసీసీఐ ఎక్స్?లెన్స్?కు తరలించారు. అయితే ఇప్పుడు కొన్ని షరతులతో మ్యాచ్‌లు నిర్వహించుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ఫ్యాన్స్?కు కచ్చితంగా ఆనందాన్ని ఇస్తుంది. కాగా, 2026 ఐపీఎల్ మార్చి 26 నుంచి ప్రారంభం కానుంది.



## చిత్తుగా ఓడిన ముంబై ఇండియన్స్!

వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్)2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్‌కు మరో ఘోర పరాజయం ఎదురైంది. యూపీ వారియర్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన ముంబై ఇండియన్స్ 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. యూపీ కెప్టెన్ మెగ్‌లాన్నింగ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ముంబై పతనాన్ని శాసించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూపీ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 187 పరుగులు చేసింది. మెగ్ లాన్నింగ్(45 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లతో 70), ఫోబే లిట్చ్‌ఫీల్డ్(37 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించారు. ముంబై బౌలర్లలో నాట్ సివర్ బ్రంట్ రెండు వికెట్లు తీయగా.. అమెలియా కేర్ మూడు వికెట్లు పడగొట్టింది. నికోలా కేరీ, హీలీ మాథ్యూస్, అమన్‌జోత్ కౌర్ తలో వికెట్ తీసారు. అనంతరం ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 165 పరుగులే చేసి ఓటమిపాలైంది. అమెలియా కేర్(28 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 49 నాటౌట్), అమన్‌జోత్ కౌర్(24 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 41 నాటౌట్) పోరాడినా ఫలితం లేకపోయింది. భారత బౌలర్లో శిఖా పాండే(2/30) రెండు వికెట్లు తీయగా.. క్రాంతి గౌడ్, సోఫీ ఎక్లెస్టోన్, దీప్తి శర్మ, చోలే ట్రయాన్ తలో వికెట్ తీసారు. లక్ష్యచేధనలో ముంబై బ్యాటర్లు తేలిపోయారు. ఓపెనర్లు హీలీ మాథ్యూస్(13), సజీవన్ సజన(10) నిరాశపర్చారు. దాంతో ముంబై పవర్ ప్లేలో 2 వికెట్లకు 38 పరుగులే చేసింది. ఆ వెంటనే నాట్ సివర్ బ్రంట్‌ను శిఖా పాండే పెవిలియన్ చేర్చింది. నికోలా కేరిని దీప్తి శర్మ ఔట్ చేయగా.. హర్మన్‌ప్రీత్ కౌర్(18) ట్రయన్ వెనక్కి పంపింది. దాంతో ముంబై 69 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో అమెలియా కేర్, అమన్‌జోత్ కౌర్ పోరాడారు. కానీ ఛేజింగ్ రన్‌రేట్ ఎక్కువగా ఉండటంతో ముంబైకి ఓటమి తప్పలేదు. ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన ముంబైకి ఇది మూడో పరాజయం. రెండు సార్లు యూపీ వారియర్స్ చేతిలోనే ఓడటం గమనార్హం.

## యువరాజ్, లారా నా ఆల్‌టైమ్ ఫేవరేట్ క్రికెటర్లు

### టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ



టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తన ఫేవరేట్ క్రికెటర్ ఎవరో చెప్పాడు. టీమిండియా క్రికెట్ దిగ్గజాలైన సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల పేర్లు కాకుండా ఇతర పేర్లు చెప్పడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. అంతేకాకుండా ఒకరి పేరు కాకుండా ఈ 14 ఏళ్ల కుర్రాడు ఇద్దరు ఆటగాళ్లు తన ఆల్‌టైమ్ ఫేవరేట్ అని పేర్కొన్నాడు. ఇందులో ఒకరు భారత ఆటగాడు ఉండగా.. మరొకరు విదేశీ ప్లేయర్ ఉన్నాడు. ఐసీసీ అండర్ 19 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ ఈ విషయాన్ని వెల్లడించాడు. టోర్నీ నిబంధనల ప్రకారం ప్రతీ ప్లేయర్ తమను తాము పరిచయం చేసుకోవాల్సి ఉంటుంది. తమ బ్యాటింగ్, బౌలింగ్ శైలితో పాటు ఫేవరేట్ క్రికెటర్ల పేరు చెప్పాలి. అంతేకాకుండా బ్యాటర్లు అయితే తమ ఫేవరేట్ షాట్, బౌలర్లు అయితే తమ ఫేవరేట్ బాల్ ఏంటో తెలియజేయాలి. ఇందుకు సంబంధించిన వీడియోలను ప్రతీ మ్యాచ్‌అబశ్రీశ్రీలో ప్లే చేస్తుంటారు. బ్యాటింగ్‌కు వచ్చిన తర్వాత బ్యాటర్ల వీడియోలు.. బౌలింగ్ చేస్తున్న బౌలర్ల వీడియోలను చూపిస్తారు. ఈ క్రమంలోనే వైభవ్ సూర్యవంశీ తన ఫేవరేట్ ప్లేయర్ల పేర్లు వెల్లడించాడు. టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్, వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం బ్రియాన్ లారా తమ ఆల్‌టైమ్ ఫేవరేట్ క్రికెటర్లు అని చెప్పుకొచ్చాడు. తనకు పుల్ షాట్ అంటే చాలా ఇష్టమని పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. జనవరి 15(గురువారం)న ప్రారంభమైన అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్.. తమ తొలి మ్యాచ్‌ను అమెరికాతో ఆడింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ(2) విఫలమైనా.. భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ద్వారా వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. అండర్ 19 ప్రపంచకప్ ఆడిన అతి పిన్న భారత ప్లేయర్‌గా నిలిచాడు. 14 ఏళ్ల 294 రోజుల వయసులో వైభవ్ సూర్యవంశీ అండర్ 19 ప్రపంచకప్ బరిలోకి దిగాడు. ఈ క్రమంలో కుమార్ కుశాగ్ర రికార్డ్‌ను అధిగమించాడు. అతను 15 ఏళ్ల 88 రోజుల వయసులో అండర్ 19 ప్రపంచకప్ ఆడాడు. 2020లో జరిగిన టోర్నీలో అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. తాజాగా ఈ రికార్డ్‌ను వైభవ్ సూర్యవంశీ బ్రేక్ చేశాడు.

## వెక్కిరించబోయి వికెట్ పారేసుకున్న పాక్ క్రికెటర్

పాకిస్థాన్ క్రికెటర్లకు ఈ మధ్య కాలం అస్సలు కలిసి రావడం లేదు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ నుంచి బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ వరకు ఎక్కడ చూసినా పాక్ ఆటగాళ్లకు అవమానాలే ఎదురవుతున్నాయి. తాజాగా బంగ్లాదేశ్ లీగ్‌లో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ చేసిన ఓ అత్యుత్సాహం ఇప్పుడు సోషల్ మీడియాలో నవ్వులపాలు చేస్తోంది. బౌలర్‌ను వెక్కిరించబోయి తనే బలికావడమే కాకుండా, ప్రత్యర్థి బౌలర్ చేతిలో ఘోరమైన అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో రాజ్‌షాహి వారియర్స్ తరపున ఆడుతున్న సాహిబ్జాదా ఫర్హాన్, సిల్హెట్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వింతగా ప్రవర్తించాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో బంగ్లాదేశ్ బౌలర్ రుయెల్ మియా వేసిన బంతిని ఫర్హాన్ డిఫెండ్ చేశాడు. బంతి బౌలర్ దగ్గరకు వెళ్లగానే, ఫర్హాన్ తన చేతిని ముఖం ముందుకు తెచ్చి హాలీవుడ్ రెజ్లర్ జాన్ సీనా స్టైల్లో యు కాంట్ సీ మీ అంటూ బౌలర్‌ను వెక్కిరించాడు. తనేదో తోపు బ్యాటర్ లాగా బౌలర్‌ను కించపరిచేలా ప్రవర్తించడం స్టేడియంలో ఉన్న వారందరినీ ఆశ్చర్యపరిచింది. ఫర్హాన్ చేసిన ఈ వెటకారానికి రుయెల్ మియా సరైన సమాధానం ఇచ్చాడు. మరుసటి బంతికే ఫర్హాన్ భారీ షాట్ కొట్టబోయి షార్ట్ థర్డ్ మ్యాన్ ఫీల్డర్ కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. కేవలం 12 బంతుల్లో 14 పరుగులు చేసిన ఫర్హాన్, తల పట్టుకుని పెవిలియన్ వైపు నడిచాడు. అయితే ఇక్కడ అసలైన ట్విస్ట్ బౌలర్ సెలబ్రేషన్. వికెట్ తీసిన రుయెల్ మియా, దూకుడుగా ప్రవర్తించకుండా టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చహల్ ఫేమస్ స్టైల్లో మైదానంలో పడుకుని వింతగా సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కేవలం ఫర్హాన్ మాత్రమే కాదు, ఇతర పాక్ స్టార్లు కూడా విదేశీ లీగ్ లలో విమర్శల పాలవుతున్నారు. బిగ్ బాష్ లీగ్‌లో షాహీన్ అఫ్రిదీ ఒకే ఓవర్‌లో రెండు బీమర్లు వేసి బౌలింగ్ నుంచి నిషేధానికి గురయ్యాడు. అటు మహ్మద్ రిజ్వాన్ నెమ్మదిగా ఆడుతున్నాడని కెప్టెన్ అతడిని రిటైర్డ్ అవుట్ చేయగా, బాబర్ ఆజంకు సింగిల్ ఇచ్చేందుకు స్టీవ్ స్మిత్ నిరాకరించడం పెద్ద దుమారం రేపింది. పాక్ ఆటగాళ్ల ప్రవర్తన, వారి ఆటతీరు చూస్తుంటే.. "తినడం, పడుకోవడం, అవమానపడటం.. మళ్ళీ రిపీట్ చేయడం" అన్నట్లుగా మారిపోయిందని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.

# మన శంకరవరప్రసాద్ గారు

## రూ.226 కోట్లకు పైగా గ్రాస్ వసూలు





టాలీవుడ్‌లో సంక్రాంతి సీజన్‌ను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకున్న సినిమాగా 'మన శంకర వరప్రసాద్ గారు' నిలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, విజయవంతమైన దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ పండగకు విడుదలై థియేటర్లలో జోరుగా సాగుతోంది. ప్రమోషన్ల దశ నుంచే భారీ అంచనాలు ఏర్పడగా, విడుదల తర్వాత ఆ అంచనాలను వసూళ్ల రూపంలో నిజం చేస్తోంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో థియేటర్లకు తరలిరావడంతో అన్ని ప్రాంతాల్లోనూ షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. వీకెండ్ కావడంతో కలెక్షన్లు మరింత ఊపందుకున్నాయి. ఆన్‌లైన్ టికెట్ బుకింగ్‌లోనూ ఈ సినిమానే ముందంజలో ఉంది. బుక్‌మైషో వేదికగా ఇప్పటివరకు దాదాపు 2.5 మిలియన్ల టికెట్లు అమ్ముడవడం ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనం.ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా తొలి రోజే భారీ ఓపెనింగ్‌ను నమోదు చేసింది. ఆ తర్వాత రోజురోజుకీ వసూళ్లు పెరుగుతూ మూడో రోజుకు రూ.150 కోట్ల గ్రాస్ మార్క్‌ను, నాలుగో రోజుకు రూ.200 కోట్ల క్లబ్‌ను దాటింది. తాజాగా ఐదు రోజుల కలెక్షన్లను మేకర్స్ అధికారికంగా ప్రకటించగా, ప్రపంచవ్యాప్తంగా రూ.226 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు వెల్లడించారు. ఇది ఒక ప్రాంతీయ సినిమాకు ఆల్‌టైమ్ రికార్డు అని పేర్కొంటూ స్పెషల్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేశారు.నిర్మాతల ప్రకటనలో 'ప్రతి మార్కెట్‌లో 'మన శంకర వరప్రసాద్ గారు' డామినేషన్ కొనసాగుతోంది. మెగా సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌గా ఈ చిత్రం ఐదు రోజుల్లోనే రూ.226 కోట్లకు పైగా గ్రాస్ సాధించింది. ఇది రీజినల్ సినిమా చరిత్రలో అరుదైన ఘట్టం' అని పేర్కొన్నారు. వీకెండ్ మొత్తం సినిమా ట్రెండ్ కొనసాగుతుందని కూడా వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవికి జోడీగా నయనతార నటించగా, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించారు. వీటీవీ గణెిష్, యూట్యూబర్ నందన తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు.



# ప్రభాస్ స్పిరిట్‌కు డేట్ ఫిక్స్

## 2027 మార్చి5న విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్,సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరిగిపోతున్నాయి, గత కొన్ని రోజులుగా ఈ చిత్రం 2027 సంక్రాంతి బరిలో నిలుస్తుందని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే, తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ విడుదల తేదీపై చిత్ర యూనిట్ క్లారిటీనిస్తూ ఒక కీలక ప్రకటన చేసింది, అందరూ ఊహించినట్లుగా సంక్రాంతికి కాకుండా, ఈ చిత్రం 2027, మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సంక్రాంతి రేసు నుండి తప్పుకున్నప్పటికీ, మార్చి 5న విడుదల కావడం వల్ల ఈ సినిమాకు లాంగ్ సమ్మర్ సీజన్ ప్లస్ పాయింట్‌గా మారనుంది, పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ప్రభాస్ కనిపించనున్న ఈ సినిమా కోసం సందీప్ రెడ్డి వంగా ఒక విభిన్నమైన, రా యాక్షన్ డ్రామాను సిద్ధం చేస్తున్నారు. ప్రభాస్ తన కెరీర్లో మొదటిసారిగా ఒక సీరియస్ ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. ప్రభాస్ సరసన తృప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రలో మెరవనున్నారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత వంగా తీస్తున్న సినిమా కావడంతో వరల్డ్ వైడ్ మార్కెట్ ఈ చిత్రంపై కన్నేసింది, అధికారిక విడుదల తేదీ వెల్లడి కావడంతో ప్రభాస్ అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన 'సౌండ్ స్టోరీ' టీజర్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చింది, ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.



# హిట్టు కొట్టి చూపించా

## వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా: శర్వానంద్

'నారీ నారీ నడుమ మురారి'తో చెప్పి మరీ హిట్టు కొట్టాన'ని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఈ కథ విన్న తొలిరోజు నుంచే ఇది తనకెంతో నమ్మకాన్ని కలిగించిందని.. ఈ సినిమా ఎప్పుడు విడుదల చేసినా తప్పకుండా బ్లాక్‌బస్టర్ అవుతుందని ముందే ఊహించానని.. ఇప్పుడా నమ్మకం నిజమైనందుకు ఆనందంగా ఉందని తెలిపారు. శర్వా హీరోగా నటించిన ఈ సినిమాని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య కథానాయికలు. నరేశ్, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు శ్రీను వైట్ల అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో శర్వానంద్ మాట్లాడుతూ.. 'ఇది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్. హిట్ కొడతానని చెప్పి మరీ కొట్టాను. సంక్రాంతికి రావాలన్న నా కల నెరవేర్చినందుకు నిర్మాత అనిల్‌కు ధన్యవాదాలు. నేను చాలా రోజులుగా హిట్ కోసం ఎదురు చూస్తున్నా. నాకు ఆ హిట్ ఇచ్చిన దర్శకుడు రామ్ అబ్బరాజుకు కృతజ్ఞతలు. ఈ చిత్రానికి మరో హీరో నరేశ్. మా నాన్న పాత్ర పోషించారు. సినిమా చూసిన వాళ్లంతా 'చాలా రోజుల తర్వాత ఇంతలా నవ్వుకున్నామ'ని చెప్తుంటే ఆనందంగా అనిపించింది. నేనెప్పుడు సంక్రాంతికి వచ్చినా అన్ని సినిమాలు ఆడతాయి. అందుకే ఇకపై ప్రతి సంక్రాంతికి నాకోసం ఒక స్లాట్ పక్కన పెట్టండి ..వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా. శ్రీను వైట్ల దర్శకత్వంలో మైత్రీ మూవీస్ నిర్మించనున్న నా తదుపరి సినిమా పండక్కే వస్తుందని అన్నారు. పండగ చివర్లో రావడం వల్ల ఎక్కువ థియేటర్లు ఇవ్వలేకపోయాం. కానీ, వచ్చే వారం నుంచి స్క్రీన్స్ పెరగబోతున్నాయి. ఇది చాలా పెద్ద హిట్ కొట్టబోతుందని అన్నారు నిర్మాత దిల్‌రాజు.

# మరో భిన్నమైన కథతో ధనుష్.. కర మూవీ




రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు పరిమితం కాకుండా, ఎప్పటికప్పుడు కొత్త కథలు, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న తమిళ స్టార్ ధనుష్ మరోసారి వార్తల్లో నిలిచారు. కథల ఎంపికలో తనకంటూ ప్రత్యేకమైన స్టైల్‌ను కొనసాగిస్తున్న ధనుష్, గత ఏడాది మూడు భాషల్లో సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించాడు.గత ఏడాది తెలుగులో 'కుబేరా', తమిళంలో 'ఇడ్లీ కడాయ్', హిందీలో 'తేరే ఇష్క్ మేన్' చిత్రాల్లో నటించిన ధనుష్, ఈ మూడింటిలో 'ఇడ్లీ కడాయ్' మినహా మిగిలిన రెండు సినిమాలతో బ్లాక్‌బస్టర్ విజయాలను అందుకున్నాడు. ఈ విజయాలతో మ-రోసారి తన మార్కెట్‌ను మరింత పెంచుకున్న ఈ హీరో, ఇప్పుడు మరో సరికొత్త పాత్రతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఆ సినిమానే 'కర'. 'పోర్ తోజిల్' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు విఘ్నేష్ రాజా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని తాజాగా సంక్రాంతి కానుకగా మేకర్స్ టైటిల్‌తో పాటు టీజర్‌ను విడుదల చేశారు. విడుదలైన టీజర్ ఒక్కసారిగా సినిమాపై అంచనాలను భారీగా పెంచింది.రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ధనుష్ ఇప్పటివరకు చేయని కొత్త రోల్‌లో కనిపించనున్నాడని టీజర్ చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది. మట్టి వాసనతో కూడిన కథనం, పవర్‌ఫుల్ ప్రెజెన్స్‌తో ధనుష్ కనిపించిన తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. కథ, పాత్ర పరంగా ఈ సినిమా పూర్తిగా భిన్నంగా ఉండబోతోందనే సంకేతాలు టీజర్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# తెలుగమ్మాయి గ్లామర్ షో తగ్గేదేలే!



రాజ్ అండ్ డీకే చాలామంది జీవితాలను మార్చారు. ఈ ట్యాలెంటెడ్ దర్శకరచయితలు చాలామంది తెలుగు నటులు, నటీమణులకు తమ సినిమాలు, వెబ్ సిరీస్‌లలో అవకాశాల్ని కల్పించారు. అలా అవకాశం అందుకున్న ఒక తెలుగమ్మాయి శ్రేయా ధన్వంతరి. సమంత రూత్ ప్రభు కంటే ముందే రాజ్ అండ్ డీకే శ్రేయాకు తమ వెబ్ సిరీస్ లో అవకాశాలు కల్పించారు. శ్రేయా ఇటీవల ముంబైలో పాపులర్ అవ్వడానికి వరుస అవకాశాలు అందుకోవడానికి అవసరమైన సాయం చేసింది రాజ్ అండ్ డీకే. శ్రేయా ధన్వంతరి గ్లామర్ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపుతో ఎదగాలనుకుంటున్న తెలుగమ్మాయి. మధురా శ్రీధర్ 'స్నేహగీతం' చిత్రంతో నటిగా కెరీర్ ప్రారంభించింది. మోడల్ గా, రచయిత్రిగా శ్రేయా రాణించారు. ముఖ్యంగా ఓటీటీ రంగంలో రాణించిన శ్రేయా, ఎంపిక చేసుకున్న పాత్రలు స్టార్‌గా నిలబెట్టాయి. శ్రేయా నేపథ్యం పరిశీలిస్తే 29 ఆగస్టు 1988న హైదరాబాద్‌లో జన్మించారు. తన తల్లి తెలుగు వారు.. తండ్రి హిందీ భాష మాట్లాడే వ్యక్తి. ఏవియేషన్ రంగంలో పని చేస్తున్నారు. దీంతో శ్రేయా పుట్టిన రెండు నెలలకే తండ్రి ఉద్యోగ రీత్యా వారి కుటుంబం మిడిల్ ఈస్ట్ కి వెళ్లిపోయింది. శ్రేయా తన బాల్యాన్ని దుబాయ్, బహ్రెయిన్, ఖతార్‌లలో గడిపారు. దాదాపు 17దేశాలలో తన తండ్రి ఉద్యోగం చేసారని వెల్లడించారు. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం తిరిగి భారత్‌కు వచ్చిన శ్రేయా వరంగల్‌లోని ప్రతిష్టాత్మకమైన ఎన్.ఐ.టి-ఓరుగల్లు నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో పట్టా పొందారు. ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతుండగానే 'ఫెమినా మిస్ ఇండియా సౌత్ 2008' పోటీలలో పాల్గొని ఫస్ట్ రన్నరప్‌గా నిలిచారు. అనంతరం మిస్ ఇండియా 2008 ఫైనలిస్ట్‌గా నిలిచారు. 2009లో అక్కినేని నాగచైతన్య మొదటి సినిమా 'జోష్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 2010లో 'స్నేహగీతం' సినిమాలో శైలు అనే ప్రధాన పాత్రలో నటించి మెప్పించారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**




# గ్రీన్ హైడ్రోజన్, అమోనియా ఉత్పత్తికి కాకినాడే కేంద్రం

- అనుమతిచ్చిన ఏడాదిలో ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చడం సంతోషం
- చరిత్ర తిరగరాయటం తెలుగువాళ్లతోనే సాధ్యం
- దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ క్లీన్-గ్రీన్ ఎనర్జీ పాలసీ
- గ్లోబల్ సంస్థలు ఏపీ నుంచి కార్యకలాపాలు నిర్వహించాలి
- విద్యుత్ కొనుగోలు ధరను రూ.1.19 మేర తగ్గించేలా కృషి
- కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టు శంకుస్థాపనలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**కాకినాడ, జనవరి 17 ( సమయం న్యూస్):**

గ్రీన్ హైడ్రోజన్-గ్రీన్ అమోనియా ఉత్పత్తికి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ కీలకమైన రాష్ట్రంగా అవతరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ప్రాజెక్టును కాకినాడలో ఏర్పాటు చేయటం సంతోషకరమని అన్నారు. ఈ ప్రాజెక్టుతో కాకినాడవైపు ప్రపంచం మొత్తం చూస్తుందని వ్యాఖ్యానించారు. 2029-30 నాటికి ఏఎమ్ గ్రీన్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అత్యుత్తమంగా మారాలని ఆకాంక్షించారు. శనివారం కాకినాడలో గ్రీన్ కో అనుబంధ సంస్థ ఏమ్ గ్రీన్ ఏర్పాటు చేస్తోన్న గ్రీన్ అమోనియా ప్లాంటుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ప్లాంట్ నమూనాను పరిశీలించారు. 495 ఎకరాల్లో, 2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తోన్న ఈ ప్లాంట్ పూర్తైతే ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల అమోనియా ఉత్పత్తి కానుందని సంస్థ ప్రతినిధులు వివరించారు.

## 2027 జూన్‌కు 1.5వీమీ గ్రీన్ అమోనియా ఉత్పత్తి ప్రారంభం

ఈ ఏడాది సంక్రాంతి పండుగను ప్రజలు అద్భుతంగా జరుపుకున్నారని, ఇదే సమయంలో ప్రపంచం మొత్తం చూసే ఈ ప్లాంట్ శంకుస్థాపన జరగడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'30 లక్షల మందికిపైగా ఆంధ్రప్రదేశ్‌లోని తమ స్వస్థలాలకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చారు. హైదరాబాద్ నుంచి 3 లక్షల వాహనాల్లో పండగ కోసం ఏపీకి వచ్చారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా జగ్గన్నతోట ప్రభల తీర్థం ఉత్సవాలు అత్యద్భుతంగా నిర్వహించారు. ఇదే సమయంలో ఏఎం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రమోటర్లకు అభినందనలు. గత ఏడాది గ్రీన్ అమోనియా ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చాం. సరిగ్గా ఏడాదిలో కార్యరూపం దాల్చింది. 2027 జూన్ కల్లా గ్రీన్ అమోనియా ఉత్పత్తి ప్రారంభం అవుతుంది. చరిత్ర తిరగ రాయటం తెలుగువాళ్ల వల్లే సాధ్యం అవుతుంది. కాకినాడ నుంచి జర్మనీకి గ్రీన్ అమోనియా సరఫరా అవుతుంది. గతంలో గ్రే అమోనియా తయారీని నాగార్జునా ఫెర్టిలైజర్స్ చేపట్టింది. ఇప్పుడు అదే ప్రాంతంలో గ్రీన్ అమోనియా తయారు చేసి పర్యావరణహిత ఉత్పత్తులు తయారవుతాయి. పర్యావరణ సమతుల్యత సాధించటమే ప్రస్తుతం ఉన్న లక్ష్యం. అందుకు అనుగుణంగా ప్రణాళికలు జరుగుతున్నాయి' అని సీఎం అన్నారు.

## ప్రధాని మోదీ లక్ష్యాలకు అనుగుణంగా...

'ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ఆయన నిర్ధేశించిన లక్ష్యాన్ని అందిపుచ్చుకుని ఏపీలో 160 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని తయారు చేయాలని నిర్ణయించుకున్నాం. సోలార్ ప్యానెళ్లు ఇళ్లపై ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి చేస్తూ వినియోగదారులు ప్రోజ్యూమర్లుగా మారారు. ఏపీ తీర ప్రాంతంలో 20 పోర్టులు రాబోతున్నాయి. సౌర, పవన, జల విద్యుత్, పంప్డ్ స్టోరేజీ లాంటి విద్యుత్ ఉత్పత్తికి, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ఉత్పత్తికి ఏపీ అనుకూలమైన రాష్ట్రం. కాకినాడలో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ ద్వారా గ్రీన్ హైడ్రోజన్, అమోనియా, ఇథనాల్, గ్రీన్ మాలిక్యూల్స్ లాంటి ఉత్పత్తులు వస్తాయి. ఇకపై ప్రపంచంలో ఎక్కడైనా సరే గ్రీన్ ఎనర్జీ గురించి చర్చ వస్తే కాకినాడ పేరే వినిపిస్తుంది. గ్రీన్ హైడ్రోజన్, అమోనియా ద్వారా ప్రపంచ పటంలో కాకినాడ నిలుస్తుంది' అని ముఖ్యమంత్రి అన్నారు.

## ఏపీ క్లీన్-గ్రీన్ ఎనర్జీ పాలసీ దేశంలోనే భేష్

'కాకినాడలోనే 2 గిగావాట్ల సామర్థ్యం ఉన్న ఎలక్ట్రోలైజర్స్ తయారీకి ఏఎమ్ గ్రీన్ నిర్ణయించటం అభినందనీయం. ఏపీ క్లీన్, గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ పాలసీ-2024 దేశంలోనే అత్యుత్తమంగా ఉంది. పారిశ్రామిక రంగానికి అనుకూలమైన విధానాల ద్వారా పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకురావటమే మా ప్రభుత్వ లక్ష్యం. ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయకుండా పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. గ్రీన్ అమోనియా ద్వారా ప్రకృతి సేద్యానికి కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. తద్వారా పర్యావరణానికి మేలు, ప్రజల ఆరోగ్యానికి రక్షణ. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అభివృద్ధి జరిగి సంపద రావాలి. తద్వారా సంక్షేమం జరగాలి' అని సీఎం అన్నారు.

## ట్రాన్స్ మిషన్ నష్టాలు తగ్గించే ప్రయత్నం

'దేశానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం మన రాష్ట్రానికే వచ్చాయి...దీనికి కారణం ఆంధ్రప్రదేశ్‌పై ఉన్న నమ్మకం. రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు భారాన్ని రూ. 1.19 మేర తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే యూనిట్‌కు 29 పైసల మేర కొనుగోలు భారాన్ని తగ్గించాం. ట్రాన్స్ మిషన్ నష్టాలు కూడా తగ్గిస్తాం. విశాఖకు 1 గిగావాట్ సామర్థ్యంతో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు వచ్చింది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, క్వాంటం వంటి రంగాలపై దృష్టి సారించి భవిష్యత్‌కు నాంది పలికాం. ఈ ఏడాదిలోనే అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు ప్రారంభం అవుతాయి. రాష్ట్రంలో స్పేస్ టెక్నాలజీ లాంటి సాంకేతికతపై కూడా పెద్ద ఎత్తున పురోగతి సాధిస్తాం. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ ఎకానమీకి కేంద్రంగా మారుతుంది. గ్లోబల్ సంస్థలు ఏపీ నుంచి కార్యకలాపాలు నిర్వహించాలని పిలుపునిస్తున్నాను. రాష్ట్రంలోకి వచ్చే పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తుంది' అని పెట్టుబడిదారులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు





# 'గ్లోబల్ హబ్' లక్ష్యంగా దావోస్ పయనం

## సీఎం చంద్రబాబు బిజీ షెడ్యూల్

- రేపు స్విట్జర్లాండ్‌కు బయల్దేరనున్న ముఖ్యమంత్రి
- నాలుగు రోజులు, 36 కీలక భేటీలు
- ప్రపంచ దిగ్గజ కంపెనీల సీఈవోలతో వరుస సమావేశాలు
- టాటా సన్స్, గూగుల్, ఐబీఎం, ఎన్‌విడియా అధిపతులతో చర్చలు
- 20 దేశాల ఎన్నారైలతో 'తెలుగు డయాస్పోరా' ఆత్మీయ సమ్మేళనం



**(అమరావతి - సమయం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పెట్టుబడులకు కేంద్ర బిందువుగా (గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్) మార్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. జనవరి 19 నుంచి 22 వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ప్రతిష్టాత్మక 'వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్' (ఔజుఖీ) వార్షిక సదస్సులో పాల్గొనేందుకు మంత్రులు, సీనియర్ అధికారుల ప్రతినిధి బృందంతో కలిసి ఆయన పయనమవుతున్నారు. ఈ నాలుగు రోజుల పర్యటనలో ముఖ్యమంత్రి షెడ్యూల్ అత్యంత బిజీగా సాగనుంది. ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించడమే అజెండాగా సాగే ఈ పర్యటనలో సీఎం దాదాపు 36 అధికారిక సమావేశాల్లో పాల్గొంటారు. ఇందులో 16 ముఖాముఖి (వన్-టు-వన్) భేటీలు, 9 రౌండ్‌టేబుల్ సమావేశాలు, ప్యానెల్ చర్చలతో పాటు మరో మూడు ప్రభుత్వాల మధ్య (+2+) చర్చలు ఉన్నాయి. ప్లీనరీ సెషన్లు, అంతర్జాతీయ మీడియాతో ప్రత్యేక సమావేశాల ద్వారా ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచ వేదికపై ఆయన చాటిచెప్పనున్నారు.

పర్యటనలో భాగంగా జనవరి 19న విజయవాడ నుంచి బయల్దేరి ఢిల్లీ మీదుగా జ్యూరిచ్ చేరుకుంటారు. అక్కడ భారత రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీ అయిన అనంతరం, ఈరోస్ ఇన్నోవేషన్ చైర్మన్ కిషోర్ లుల్లా, కో-ఫౌండర్ రిధిమా లుల్లా తదితరులతో సమావేశమవుతారు. అదే రోజు సాయంత్రం భారత ఎంబసీ ఆధ్వర్యంలో నిర్వహించే 'తెలుగు డయాస్పోరా' కార్యక్రమంలో పాల్గొని, సుమారు 20 దేశాల నుంచి వచ్చే తెలుగు ప్రవాసులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు.

దావోస్ వేదికగా మొదటి రోజున యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రితో సీఎం భేటీ అవుతారు. అనంతరం టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీలతో కీలక చర్చలు జరుపుతారు. రెండో రోజు "ఇండియా అట్ ద సెంటర్: ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్" అనే అంశంపై సీఐఐ నిర్వహించే బ్రేక్‌ఫాస్ట్ సెషన్‌లో పాల్గొనడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఇండియా లౌంజ్'ను ప్రారంభిస్తారు. ఇదే రోజు ఐబీఎం సీఈవో అరవింద్ కృష్ణ, గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్, ఎన్‌విడియా వైస్ ప్రెసిడెంట్ కాలిస్టా రెడ్‌మండ్, జేఎస్‌డబ్ల్యూ, మాస్క్, జాన్ కాకెరిల్ గ్రూప్ ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహిస్తారు. ఈ చర్చల్లో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా పాల్గొంటారు.

పర్యటనలో చివరి రోజైన మూడో రోజున ఏఐ పారిశ్రామిక మార్పులు, వాతావరణ ఆర్థిక వ్యవస్థ వంటి అంశాలపై జరిగే చర్చల్లో సీఎం పాల్గొంటారు. బ్లూమ్‌బర్గ్ ఆధ్వర్యంలో జరిగే 'లీడర్స్ సర్కిల్'లో కీలక ప్రసంగం చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్‌కు సిద్ధమైన, ప్రపంచ పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రంగా నిలిపే దిశగా సాగనున్న ఈ పర్యటనను ముగించుకుని జనవరి 22న జ్యూరిచ్ నుంచి బయల్దేరి, 23వ తేదీ ఉదయం హైదరాబాద్ చేరుకుంటారు.

# ప్రైవేటు బస్సులపై రవాణా శాఖ కొరడా.. రూ. 3 లక్షల జరిమానా

- తిరుపతిలో అధికారుల విస్తృత తనిఖీలు..
- 54 బస్సుల పరిశీలన
- అధిక చార్జీలు వసూలు చేస్తున్న 24 బస్సులపై చర్యలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు: రవాణా శాఖ అధికారి మురళి మోహన్

**తిరుపతి - సమయం న్యూస్**

తిరుపతిలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల ఇష్టారాజ్యానికి రవాణా శాఖ అధికారులు కళ్లెం వేశారు. ప్రయాణికుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా అధిక చార్జీలు వసూలు చేస్తున్న బస్సులపై కొరడా ఝుళిపించారు. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శనివారం రవాణా శాఖ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా అధికారులు మొత్తం 54 ప్రైవేటు బస్సులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులో 24 బస్సులు ప్రయాణికుల నుంచి నిర్ణీత ధరల కంటే అధిక చార్జీలు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించిన సదరు బస్సు యాజమాన్యాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అక్కడికక్కడే మూడు లక్షల రూపాయలకు పైగా అపరాధ రుసుము (జరిమానా) విధించారు.




ఈ సందర్భంగా తిరుపతి రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళి మోహన్ మాట్లాడుతూ.. ప్రయాణికుల భద్రత, న్యాయమైన చార్జీల వసూలు లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసే ప్రైవేటు బస్సు యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# కో ఆపరేటివ్ బ్యాంకులపై కేంద్ర ప్రభుత్వ పెత్తనం సరికాదు

**రాష్ట్రంలో అర్బన్ బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఎన్నికలు నిర్వహించాలి**

**నాఫ్కాబ్ డైరెక్టర్ చలసాని రాఘవేంద్రరావు**



**చల్లపల్లి:** దేశ సహకార అర్బన్ బ్యాంకింగ్ వ్యవస్థకు 121 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉందని, కో ఆపరేటివ్ బ్యాంకులు ప్రజల విశ్వాసంతో నడిచే సంస్థలనీ, వాటిపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేయాలని చూస్తోందని ది నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ క్రెడిట్ సొసైటీ(నాఫ్కాబ్) డైరెక్టర్ చలసాని రాఘవేంద్రరావు విమర్శించారు. శనివారం చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు, వికాసకేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో రాఘవేంద్రరావు మాట్లాడుతూ, బ్యాంకింగ్ నియంత్రణ చట్టానికి కేంద్ర ప్రభుత్వం చేసిన రాజ్యాంగ వ్యతిరేక సవరణలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సహకార రంగంపై రాజకీయ కోణంగా పెత్తనం చేసేందుకు కేంద్రం ముందుకు వెళుతోందని ఆరోపించారు. ప్రపంచ వ్యాప్తంగా 2025ను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా జరుపుకుంటూ బలోపేతానికి నిర్దిష్ట చర్యలు తీసుకుంటున్న తరుణంలో ప్రజాస్వామిక స్వభావాన్నే మార్చివేసేలా కేంద్రం చర్యలు చేపట్టడం దురదృష్టకరమన్నారు. కేంద్రం పెత్తనంపై నిలదీయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నోరు పెదపకపోవటం విచారకరమన్నారు. వ్యవసాయంతోపాటు చిన్నశాఖగా ఉన్న సహకార శాఖను 2018లో ప్రత్యేక మంత్రిత్వ శాఖగాట ఏర్పాటుచేసి వ్యవసాయంతో సంబంధంలేని హోం మంత్రి అమిత్షాను సహకార శాఖ మంత్రిగా నియమించటం చూస్తే రాజకీయ కోణం ఉందని అందరూ అనుమానిస్తున్నట్లు చెప్పారు. దేశంలో కోవిడ్ సంక్షోభంలో బాక్టాన్లో ఉండగా 2020లో హఠాత్తుగా బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టంలో సహకార అర్బన్ బ్యాంకులు, బ్యాంకింగ్ కంపెనీలకు ఉన్న వ్యత్యాసాలను తొలగిస్తూ తొలుత ఆర్డినెన్స్ జారీ చేసి, తదుపరి ఎటువంటి చర్చలు పార్లమెంటులో ఆమోదింపచేశారని తెలిపారు. సహకార బ్యాంకులు అనే పదాన్ని బ్యాంకింగ్ కంపెనీగా సైతం మార్పుచేశారన్నారు. సహకార రంగం రాష్ట్రాల జాబితాలో అంశమనీ, పరిపాలన అంశాలు, ఎన్నికలు తదితర అంశాలు రాష్ట్రాలు మాత్రమే చేయాలనీ, కేంద్ర ప్రభుత్వ చట్టం వాటిని ఉల్లంఘించేలా రూపొందించినట్లు తెలిపారు. షేరుధనం వాపసు నిషేదం, రెండు అర్బన్ బ్యాంకులను నిర్బంధంగా రిజర్వ్ బ్యాంక్ విలీనం చేసే అధికారం, అర్బన్ బ్యాంకుల డైరెక్టర్లు పదేళ్లకు మంచి ఉండరాదని ఇలా అనేక మార్పులు చట్టసవరణ ద్వారా చేశారని అవి పూర్తిగా ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యతిరేఖమైనవని విమర్శించారు. పార్లమెంటు సమ్యలకు సైతం వర్తించని అర్హత నిబందనలు ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ఎన్నికయ్యే డైరెక్టర్లకు పెడుతూ చట్టసవరణ చేయటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వా పోయారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువొచ్చిన చట్టసవరణ పూర్తిగా లోపభూయిష్టమైనదని మం డిపడ్డారు. దేశ ఆర్థిక వ్యవస్థను నియంత్రించే అత్యున్నత సంస్థ రిజర్వ్ బ్యాంక్ చట్ట సవరణ అమలుకు ఉత్సాహం ప్రదర్శించటం సమంజనం కాదన్నారు. బ్యాంకింగ్ చట్టసవరణ అంశంలో దాఖలైన అన్ని హైకోర్టుల కేసులను మద్రాస్ హైకోర్టుకు బదిలీచేసిన నేపథ్యంలో కోర్టు తీర్పువచ్చేవరకు వేచిచూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యతిరేక బ్యాంకింగ్ నియం తణ చట్టసవరణల అమలుకు పూనుకుంటే ఆర్సన్ బ్యాంకుల పట్ల ప్రజల విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వ చట్టసవరణకు వ్యతిరేఖంగా జాతీయస్థాయిలో చర్చలు జరిగాయనీ, కేంద్ర ప్రభుత్వ వైఖరిని జాతీయ అర్బన్ సమాఖ్య తీవ్రంగా పరిగణిస్తోందని రాఘవేంద్రరావు తెలిపారు. అవసరమైతే న్యాయపోరాటానికి సిద్ధమైనట్లు చెప్పాడు. రాష్ట్రంలో అర్బన్ బ్యాంకులకు ప్రభుత్వం ఎన్నికలు జరపాలని దలసాని రాఘవేంద్రరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 44 అర్బన్ బ్యాంకులుంటే 110 సంవత్సరాల నుంచీ ఉన్న బ్యాంకులు 22 ఉన్నాయన్నారు. 20 బ్యాంకులకు ఎప్పటినుంచో ఎన్నికలే లేవనీ, ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించే కుప్పంలో అర్బన్ బ్యాంకుకీ, మచిలీపట్నం. గుడివాడ తదితర బ్యాంకులకు ఎన్నికలు లేవన్నారు. కారణాలు లేకుండా ప్రభుత్వాలు ఎన్నికలు వాయిదా వేస్తున్నాయనీ, ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల పాలకుల చిత్తశుద్ధికి ప్రభుత్వాల వైఖరి నిదర్శనమన్నారు. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టంతో అర్బిఐలకు చాలా అధికారాలు ఉన్నాయనీ, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అర్బన్ బ్యాంకులకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. పార్టీ నాయకులను పెట్టి నియామకాలు చేయటం సమర్ధనీయం కాదనీ, ఈ తరహా చర్యలతో ప్రజాస్వామ్య స్ఫూర్తి లోపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో విశాఖ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు ఉన్నారు.

# జూనియర్ సింగిల్స్ విజేత నరుమూగయ్

**సీనియర్ సింగిల్స్ విజేత రాగశ్రీ**

**సౌత్ జోన్ అస్మిత ఖేలో ఇండియా సాఫ్ట్ టెన్నిస్ లీగ్**






**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్ లో జరుగుతున్న సౌత్ జోన్ అస్మిత ఖేలో ఇండియా సాఫ్ట్ టెన్నిస్ మహిళల లీగ్ జూనియర్ సింగిల్స్ విభాగంలో నరుమూగయ్ (తమిళనాడు), సీనియర్ సింగిల్స్ విభాగంలో రాగశ్రీ (తమిళనాడు) ఛాంపియన్ లుగా నిలిచారు. జూనియర్ విభాగంలో శ్వేత (తమిళనాడు) ద్వితీయ, సోనికా (కర్ణాటక), సంజూ (తమిళనాడు) తృతీయ స్థానాలను కైవసం చేసుకోగా సీనియర్ విభాగంలో షాలిని (తమిళనాడు) ద్వితీయ, యాజిని (తమిళనాడు), సాధన (తమిళనాడు) తృతీయ స్థానాలను సాధించారు. జూనియర్ విభాగంలో మొదటి సెమీ ఫైనల్స్ లో యాజిని (తమిళనాడు)పై 1-3 తేడాతో ఏ.ఎస్.షాలిని (తమిళనాడు), రెండవ సెమీ ఫైనల్స్ లో సాధన (తమిళనాడు)పై 0-3 తేడాతో నరుమూగయ్ (తమిళనాడు) విజయం సాధించారు. ఫైనల్స్ లో ఏ.ఎస్.షాలిని (తమిళనాడు)పై 1-3 తేడాతో నరుమూగయ్ (తమిళనాడు) గెలుపొందింది. సీనియర్ విభాగంలో మొదటి సెమీ ఫైనల్స్ లో సోనికా (కర్ణాటక)పై 0-3 తేడాతో రాగశ్రీ (తమిళనాడు), రెండవ సెమీ ఫైనల్స్ లో సంజూ (కేరళ)పై 0-3 తేడాతో శ్వేత (తమిళనాడు) గెలుపొందారు. ఫైనల్స్ లో శ్వేత (తమిళనాడు) 0-3 తేడాతో రాగశ్రీ (తమిళనాడు) విజయం సాధించింది. ఆదివారం, సోమవారం సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ డబల్స్ విభాగంలో మ్యాచ్ లు జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ పేర్కొన్నారు.

## ఘనంగా జీసస్ గాస్పెల్ మినిస్ట్రీ ఆఫ్ ఇండియా నూతన మందిరం ప్రారంభం







**చల్లపల్లి:** మండలంలోని రామానగరంలో ఆరవ నెంబర్ కాలువ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన జీసస్ గాస్పెల్ మినిస్ట్రీ ఆఫ్ ఇండియా నూతన మందిరాన్ని శనివారం ప్రారంభించారు. దేవుని సేవకురాలు కొడాలి నవమణి ఆధ్వర్యంలో ఆత్మీయ అతిథి డాక్టర్ కైతేపల్లి దాస్ పర్యవేక్షణలో శనివారం మందిరం స్థల దాత అనుముకొండ పూర్ణ చంద్రశేఖర్ (ప్రెస్ పూర్ణ) ప్రారంభించారు. మందిరం గదిని విశ్రాంత డీఎస్పీ హరిరాజేంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు, సంఘ పెద్దలు స్థలదాత అనుమకొండ పూర్ణ చంద్రశేఖర్ సేవలను కొనియాడారు. పలువురు పాస్టర్లు యేసు క్రీస్తు సందేశం అందించడంతో పాటు పాటలు ఆలపించారు. సాయంత్రం దివిసీమ మహిళా పాస్టర్ల ఐక్యవేదిక కమిటీ ఏర్పాటు చేశారు. 12 మందితో కమిటీని ఏర్పాటు చేయగా, చల్లపల్లికి చెందిన కొడాలి నవమణి అధ్యక్షురాలిగా, కోడూరుకు చెందిన దొంతగాని ప్రభుకుమారి కార్యదర్శిగా, నాగాయలంకకు చెందిన కమల ట్రెజరర్ గా, రాజులపాటి మేరీ ఉపాధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మహిళా పాస్టర్ల కమిటీ సభ్యులకు పలువురి విశ్వాసులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన మెట్ల జగన్ మోహనరావు, కొత్త మాజేరుకు చెందిన రెవరెండ్ ఎ విక్టర్ పాల్, రెవరెండ్ పి దేవదానం, పాస్టర్ పి హరనాథ్, నారా లోకేష్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాసరావులతో పాటు పెద్ద సంఖ్యలో దైవ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



**చల్లపల్లి:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు శివరామదుర్గాపురం పద్మశాలిపేటలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ భద్రావతీ సమేత భావనారుషి ఆలయంలో పద్మశాలిపేట యువత ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. ఉపాధ్యాయిని యార్లగడ్డ నాగరాణి న్యాయనిర్ణేతగా వ్యవహరించగా, కె.భార్గవి, కె.నాగజ్యోతి, టి.లావణ్యలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించారు. ఆలయ ప్రాంగణంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.

## ఘనంగా మాసశివరాత్రి



**చల్లపల్లి:** మాస శివరాత్రిని శనివారం మహిమాన్విత శైవక్షేత్రం నడకుదురు శ్రీపృద్వీశ్వరస్వామి వారి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించి విశేష ఆలంకరణలు చేశారు. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ సమగ్ర అభివృద్ధి దాత మండవ రవీంద్ర, ఆలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాసు, మల్లు పెద్ది త్రివిక్రమరావు, దాతలు ఏర్పాట్లు పర్యవేక్షించారు. చల్లపల్లి, లక్ష్మీపురం శివాలయాల్లో మాసశివరాత్రి సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం చేశారు.

## పురుగుమందులు, ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి



**చల్లపల్లి:** ఎమ్మార్పీ ధరలకే పురుగు మందులు, ఎరువులను విక్రయించాలని చల్లపల్లి మండల వ్యవసాయశాఖ అధికారి కె. మురళీకృష్ణ వ్యాపారులకు స్పష్టం చేశారు. మండల పరిధిలోని లక్ష్మీపురం, మాజేరు గ్రామాల్లో పురుగుమందుల దుకాణాలను ఏవో తనిఖీ చేశారు. రైతులకు కొనుగోలు చేసిన పురుగుమందులతో కూడిన సంతకంతో ఉన్న రశీదులను తప్పనిసరిగా ఇవ్వాలనీ, వ్యవసాయశాఖ ద్వారా పూర్తి అనుమతులు పొందిన మందులనే విక్రయిం చాలన్నారు. స్టాకు, ధరల వివరాలను ప్రదర్శించాలనీ, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వీఏఏలు కె.నిహారిక, యువశ్రీలు పాల్గొన్నారు.

## కోడిపందాల్లో కారు గెలుచుకున్న ఉదయ్



**కొల్లూరు:** మండల పరిధిలోని క్రాప గ్రామ అడ్డరోడ్డు సమీపంలోని ఎన్టీఆర్ ప్రాంగణంలో నిర్వహించిన భారీ సంక్రాంతి సంబరాల్లో ఆవులవారిపాలెం గ్రామానికి చెందిన సనకా ఉదయ భాస్కర్ కారును గెలుచుకున్నారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సహకారంతో, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ డా. కనగాల మధుసూదన్ ప్రసాద్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు మూడు రోజుల పాటు ఘనంగా జరిగాయి. సంబరాల్లో భాగంగా జరిగిన కోడి పందేల్లో సనకా ఉదయ భాస్కర్ మొదటి బహుకటిగా కారును గెలుచుకున్నారు. గెలుపొందిన వారికి ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్కే ట్రస్ట్ చైర్మన్ వేములపల్లి రవికిరణ్, నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.